నేటి
# శుభోదయ
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక




TELANGANA RISING 2047





## మహిళల ఉన్నతి... తెలంగాణ ప్రగతి...

### మహిళా సాధికారత. తెలంగాణ అభివృద్ధి.

# ఇందిరా మహిళ శక్తి

## రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ చీరల పంపిణీ



- తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తూ మహిళల సాధికారతకు కృషి చేస్తుంది
- గ్రామీణ ప్రాంతాలలో 2025 నవంబర్ 19 నుండి డిసెంబర్ 9 వరకు
- పట్టణ ప్రాంతాలలో 2026 మార్చి 1 నుండి 8 వరకు











జారీ చేసిన వారు : సమాచార మరియు పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

ప్రగతి పథం.. సకల జనహితం.. మన ప్రజా ప్రభుత్వం

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ(ఎం) సత్తా చాటాలి

### సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి - భూక్యా వీరభద్రం



వైరా, నేటి శుభోదయ ::: గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ(ఎం) గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేసి సిపిఐ(ఎం) సత్తాను చాటాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. శనివారం వైరా బోడేపూడి భవన్‌లో జరిగిన సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం జిల్లా కమిటీ



సభ్యులు తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐ(ఎం) ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. స్థానిక సంస్థలకు కావాల్సిన అధికారాలు, నిధులు, విధులను ప్రభుత్వాలు సంపూర్ణంగా కేటాయించకపోవడం వలన పంచాయతీలు అభివృద్ధిలో వెనుకబడుతున్నాయని ఆయన విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల పట్ల నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్నాయని అన్నారు. గ్రామీణ అభివృద్ధి సిపిఐ(ఎం) గెలుపుతోనే సాధ్యమని, పల్లెలు%-%తండాలు అభివృద్ధి చెందేందుకు ప్రజలు పోరాడే వారిని గెలిపించాలని భూక్యా వీరభద్రం కోరారు. అలాగే సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న అనవసర నిబంధనలను తొలగించాలని, వరి కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసి బోనస్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరరావు, డివిజన్ నాయకులు చింతనిప్పు చలపతిరావు, దొంతబోయిన నాగేశ్వరరావు, బాణాల శ్రీనివాసరావు, చెరుకుమల్లి కుటుంబరావు, బానోతు బాలాజీ, తోట నాగేశ్వరరావు, వజ్జా రామారావు, బాదావత్ శ్రీనివాస్, కొండబోయిన ఉమావతి, ఏర్పుల రాములు, తూము సుధాకర్, బోయినపల్లి శ్రీనివాసరావు, బానోత్ బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## కేదాసు అంజమ్మ కి నివాళులు అర్పించిన ప్రముఖులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ఆదర్శ నగర్ కు చెందిన రిటైర్డ్ డి ఎస్ పి కేదాసు నర్సయ్య సతీమణి అంజమ్మ అనారోగ్య కారణాలతో స్వర్గస్తులైనారు. వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర-జిల్లా నాయకులు కొత్తా సీతారాములు, కనకం జనార్ధన్ రావు, శెట్టి రంగారావు, ఆర్ జె సి కృష్ణ, కనిశెట్టి నర్సయ్య, పసుపులేటి దేవేందర్, రాపర్తి శరత్,మదూరి పూర్ణచంద్రరావు, బైరిశెట్టి శ్రీనివాసరావు, జంగిలి రమణ, గౌరయ్య, యాసా రామారావు,దేవిశెట్టి వెంకటేశ్వర్లు, కోనేటి నారాయణ, తిరుమలశెట్టి జయప్రకాశ్,గట్టు మ్మైహన్ రావు, గుండపనేని నరసింహారావు సి హెచ్ విప్లవ్ కుమార్, ఆర్ కె నాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నర్సయ్య ని, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలియచేసారు. మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ పోన్ కాల్ ద్వారా మాట్లాడి వారిని ఓదార్చి ధైర్యం చెప్పడం జరిగింది.

## వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం





ఏన్కూర్, నవంబర్ 22, (నేటి శుభోదయం). :::ఏన్కూరు మండల కేంద్రంలోని పెద్ద రామాలయంలో శనివారం అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. 41 రోజులపాటు అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టిన 12మంది అయ్యప్ప స్వాములు ఇరుముడి తీసుకొని శబరి కి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ,అయ్యప్ప స్వాములు, కుటుంబ సభ్యులు, భక్తులు ,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర......

### కాలనీల్లో సమస్యలు ప్రత్యక్షంగా పరిశీలన
### అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు......



నేరెడ్ మెట్, నవంబర్ 22: మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శనివారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని రేణుక నగర్, నాగలక్ష్మి ఫంక్షన్ హాల్ లైన్, శివ సాయి నగర్, జేకే కాలనీల్లో విస్తృత పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర సందర్భంగా ఎమ్మెల్యే కాలనీల్లో నెలకొన్న పలు మౌలిక సమస్యలను గమనించి అధికారులు, స్థానిక కాలనీవాసులు, బిఆర్ఎస్ నాయకులు,సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, సీసీ రోడ్ల నిర్మాణంలో పెండింగ్ పనులు, బాక్స్ డ్రైన్ నిర్మాణ అవసరం, విద్యుత్ సరఫరాలో అంతరాయం, వంగిపోయిన విద్యుత్ స్తంభాలు, వీధి లైట్ల



సమస్యలను వివరంగా పరిశీలించారు. ఈ సమస్యలపై అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. "ప్రతి కాలనీలో సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించడం మా బాధ్యత అని అన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా సమయానుసారంగా పనులు సాగాలి." అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడీఈ శ్రీనివాస్, ఏఈ లత, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం డీఈ లౌక్య, ఏఈ నవీన్, జలమండలి మేనేజర్ నవీన్, కృష్ణ ప్రసాద్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జేపీసీ వెంకన్న, మురుగేష్, హేమంత్ రెడ్డి, సురేష్, బాలకృష్ణ, ఫరీద్, హేమంత్ పటేల్, సర్వేశ్ యాదవ్, పేపర్ శీను, ప్రభాకర్ రెడ్డి, చందు, సంపత్ యాదవ్, శివ గౌడ్, నరేష్, శ్రీను, అరుణ్ కుమార్, ఉమేష్, వినీత్ తో పాటు స్థానిక ప్రముఖులు, యువకులు, మహిళలు కూడా ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.

# కేసుపల్లి ఆదివాసి యువకుడికి ఓయూ నుండి డాక్టరేట్

ఏన్కూర్, నవంబర్ 22, (నేటి శుభోదయం). :: పట్టుదలతో కృషి చేస్తే సాధించలేనిది ఏమీ లేదు అనేందుకు నిదర్శనం ఖమ్మం జిల్లా, ఏన్కూర్ మండల పరిధిలోని కేసుపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు సాగబోయిన కమలమ్మ,పుల్లయ్య దంపతుల మూడవ సంతానం సాగబోయిన పాపారావు 107 సంవత్సరాల చరిత్ర గల ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి సోషియాలజీ విభాగంలో మొట్టమొదటి ఆదివాసి పరిశోధక విద్యార్థిగా 2018 విద్యా సంవత్సరంలో సోషియాలజీ విభాగ అధిపతి ప్రొఫెసర్ పి విష్ణు దేవ్ పర్యవేక్షణలో "ఉప ప్రణాళిక మరియు గిరిజన అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలోని ఐ టి డి ఎ భద్రాచలం యొక్క సామాజిక శాస్త్ర అధ్యయనం" అనే అంశంపై పూర్తిగా అధ్యయనం చేసి పరిశోధనా






పత్రాన్ని యూనివర్సిటీకి సమర్పించారు. ఓయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్, పరిశోధన పర్యవేక్షకుడు, డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ల సమక్షంలో తొలి ఆదివాసి పరిశోధకుడిగా డాక్టర్ సాగబోయిన పాపారావుగా ప్రకటించడం జరిగినది. డాక్టరేట్ అవార్డు అందుకున్న సందర్భంగా సాగబోయిన పాపారావు మాట్లాడుతూ..... జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, ఓయూ సోషియాలజీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఆచార్యులకు పాదాభివందనం చేశారు. నిరుపేద ఆదివాసి కుటుంబంలో పుట్టి ప్రాథమిక విద్యాభ్యాసం కేసుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కొనసాగించి. హై స్కూల్ విద్య ఆశ్రమ పాఠశాలలో చదివే క్రమంలో ఆర్థిక సమస్యతో అర్ధాంతరంగా చదువును ఆపి కొంతకాలం మేకల కాపరిగా కొనసాగుతూ చదువుకోవాలనే సంకల్ప బలంతో ఓపెన్ స్కూల్లో టెన్త్ క్లాస్ పూర్తిచేసుకుని పై చదువుల కోసం పట్నం వెళ్లి పార్ట్ టైం జాబులు పాల ప్యాకెట్లు డెలివరీ బాయ్ , పేపర్ బాయ్, టెలిఫోన్ బూతుల్లో పనిచేస్తూ సెకండరీ ఎడ్యుకేషన్, డిగ్రీ పూర్తి చేసి, పోస్ట్ గ్రాడ్యుయేట్ ఉస్మానియా యూనివర్సిటీలో అత్యున్నతమైన పట్టా డాక్టరేట్ పొందడం నా జన్మకు సార్ధకత లభించినందుకు సంతోషంగా ఉంది. చదువుకోవాలనే సంకల్పం దృఢంగా ఉన్నప్పుడు ఎన్ని సమస్యలు ఎదురైనా అధికమించి గమ్యాన్ని చేరుకోవడం అంతిమ లక్ష్యం చేరుకుంటారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హెరిటేజ్ ఆర్కియాలజీ మరియు మ్యూజియం డైరెక్టర్ ప్రొఫెసర్ కుతాడి అర్జున్ రావు , ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాసీం సార్, ఓయూ సి డి సి డీన్ ప్రొఫెసర్ రేగా రాజేందర్ , ఉస్మానియా యూనివర్సిటీ దళిత, బహుజన, గిరిజన, ఆదివాసి, మైనారిటీ, నిరుద్యోగ జేఏసీ, ఓయూ జేఏసీ విద్యార్థి సంఘాల నేతలు అభినందనలు తెలిపారు.

# 18 శాతం బీసీ రిజర్వేషన్ లతో స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణను ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలి..

## డిసెంబర్ 09 న బీసీ తిరుగుబాటు మహా సభ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: నవంబర్ 22(నేటి శుభోదయ): బీసీ18% రిజర్వేషన్లతో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న స్థానిక సంస్థల కార్యాచరణను వెంటనే నిలిపివేసి ఇచ్చిన హామీ మేరకు 42 శాతం కేంద్ర,న్యాయ అనుమతి వచ్చేవరకు ఎన్నికలు రాష్ట్రంలో నిర్వహించోద్దని డిమాండ్ తో డిసెంబర్ 9న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ మైదానంలో మహాసభను నిర్వహిస్తున్నామని తెలంగాణ బ్యాక్వర్డ్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ పేర్కొన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన తమ బీసీ సంఘం నేత దోసపూడి నరహరి నేతృత్వంలో 16 మందితో అదే విధంగా సీనియర్ లు నాయకుడు భాష,భాస రాజేశ్వర్ నేతృత్వంలో సలహామండలిని ఏర్పాటు చేశామని,ఆహ్వాన సంఘం వివరాలను ఆయన వెల్లడించారు.ఇది కేవలం ప్రాథమిక కమిటీ మాత్రమేనని త్వరలో నగర,రూరల్ నియోజకవర్గల కమిటీలను,కుల సంఘాలతో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.ఆ కమిటీలు జిల్లా,సమీప జిల్లాలో విస్తృతంగా పర్యటించి,గ్రామ కుల సంఘాలతో ఇక్కడ సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఆ కమిటీలు జిల్లా,సమీప జిల్లాలో విస్తృతంగా పర్యటించి గ్రామ కుల సంఘాల ప్రజాసంఘాలను కలుపుకొని చైతన్య సదస్సులను ఏర్పాటు చేసి డిసెంబర్ 9న జరిగే మహాసభను విజయవంతం చేసే దిశగా కార్యాచరణను రూపొందించుకుంటారని ఆయన తెలిపారు.ఈ చైతన్య సభలో రాష్ట్ర ప్రభుత్వం తమ హామీలను నిలబెట్టుకోవడంలో రెండు సంవత్సరాలుగా చేసిన కాలయాపనను ఎగరగొట్టడానికి చేసిన కుట్రను వివరిస్తారని ఆయన తెలిపారు.ఈ విషయంలో రాజకీయ పార్టీలను అవగాహనతో చేసిన మోసాన్ని వివరిస్తారని ఆయన తెలిపారు.విలేఖరులసమావేశంలోకోకన్వీనర్లుకొండవీటి శ్యాం ప్రసాద్, గుట్టు గంగాధర్,హనుమంతరావు,నాగన్న, అంబదాస్, పృధ్విరాజ్, రేంజర్లసురేష్(అడ్వకేట్),అరుణ్‌జోతి తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ కమిషనరేట్ లో బాధ్యతలు చేపట్టిన డీసీపీలు



నేరెడ్ మెట్, నవంబర్ 22: మహేశ్వరం డీసీపీగా నారాయణ రెడ్డి ఐపీఎస్, మల్కాజిగిరి డీసీపీగా సిహెచ్ శ్రీధర్ శనివారం బాధ్యతలు



స్వీకరించారు. అనంతరం ఇద్దరు డీసీపీలు రాచకొండ సిపి సుధీర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి వినతులు తెలిపారు. నారాయణ రెడ్డి గతంలో యాదాద్రి భువనగిరి, శంషాబాద్, వికారాబాద్ డీసీపీగా పనిచేసి, మళ్లీ రాచకొండ మహేశ్వరం డీసీపీగా నియమితులయ్యారు. సిహెచ్ శ్రీధర్ ఇంటెలిజెన్స్ విభాగం నుండి మల్కాజిగిరి డీసీపీగా పదవిలోకి వచ్చారు.

## అంగన్వాడి భావన నిర్మాణానికి భూమి పూజ



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కిసాన్ సేల్ అధ్యక్షులు కోదూరు రాములు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 8 లక్షలు, ఎస్ డి ఎఫ్ నిధులు 4 లక్షలు భవన నిర్మాణానికి మంజూరయ్యాన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని రాములు అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ నర్సింగ్ రావు, పంచాయతీ కార్యదర్శి ధనుంజయ,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కోదూరు శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ పర్వతాలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సింగిడి మల్లారెడ్డి, గోపని భీమయ్య, కోదూరు నర్సింహులు, అస్మా బేగం, నాయకులు మోటే శివ కుమార్, కోరే నారాయణ, ఎదిరే మల్లేష్, సొంటే మల్లేష్, కరొళ్ల శివ శంకర్, పంది లింగం, జెట్టూరి జైపాల్ రెడ్డి, సొంటే ఎల్లయ్య, కరొళ్ల నాగయ్య, డోలు రాజు పాల్గొన్నారు.

## మంథని లో కాకతీయ పాఠశాలలో ఆకట్టుకున్న ఎస్ ఎల్ సి విద్యార్థుల ప్రదర్శనలు



### ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి

మంథని, నవంబర్- 22, నేటిశుభోదయ:: మంథని పట్టణంలోని కాకతీయ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన ఎస్.ఎల్. సి.(స్కూల్ లీడ్ కాన్ఫరెన్స్) ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది. ఎల్ కేజీ నుండి 5 క్లాస్ విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్ట్ లతో ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల లో నైపుణ్యం గుర్తించి విద్యార్థులు స్వతహాగా వివిధ రకాల ప్రాజెక్ట్ తయారు చేయడం జరిగిందని, ఈ ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన



ప్రాజెక్టులను తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, వివరణ గా వివరించి చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవికిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి రెడ్డి, పావని రెడ్డి, లీడ్ అకాడమిక్ అడ్వైజర్ అరుణ్, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు గణితం లోని మెలకులపై రెండు రోజుల శిక్షణ



మంథని, నవంబర్ -22, నేటిశుభోదయ: ఉపాధ్యాయులకు గణితంలోని మెళకువలపై రెండు రోజులపాటు శిక్షణ కల్పించే స్కూల్ కాంప్లెక్స్ సమావేశం మంథని మండలంలో జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి శ్రీమతి దాసరి లక్ష్మీ మాట్లాడుతూ.... ఉపాధ్యాయులంతా రెండు రోజులుగా ఇవ్వబడుతున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులందరూ గణితంలో ముఖ్యంగా రాత లెక్కలలో ప్రావీణ్యం సంపాదించేలాగా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని మంథని మండలంలో అన్ని పాఠశాలల్లో విజయవంతంగా అమలు చేయాలని, తద్వారా విద్యార్థుల ప్రగతిని మెరుగుపరచాలని అదేవిధంగా జిల్లా విద్యా ప్రగతిలో మంథని ముందు స్థానంలో ఉండేందుకు కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా రెండు రోజులపాటు జరిగిన సమావేశాలను స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మోసం శ్రీనివాస్, ఈదులపల్లి నరసింహారావు, జె సురేష్ లు ప్రణాళిక బద్ధంగా నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ లు లోకే రాజ్ పవన్, బోగే చంద్రశేఖర్, మద్ది రాము, నారామల్ల లక్ష్మణ్ లు రెండు రోజులపాటు ఉపాధ్యాయులకు గణితం లో మెలకువలను, అదేవిధంగా రాత లెక్కలను సాధించడంలో నూతన వ్యూహాలను ఉపాధ్యాయులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లు మల్లన్న, రాధికలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆర్థిక సహాయం



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన ఈదులపల్లి రామచంద్రయ్య శుక్రవారం మృతి చెందారు .ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు తెలుపగా వెంటనే స్పందించి నగదు ఐదువేల రూపాయలు పంపించారు.గ్రామ కాంగ్రెస్ నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి హార్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, సుందరయ్య,శంకర్,బిక్షపతి, యాదయ్య,గుండె రాజశేఖర్,నాగిల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కొండచిలువ పాము కలకలం

**వికారాబాద్ నేటి శుభోదయ ప్రతినిధి : వికారాబాద్ మండలం జైదుపల్లి రైల్వే బ్రిడ్జ్ పక్కనుండి వెళ్తున్న కొండచిలువ బ్రిడ్జి కింది నుండి గ్రామాలకు వెళుతున్న వాహనదారులు జాగ్రత్తగా వెళుతున్నారు.**

RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 225, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 23 - నవంబర్ - 2025 , వెల రూ.5/-

## ఆయుధాలు పరీక్షించి, అమ్మకాలకు యత్నం...

### భారత్-పాక్ యుద్ధాన్ని అవకాశంగా వాడుకున్న చైనా!

తమ ఆయుధాలను పరీక్షించి, సామర్థ్యాన్ని ప్రచారం చేసుకున్న చైనా



పాకిస్థాన్‌కు జే-35 యుద్ధ విమానాల అమ్మకానికి ప్రతిపాదన

రఫేల్ జెట్లకు వ్యతిరేకంగా తప్పుడు ప్రచారం

## ట్రంప్ శాంతి ప్రణాళికకు పుతిన్ గ్రీన్ సిగ్నల్... ఉక్రెయిన్‌కు హెచ్చరిక!

### ట్రంప్ శాంతి ప్రణాళికకు ఆమోదం తెలిపిన పుతిన్



- ఇదే తుది పరిష్కారానికి ఆధారం కావచ్చని వ్యాఖ్య
- ప్రతిపాదనను తిరస్కరిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిక
- ఆత్మగౌరవం, అమెరికా మద్దతు మధ్య నలిగిపోతున్న ఉక్రెయిన్
- నిర్ణయం తీసుకోవడానికి ఉక్రెయిన్‌కు గురువారం వరకు గడువు

## గౌతమ్ అదానీ సంచలన నిర్ణయం..

### అదానీ విల్మర్‌లోని వాటాలన్నీ విక్రయం



- అదానీ విల్మర్ నుంచి పూర్తిగా బయటకు వచ్చిన అదానీ గ్రూప్
- మిగిలిన 7 శాతం వాటా బ్లాక్ డీల్ ద్వారా విక్రయం
- వాటాల కొనుగోలుకు సంస్థాగత మదుపరుల నుంచి భారీ డిమాండ్

## ఫార్ములా ఈ రేస్ లో క్విడ్ ప్రో కో..

### బీఆర్ఎస్ పార్టీకి రూ.44 కోట్లు..

### ఏసీబీ నివేదికలో వెల్లడి!

ఏసీబీ దర్యాప్తు ఫైనల్ రిపోర్ట్ లో సంచలన విషయాలు

రేస్ నిర్వహించాలన్నది కేటీఆర్ సొంత నిర్ణయమేనట



హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఫార్ములా ఈ రేస్ లో భారీగా అవినీతి జరిగిందని ఏసీబీ నివేదిక తేల్చింది. ఈ రేస్ నిర్వహించాలన్నది అప్పటి మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సొంత నిర్ణయమేనని వెల్లడించింది. రేస్ నిర్వహణలో క్విడ్ ప్రో కో మిగతా.. 4లో

# ఏ రంగమైనా..

# హైదరాబాద్ టాప్!

### హైదరాబాద్ అడ్డాగా గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు (జీసీసీ)

- ★ తెలంగాణలోని మొత్తం జీసీసీ నైపుణ్య కార్మికులలో 59 శాతం మంది
- ★ బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్, తయారీ రంగాల జీసీసీలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి
- ★ దేశంలోని ప్రధాన నగరాలైన బెంగళూరు, చెన్నై, పుణె, ఢిల్లీ, ముంబైని దాటేసి బహుళ జాతి సంస్థలు హైదరాబాద్‌లో జీసీసీల ఏర్పాటుకు జై కొడుతున్నాయి
- ★ కొత్త జీసీసీల ఏర్పాటే గానీ ఇప్పటికే ఉన్న జీసీసీల విస్తీర్ణంలో గానీ భాగ్యనగరాన్నే తొలి ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నాయి



హైదరాబాద్: ఐటీ, ఫార్మా, హెల్త్‌కేర్, బ్యాంకింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫుడ్ అండ్ బేవరేజెస్.. రంగమేదైనా సరే.. హైదరాబాదే టాప్ లీడర్. అవునండీ.. గ్లోబల్ కేపబులిటీ మిగతా.. 4లో



## పంచాయతీ ఎన్నికలకు

# లైన్ క్లియర్..

### రిజర్వేషన్లపై జీవో విడుదల

- గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వ జీవో
- 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు ఖరారు
- రొటేషన్ పద్ధతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లు
- 100 శాతం ఎస్టీ జనాభా ఉన్న గ్రామాల్లో అన్ని స్థానాలు వారికే

## లోక కళ్యాణమే సత్యసాయి లక్ష్యం

# సత్యసాయి సేవలు చిరస్మరణీయం

### బాబా బోధనలు ప్రపంచ శాంతికి మార్గం

- ➤ పుట్టపర్తిలో సత్యసాయి శత జయంతి వేడుకలు
- ➤ ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ➤ మానవ సేవే మాధవ సేవ అని బాబా చాటారన్న ముర్ము
- ➤ బాబా బోధనలు ప్రపంచ శాంతికి దోహదపడతాయన్న సీఎం చంద్రబాబు
- ➤ మానవ సేవలో సత్యసాయి ట్రస్ట్ ఆదర్శనీయమన్న నేతలు
- ➤ ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ కార్యక్రమం ప్రారంభం




వివరాలు 4లో..

పుట్టపర్తి: శ్రీ సత్యసాయి బాబా నిరంతరం బోధించిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ వంటి మార్గాలు అనుసరణీయమని, లోక కల్యాణం కోసమే ఆయన పాటుపడ్డారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుతో కలిసి ఆమె సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అంతకుముందు విమానాశ్రయంలో రాష్ట్రపతికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు.

## హిందువులు ఉనికి కోల్పోతే..

# ప్రపంచమే ఉండదు

- హిందువులు లేకపోతే ప్రపంచం అంతరిస్తుందన్న మోహన్ భగవత్
- హిందూ సమాజం అమరమైనదని వ్యాఖ్య
- ప్రాచీన నాగరికతలు అంతమైనా మనం నిలిచి ఉన్నామని వెల్లడి
- ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత హిందూ సమాజానిదేనన్న వైనం
- జాతి ఘర్షణల తర్వాత తొలిసారి మణిపూర్‌లో ఆర్ఎస్ఎస్ చీఫ్ పర్యటన




ఇంఫాల్: హిందువులు ఉన్నంత వరకు ప్రపంచం ఉంటుందని కీలక వ్యాఖ్యలు చేశారు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అధినేత మోహన్ భగవత్. భారత నాగరికత ఇప్పటి వరకు నిలిచింది.. భవిష్యత్‌లోనూ ఉంటుంది. ఇప్పటికే పలు దేశనాగరికతలు మిగతా.. 4లో

# వైద్యుల నిర్లక్ష్యంపై సీఎం సీరియస్..

## కఠిన చర్యలకు ఆదేశం

### కాకినాడ, రాజమండ్రి ఆసుపత్రుల్లో వైద్య నిర్లక్ష్యంపై సీఎం ఆగ్రహం

- కాకినాడలో ఇంజెక్షన్ వికటించి 8 నెలల గర్భిణి మృతి
- రాజమండ్రిలో రోగికి గడువు ముగిసిన మందుల పంపిణీ
- బాధ్యులైన వైద్యులు, సిబ్బందిపై చర్యలకు చంద్రబాబు ఆదేశం
- ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దని అధికారులకు హెచ్చరిక

అమరావతి: ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా చోటుచేసుకున్న రెండు వేర్వేరు సంఘటనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ, రాజమండ్రి ఆసుపత్రుల్లో జరిగిన ఈ ఘటనలపై ఆయన స్పందిస్తూ.. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే,



కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో తాళ్లరేవు మండలం గడిమొగ గ్రామానికి చెందిన 8 నెలల గర్భిణి మల్లేశ్వరి చికిత్స పొందుతూ మరణించారు. ఆమెకు పాంటాప్రోజోల్ ఇంజెక్షన్ పడదని, హైపర్‌టెన్షన్, డయాబెటిస్ మిగతా.. 4లో



## రైతులకు అన్యాయం

# జరగనివ్వం..

### సీఆర్డీఏ మీటింగ్ లో మంత్రి నారాయణ

- సీఆర్డీఏ కార్యాలయంలో సమావేశమైన త్రిసభ్య కమిటీ
- అప్పటి సీఎం జగన్ కారణంగా అమరావతిలో అభివృద్ధి పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి
- రాజధానిలో పెండింగ్ లో ఉన్న జరీబు భూముల సమస్యకు 30 రోజుల్లో పరిష్కారం చూపిస్తాం
- గ్రామ కంఠాలు, లంక భూముల సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తాం
- రైతు జేఏసీ ప్రతినిధులు కూడా హాజరు




## బీహార్‌లో మరో యాత్రకు

# సిద్ధమైన ప్రశాంత్ కిశోర్

- నితీశ్ కొత్త మంత్రివర్గంలో అవినీతిపరులు, నేరగాళ్లు ఉన్నారన్న ప్రశాంత్ కిశోర్
- మోదీ, అమిత్ షా, నితీశ్‌లకు రాష్ట్ర ప్రగతిపై ఆసక్తి లేదని వ్యాఖ్య
- డబ్బులు బదిలీ చేసి మహిళల ఓట్లను కొనుగోలు చేశారని ఆరోపణ
- జనవరి 15 నుంచి 'బీహార్ నవనిర్మాణ సంకల్ప యాత్ర'

## కాంగ్రెస్‌లో సీఎం కుర్చీ కోసం

# ముదిరిన పోరు

- కర్ణాటక రాజకీయాల్లో కొత్త ట్విస్ట్..
- తెరపైకి దళిత సీఎం డిమాండ్
- అధిష్ఠానంపై ఒత్తిడికి ఢిల్లీకి చేరుకున్న డీకే శివకుమార్ వర్గం
- డీకేకు చెక్ పెట్టేందుకు ఇద్దరు కొత్త డిప్యూటీ సీఎంల ప్రతిపాదన
- అధికార మార్పిడి జరిగితే దళిత సీఎంకే పట్టం కట్టాలన్న సిద్ధూ వర్గం



వివరాలు 4లో..

కర్ణాటక: కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి కోసం జరుగుతున్న అంతర్గత పోరు మరింత ముదిరింది. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య ఆధిపత్య పోరు తారస్థాయికి చేరడంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. డీకే శివకుమార్‌వర్గం ఢిల్లీలో పాగా వేయగా, ముఖ్యమంత్రి సిద్ధరా మయ్య వర్గం బెంగళూరు లో ప్రతివ్యూహాలకు పదును పెడుతోంది.

# సత్యసాయి సేవలు చిరస్మరణీయం

మూడవ పేజి తరువాయి

లోక కళ్యాణమే సత్యసాయి లక్ష్యం: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ఈ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. "సత్యసాయి జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా భాగ్యం. 'మానవ సేవే మాధవ సేవ' అని నమ్మిన మహనీయుల్లో ఆయన అగ్రగణ్యులు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ జాతి నిర్మాణం కోసం విశేష కృషి చేస్తోంది. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశం కోసం పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. 1969 నుంచే మహిళా సంక్షేమానికి బాబా ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు.

బాబా బోధనలు ప్రపంచ శాంతికి మార్గం: సీఎం చంద్రబాబు

సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "లవ్ ఆల్, సర్వ్ ఆల్ అనేదే బాబా సిద్ధాంతమని, ఆయన ప్రవచించిన పంచ సూత్రాలు పాటిస్తే ప్రపంచం శాంతితో వర్ధిల్లుతుందని అన్నారు. "సత్యసాయి బాబాతో నాకు మంచి అనుబంధం ఉంది. తాగునీటి ప్రాజెక్టుల కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టడానికైనా ఆయన సిద్ధపడ్డారు. ఆయన స్ఫూర్తితో భక్తులు పెద్ద ఎత్తున విరాళాలిచ్చి ఆ ప్రాజెక్టులను పూర్తి చేశారు" అని గుర్తుచేసుకున్నారు. సత్యసాయి ట్రస్ట్ 140 దేశాల్లో 2 వేలకు పైగా శాఖలతో, 7.50 లక్షల మంది వాలంటీర్లతో సేవలందించడం అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం'ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యంపై సీఎం సీరియస్..

మూడవ పేజి తరువాయి

హైపర్‌టెన్షన్, డయాబెటిస్ ఉన్నాయని కేస్ షీట్‌లో స్పష్టంగా ఉన్నప్పటికీ, పీజీ వైద్య విద్యార్థిని నవంబర్ 20న అదే ఇంజెక్షన్ ఇచ్చారు. దీంతో అస్వస్థతకు గురైన ఆమెకు ఫిట్స్ వచ్చి, గుండెపోటుతో అదే రోజు రాత్రి ప్రాణాలు కోల్పోయినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణ లోపం కూడా ఈ ఘటనకు కారణంగా తేలింది. అలాగే, రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలోనూ ఇలాంటి నిర్లక్ష్యమే వెలుగుచూసింది. అక్టోబర్ 2025లో గడువు ముగిసిన మందులను నవంబర్ 8న 55 ఏళ్ల రోగికి అక్కడి సిబ్బంది అందజేశారు. వాటిని వాడిన తర్వాత ఆ రోగి ఆరోగ్యం మరింత క్షీణించింది. ఈ రెండు ఘటనలపై తీవ్రంగా స్పందించిన ముఖ్యమంత్రి, సంబంధిత వైద్య సిబ్బందిపై పూర్తిస్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాకినాడలో మృతి చెందిన గర్భిణీ కుటుంబానికి తక్షణమే సాయం అందించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు.

## హిందువులు ఉనికి కోల్పోతే..

# ప్రపంచమే ఉండదు

మూడవ పేజి తరువాయి

ఇప్పటికే పలు దేశ నాగరికతలు కాలగర్భంలో కలిసిపోయాయని చెప్పారు. కానీ మన భారతదేశ నాగరికత అమరమైందని వ్యాఖ్యానించారు. మణిపూర్‌లో జాతుల మధ్య ఘర్షణలు చెలరేగిన తర్వాత ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తొలిసారిగా అక్కడ పర్యటించారు. ఈ క్రమంలో అక్కడ ఏర్పాటు చేసిన ఓ సభలో ఆయన మాట్లాడుతూ..'ప్రపంచంలోని ప్రతి దేశం అన్ని రకాల పరిస్థితులను చూసింది. భారతదేశ నాగరికత ఎప్పటికీ అలాగే ఉంటుంది. హిందువులు ఉనికి కోల్పోతే.. ప్రపంచానికే ఉనికి ఉండదు. ప్రతికూలంగా మారుతున్న పరిస్థితుల గురించి ఆలోచించాలి. ఎందుకంటే భారత సమాజంలో మంచి సంబంధాలు ఉన్నాయి. అందువల్ల హిందూ సమాజం ఉండి తీరుతుంది. సమాజానికి ఏం కావాలో దాన్ని హిందూ సమాజం సాధిస్తుంది. అది ఈశ్వరుడి కర్తవ్యం అని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో, యునాన్ (గ్రీస్), మిస్ర్ (ఈజిప్ట్), రోమా దేశ నాగరికతలు కాలగర్భంలో కలిసిపోయాయని చెప్పారు. మరోవైపు.. అమెరికా సుంకాల విధింపు విషయమై ఆయన స్పందిస్తూ..'దేశ నిర్మాణానికి బలం చాలా అవసరమన్నారు. బలం అంటే ఆర్థిక సామర్థ్యం అని చెప్పుకొచ్చారు. మన దేశ ఆర్థిక వ్యవస్థ కూడా ఎవరిపైనా ఆధారపడకూడదని సూచించారు. ఇది కష్టతరమైనది ఏం కాదు అంటూ వ్యాఖ్యలు చేశారు. చివరగా.. నక్సలిజాన్ని సమాజం అంగీకరించలేదని.. అది ముగిసిన అధ్యాయం అని తెలిపారు. ఈ సందర్భంగా బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా భారతదేశం చేసిన స్వాతంత్య్ర పోరాటాన్ని ఉదాహరణగా ఉదహరించారు. భారతదేశంలో బ్రిటీష్ సూర్యుడు అస్తమించాడని చెప్పారు.

## జీ20 వేదికగా ప్రధాని మోదీ 4 కీలక ప్రతిపాదనలు..

ఢిల్లీ: దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో శనివారం ప్రారంభమైన జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించారు. ప్రారంభ సెషన్‌లో ప్రసంగించిన ఆయన.. ప్రపంచ అభివృద్ధి ప్రమాణాలను పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. సమ్మిళిత, సుస్థిర వృద్ధి లక్ష్యంగా పలు కీలకమైన, వినూత్నమైన నాలుగు కార్యక్రమాలను ప్రతిపాదించారు. ఆఫ్రికా ఖండం తొలిసారిగా జీ20 సదస్సుకు ఆతిథ్యం ఇవ్వడం తరుణంలో, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇవ్వడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు. 'సమ్మిళిత, సుస్థిర ఆర్థిక వృద్ధి' అనే అంశంపై జరిగిన ఈ సెషన్‌లో మోదీ మాట్లాడుతూ, భారతదేశపు ప్రాచీన నాగరికతా విలువలు, ముఖ్యంగా ఏకాత్మ మానవతావాదం ప్రపంచానికి ఒక మార్గాన్ని చూపగలవని అన్నారు. అనంతరం తన ప్రసంగాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రపంచ అభివృద్ధికి సంబంధించి నాలుగు విప్లవాత్మకమైన ప్రతిపాదనలను ఆయన ప్రపంచ దేశాల ముందు ఉంచారు. ప్రపంచ అభివృద్ధి పారామీటర్లను పునఃసమీక్షించి, సమ్మిళిత, సుస్థిర వృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయం ఇదేనని మోదీ పిలుపునిచ్చారు. మొదటి ప్రతిపాదనగా, జీ20 ఆధ్వర్యంలో 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ'ని ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. పర్యావరణ అనుకూల, సాంస్కృతిక విలువల పరిరక్షణ సాంప్రదాయ విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు ఇది ఉపయోగపడుతుందని వివరించారు. దీనికి భారతీయ విజ్ఞాన వ్యవస్థ ప్రాతిపదికగా నిలుస్తుందని తెలిపారు. రెండో కీలక ప్రతిపాదనగా, ఆఫ్రికా అభివృద్ధికి 'జీ20-ఆఫ్రికా స్కిల్స్ మల్టిప్లయర్ ఇనిషియేటివ్'ను ప్రధాని ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా రాబోయే దశాబ్దంలో ఆఫ్రికాలో 10 లక్షల మంది సర్టిఫైడ్ శిక్షకులను తయారు చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రపంచ భద్రతకు సవాలుగా మారిన డ్రగ్స్-టెర్రర్ సంబంధాలను ఎదుర్కోవడంపై మరో ముఖ్యమైన ప్రతిపాదన చేశారు. ఫెంటనిల్ వంటి ప్రమాదకరమైన సింథటిక్ డ్రగ్స్ వ్యాప్తిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడానికి, ఉగ్రవాదానికి నిధులు అందకుండా చేయడానికి జీ20 దేశాలన్నీ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. చివరగా, 'జీ20 గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్'ను ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో వేగంగా స్పందించేందుకు జీ20 దేశాల వైద్య నిపుణులతో ఈ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## లైసెన్స్, ఓవర్ లోడ్.. తనిఖీలు ముమ్మరం చేయండి

హైదరాబాద్: తెలంగాణలో రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి, మరణాల రేటును నివారించే విధంగా అధికారులను పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు మరింత ముమ్మరంగా తనిఖీలు చేయాలన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు ఓవర్ లోడ్ వల్లే అధికంగా జరుగుతుండటంతో దాని మీద అధికారులు ఎక్కువగా దృష్టి సారించాలన్నారు. రవాణా శాఖ ఉన్నత స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ..'ఇటీవల రవాణా శాఖలో 33 జిల్లా స్థాయి బృందాలు, మూడు రాష్ట్రస్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసింది. ఇందులో డీటీసీ, ఆర్టీఏ ఇతర అధికారులు నిరంతరం తనిఖీలు చేపడుతున్నారు. ఏ బృందం ఎక్కడ తనిఖీలు చేపడుతుంది అనే దానిపై ముందస్తు సమాచారం లేకుండా ప్రతి రోజు ఉదయం 6 గంటలకి ఆయా బృందాలకు సమాచారం అందించి తనిఖీలు చేపట్టింది. గత 10 రోజుల వ్యవధిలో తనిఖీలు చేపట్టడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 4,748 కేసులు నమోదు చేశారు. మొత్తం 3,420 వాహనాలు సీజ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు మరింత తనిఖీలు ముమ్మరం చేయాలి. ప్రతి పది రోజులకు ఒకసారి ఎన్‌ఫోర్స్‌మెంట్ పై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు ఓవర్ లోడ్ వల్లే అధికంగా జరుగుతుండడంతో దాని మీద అధికారులు ఎక్కువగా దృష్టి సారించాలి. ఓవర్ లోడ్ అయిన వాహనాలు సీజ్ చేయడంతో పాటు, రెండోసారి ఓవర్ లోడ్ తో వాహనం పట్టుబడితే ఆ వాహనం పర్మిట్ రద్దు చేయడంతో పాటు, వాహనం నడుపుతున్న డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలి. అయితే ఓవర్ లోడ్ పై మైనింగ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైతే వాహనాల లోడింగ్ జరుగుతుందో అక్కడే నివారించేలా చర్యలు తీసుకోవాలి. హెవీ వెహికల్ డ్రైవర్‌కు లైసెన్సు రెన్యువల్ సమయంలో పునఃశ్చరణ తరగతులు ఏర్పాటు చేసేలా కార్యాచరణ తీసుకోవాలన్నారు. రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తున్నట్లు ప్రజల నుంచి సమాచారం వస్తే రవాణా శాఖ అధికారులు వెంటనే స్పందించాలని ఆదేశించారు. గత సంవత్సరం నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవం మంచి ఫలితాలు ఇచ్చిందని ఈ సారి జనవరిలో జరిగే రోడ్డు భద్రత మాసోత్సవాలపై ఇప్పటినుంచే కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందులో విద్యార్థులు, డ్రైవర్లు, కార్మికులు, పోలీసులు, అధికారులు భాగస్వామ్యం ఉండేలా ఇప్పటి నుండి అవగాహన కల్పించాలని తెలిపారు.

## కాంగ్రెస్‌లో సీఎం కుర్చీ కోసం

# ముదిరిన పోరు

మూడవ పేజి తరువాయి

ప్రతివ్యూహాలకు పదును పెడుతోంది. సీఎం పదవి మార్పు కోసం ఒత్తిడి పెంచే వ్యూహంలో భాగంగా, డీకే శివకుమార్ మద్దతుదారులుగా ఉన్న 10 మందికి పైగా ఎమ్మెల్యేలు గత రెండు రోజులుగా ఢిల్లీలో మకాం వేశారు. త్వరలోనే మరో ఎమ్మెల్యేల బృందం కూడా ఢిల్లీకి బయలుదేరనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో అప్రమత్తమైన సిద్ధరామయ్య వర్గం, డీకే దూకుడుకు కళ్లెం వేసేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇటీవల ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానంతో భేటీ అయిన సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌కు చెక్ పెట్టేందుకు రాష్ట్రంలో మరో ఇద్దరు డిప్యూటీ సీఎంలను నియమించాలని ప్రతిపాదించినట్లు సమాచారం. ఇది డీకే శివకుమార్ ప్రాబల్యాన్ని తగ్గించే ఎత్తుగడగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, బెంగళూరులో సిద్ధరామయ్యకు విధేయులైన సీనియర్ మంత్రులు కేఎన్ రాజన్న, వెంకటేశ్, డాక్టర్ జి.పరమేశ్వర, హెచ్‌సీ మహదేవప్ప తదితరులు మంత్రి సతీశ్ జార్కిహోళి నివాసంలో విందు సమావేశం నిర్వహించడం తీవ్ర చర్చనీయాంశమైంది. డీకే వర్గం ఢిల్లీలో చేస్తున్న ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలనే దానిపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తున్నారని, ఈ విషయాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లాలని మంత్రులు నిర్ణయించారు. అంతేకాకుండా, ఈ సమావేశంలో ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఒకవేళ అధిష్ఠానం అధికార మార్పిడి వైపు మొగ్గుచూపితే, ముఖ్యమంత్రి పదవి డీకే శివకుమార్‌కు కాకుండా దళిత నేతకు ఇవ్వాలని వారు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో దళిత నేతలు కూడా ప్రత్యేకంగా సమావేశం కావడం ఈ వాదనకు బలం చేకూరుస్తోంది. మొత్తంమీద, విందు రాజకీయాలు, వర్గ సమీకరణాలతో కర్ణాటక కాంగ్రెస్‌లో పోరు తీవ్రస్థాయికి చేరింది. ప్రస్తుతం రెండు వర్గాలు అధిష్ఠానం నిర్ణయం కోసం వేచిచూస్తున్నాయి. రాబోయే కొన్ని రోజులు కర్ణాటక రాజకీయాలకు అత్యంత కీలకం కానున్నాయి.

# ఏ రంగమైనా.. హైదరాబాద్ టాప్!

మూడవ పేజి తరువాయి

గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల (జీసీసీ)కు హైదరాబాద్ అడ్డాగా మారింది. దేశంలోని ప్రధాన నగరాలైన బెంగళూరు, చెన్నై, పుణె, ఢిల్లీ, ముంబైని దాటేసి బహుళ జాతి సంస్థలు హైదరాబాద్‌లో జీసీసీల ఏర్పాటుకు జై కొడుతున్నాయి. కొత్త జీసీసీల ఏర్పాటే గానీ ఇప్పటికే ఉన్న జీసీసీల విస్తీర్ణంలో గానీ భాగ్యనగరాన్నే తొలి ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నాయి. అందుబాటు ధరలు, తక్కువ జీవన వ్యయం, మెరుగైన మౌలిక వసతులు, నైపుణ్య కార్మికుల లభ్యత, ప్రభుత్వ ప్రోత్సాహకర విధానాలు, కాస్మోపాలిటన్ కల్చర్ వంటివి ఇందుకు ప్రధాన కారణాలని నిపుణులు చెబుతున్నారు. ఈ ఏడాది జనవరి-నవంబర్ మధ్య కాలంలో దేశంలో 88 జీసీసీలు ఏర్పాటు, విస్తరణ కాగా.. ఇందులో 46 శాతం వాటాతో భాగ్యనగరం తొలి స్థానంలో నిలిచింది. మన తర్వాతే 33 శాతం వాటాతో బెంగళూరు నగరం రెండో స్థానంలో నిలిచింది. వచ్చే ఏడాది ముగింపు నాటికి రాష్ట్రంలో 120 జీసీసీలు, 1.2 లక్షల ఉద్యోగాలను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

జీసీసీ - ఉమెన్.. తెలంగాణలోని మొత్తం జీసీసీ నైపుణ్య కార్మికులలో 59 శాతం మంది, అంటే సుమారు 1.82 లక్షల మంది ఐటీ, ఐటీఈఎస్ రంగంలోనే కేంద్రీకృతమై ఉన్నారు. బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్, తయారీ రంగాల జీసీసీలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. జీసీసీ నిపుణులలో మహిళలు 33 శాతం మంది ఉండగా.. 19 శాతం మంది నాయకత్వ ప్రాతినిధ్యం వహిస్తు న్నారు. రాష్ట్రంలోని మొత్తం జీసీసీ ఉపాధిలో ఇంజనీరింగ్, ఐటీ రంగాలు 57 శాతం వాటాతో ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నాయి.

## ఫార్ములా ఈ రేస్ లో క్విడ్ ప్రో కో..

# బీఆర్ఎస్ పార్టీకి రూ.44 కోట్లు..

రేస్ నిర్వహణలో క్విడ్ ప్రో కో జరిగిందని, ఏస్ నెక్స్ట్ జెన్ కంపెనీ ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో బీఆర్ఎస్ పార్టీకి రూ.44 కోట్లు ముట్టజెప్పిందని సెప్టెంబర్ 9న ప్రభుత్వానికి సమర్పించిన తుది నివేదికలో ఏసీబీ పేర్కొంది. ఈ అక్రమ వ్యవహారంపై ఏసీబీ కేసు నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అరవింద్ కుమార్, ఏ3 గా బిఎల్ఎన్ రెడ్డి, ఏ4గా, ఏ5లుగా ఎఫ్ఈవో ప్రతినిధులను చేర్చింది. ప్రభుత్వ అనుమతులు లేకుండానే ప్రైవేట్ డిస్కషన్లతో రేస్ నిర్వహించారని ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. ఈ రేస్ ప్రమోటర్ గా వ్యవహరించిన ఏస్ నెక్స్ట్ జెన్ కంపెనీ ట్రైపార్టీ అగ్రిమెంట్ కు ముందే.. అంటే 2022 ఏప్రిల్, అక్టోబర్ నెలలో బీఆర్ఎస్ పార్టీకి రూ.44 కోట్లు ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో విరాళం ఇచ్చిందని తెలిపింది. ఆ తర్వాతే ఈ కంపెనీకి ఈ రేస్ ప్రమోటర్ గా ప్రభుత్వం అవకాశం కల్పించిందని పేర్కొంది. గవర్నర్ సంతకం లేకుండా, ఆర్థిక శాఖ ముందస్తు అనుమతి లేకుండానే అప్పటి ఐఏఎస్ అరవింద్ కుమార్ ఈ రేస్ కాంట్రాక్టులకు ఆమోదముద్ర వేశారని ఏసీబీ విచారణలో వెల్లడైంది. 2023 అక్టోబర్ 9 నుండి డిసెంబర్ 4 వరకు రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని గుర్తు చేస్తూ.. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో రూ.10 కోట్ల కంటే ఎక్కువ నిధులు చెల్లించాల్సి వస్తే ఆర్థిక శాఖ అనుమతి తీసుకోవాలని ఏసీబీ పేర్కొంది. అయితే, ఈ రేస్ నిర్వహణకు సంబంధించి ఈ నిబంధనను పాటించలేదని, అప్పటి సీఎస్ తో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ కు కూడా ముందస్తు సమాచారం ఇవ్వలేదని ఏసీబీ తన నివేదికలో వెల్లడించింది.

## తెలంగాణ డీజీపీ ఎదుట 37 మంది

# మావోయిస్టుల లొంగుబాటు

హైదరాబాద్: మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. (శనివారం, నవంబర్ 22వ తేదీ) 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరంతా తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. మావోయిస్టుల వద్ద .303 రైఫిల్, జీ3 రైఫిల్, SLR, AK47 రైఫిల్, బుల్లెట్స్ ,క్యాట్రేజ్ సీజ్ తదితర మారణాయుధాలను పోలీసులకు అందజేశారు. మావోయిస్టు అగ్రనేతలు ఆజాద్, నారాయణ, ఎర్రాలు తదితరులు ఉన్నారు. లొంగిపోయిన 37 మందిలో 25 మంది మహిళలు ఉన్నారు. దీనిలో భాగంగా డీజీపీ మాట్లాడుతూ.. లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డులు, నగదుతో పాటు ప్రోత్సాహక వెసులుబాటు కల్పిస్తామన్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు మేరకే వీరంతా జనజీవన స్రవంతిలోకి వచ్చారన్నారు. మావోయిస్టులు జనంలోకి రావాలని, ఎలాంటి సమస్య లేకుండా చేస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారని, దానిలో భాగంగానే మావోయిస్టు లొంగుబాటు చర్యలు జరుగుతున్నాయన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం చేసిన ప్రకటన కారణంగానే మావోయిస్టులు బయటికి వచ్చారని డీజీపీ తెలిపారు. ఏ రకంగా బయటికి వచ్చిన మావోయిస్టులకు అన్ని విధాలుగా ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. మీడియా ద్వారా వచ్చినా, ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా వచ్చినా, రాజకీయ నాయకుల ద్వారా వచ్చినా తాము స్వాగతిస్తామన్నారు. 'తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు గా ఉన్న ఆజాద్ 30 ఏళ్ల గా అజ్ఞాతంలో ఉన్నాడు ములుగు జిల్లాకు చెందిన ఆజాద్ మీద 20 లక్షల రివార్డ్ ఉంది . అప్పాసి నారాయణ మీద 20 లక్షలు రివార్డ్ ఉంది. మిగతా వారికి 25 వేల రూపాయల నగదు ఇస్తున్నాం. 1.41 కోటి రూపాయల. రివార్డ్ ను 37 మంది కి రివార్డ్‌గా ఇస్తున్నాం. 11 నెలలో 465 మంది మావోయిస్ట్‌లు లొంగిపోయారు. 59 మంది తెలంగాణ కు చెందిన మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నారు. ప్రస్తుతం 9 మంది కేంద్ర కమిటీలో ఉన్నారు. కేంద్ర కమిటీలో ఐదుగురు తెలంగాణ వారు ఉన్నారు. 10 మంది స్టేట్ కమిటీ సభ్యులుగా ఉన్నారు' అని డీజీపీ పేర్కొన్నారు.

వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టులను ఏరివేస్తామని కేంద్రం చెప్పినట్లుగానే.. ఆపరేషన్ కగార్‌ను ప్రారంభించింది. ఆపరేషన్ కగార్ దెబ్బతో మావోయిస్టుల ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. గత కొంతకాలంగా మావోయిస్టులు భారీ సంఖ్యలో అడవుల్ని వీడి.. జనజీవన స్రవంతిలోకి వస్తున్నారు. అదే సమయంలో ఈ ఏడాదిలో.. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బస్వరాజ్ కేంద్ర కమిటీ సభ్యులు చలపతి, బాలకృష్ణ, గణేశ్, కట్టా రామచంద్రారెడ్డి, కడారి సత్యనారాయణరెడ్డి, హిడ్మా వరుస ఎన్‌కౌంటర్‌లలో మృతి చెందారు. ఇక.. అనారోగ్య కారణాలతో చంద్రన్న, బండి ప్రకాశ్ ఆయుధాలు వీడారు. కొన్ని రోజుల క్రితం మావోయిస్టు మాస్టర్ మైండ్ మాడావి హిడ్మా.. ఎన్‌కౌంటర్‌లో మృతిచెందాడు. ఈ నేపథ్యంలో అగ్రనేతలతో సహా 37 మంది మావోయిస్టులు లొంగిపోవడం ఆ పార్టీకి భారీ షాక్ తగిలినట్లయ్యింది.

మేం పార్టీకి చెప్పే లొంగిపోయాం: ఆజాద్

తాము పార్టీకి చెప్పే లొంగిపోయామని కీలక నేత ఆజాద్ స్పష్టం చేశారు. స్టేట్ కమిటీలో ఇంకా కీలక నేతలున్నారని, వారంతా లొంగిపోవాలన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల నేపథ్యంలో జనజీవన స్రవంతిలోకి రావాలని మావోయిస్టు పార్టీ పిలుపునిస్తోందన్నారు. మావోయిస్టు స్టేట్ కమిటీలో ఉన్న ఇద్దరు కీలక నేతలు కూడా లొంగిపోతేనే మంచిదని ఆజాద్ పేర్కొన్నారు.

ఉద్యమాన్ని నడిపించడం కష్టం: ఎర్రా

మారుతున్న పరిస్థితుల్లో ఉద్యమాన్ని నడిపించడం కష్టమని మావోయిస్టు నేత ఎర్రా పేర్కొన్నారు. వరుసగా మావోయిస్టులు చనిపోతున్నారని, ఈ పరిస్థితుల్లో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం కష్టమన్నారు.

# మార్చి 16 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు

| తేదీ | సబ్జెక్టు |
|---|---|
| మార్చి 16 | మొదటి భాష కాంపొజిట్ తెలుగు పేపర్-1 |
| 18 | రెండో భాష |
| 20 | ఆంగ్లం |
| 23 | గణితం |
| 25 | భౌతిక, రసాయనశాస్త్రం |
| 28 | జీవశాస్త్రం |
| 30 | సాంఘిక శాస్త్రం |
| 31 | కాంపొజిట్ తెలుగు పేపర్-2 ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ (సంస్కృతం, అరబిక్, పార్శి) పేపర్-1 |
| ఏప్రిల్ 1 | ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ (సంస్కృతం, అరబిక్, పార్శి) పేపర్-2 ఎస్ఎస్‌సీ వృత్తివిద్య కోర్సు థియరీ |

అమరావతి: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు కొనసాగనున్నాయి. పరీక్షల షెడ్యూల్‌ను ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ శ్రీనివాసులరెడ్డి శుక్రవారం విడుదల చేశారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. భౌతిక, రసాయన శాస్త్రాలు కలిపి ఒక పేపర్‌గా.. జీవశాస్త్రం మరో పేపర్‌గా విడివిడిగా 50 మార్కుల చొప్పున పరీక్షలు నిర్వహిస్తారు. అన్ని సబ్జెక్టులకు పరీక్షకు పరీక్షకు మధ్య కొంత విరామం వచ్చేలా షెడ్యూల్ ఇచ్చారు.

## ఆయుధాలు పరీక్షించి, అమ్మకాలకు యత్నం...

# భారత్-పాక్ యుద్ధాన్ని అవకాశంగా వాడుకున్న చైనా!

చైనా: భారత్, పాకిస్థాన్ మధ్య గత మే నెలలో జరిగిన సైనిక ఘర్షణను చైనా తనకు అనుకూలంగా వాడుకుందని అమెరికాకు చెందిన ఓ ద్వైపాక్షిక కమిషన్ సంచలన నివేదిక వెల్లడించింది. తన రక్షణ సామర్థ్యాలను వాస్తవ పరిస్థితుల్లో పరీక్షించుకోవడానికి, ఆయుధాల అమ్మకాలను ప్రోత్సహించుకోవడానికి ఈ సంక్షోభాన్ని చైనా ఒక అవకాశంగా చూసిందని ఆరోపించింది. అమెరికా-చైనా ఆర్థిక, భద్రతా సమీక్ష కమిషన్ విడుదల చేసిన వార్షిక నివేదిక ప్రకారం... ఈ ఘర్షణను చైనా తన ఆయుధాల సామర్థ్యాన్ని ప్రపంచానికి ప్రచారం చేసుకోవడానికి ఉపయోగించుకుంది. హెచ్‌క్యూ-9 వాయు రక్షణ వ్యవస్థ, పిఎల్ -15 గగనతల క్షిపణులు, జే-10 యుద్ధ విమానాలు వంటి ఆధునిక ఆయుధాలను చైనా ఈ ఘర్షణలోనే తొలిసారిగా వాస్తవ పోరాటంలో పరీక్షించిందని నివేదిక పేర్కొంది. ఇది చైనాకు ఒక "రియల్-వరల్డ్ ఫీల్డ్ ఎక్స్‌పెరిమెంట్"గా ఉపయోగపడిందని తెలిపింది. ఈ ఘర్షణ ముగిసిన తర్వాత, జూన్‌లో పాకిస్థాన్‌కు 40 జే-35 ఐదో తరం యుద్ధ విమానాలు, కేజే-500 ఎయిర్‌క్రాఫ్ట్‌లు, బాలిస్టిక్ క్షిపణి రక్షణ వ్యవస్థలను విక్రయించడానికి చైనా ముందుకొచ్చినట్లు తెలిపింది. వివిధ దేశాల్లోని చైనా రాయబార కార్యాలయాలు కూడా భారత్-పాక్ ఘర్షణలో తమ ఆయుధాల 'విజయం' గురించి గొప్పగా ప్రచారం చేసుకుని, అమ్మకాలు పెంచుకునే ప్రయత్నం చేశాయని ఆరోపించింది. ఇదే సమయంలో ఫ్రాన్స్‌కు చెందిన రఫేల్ యుద్ధ విమానాల ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు చైనా ఓ తప్పుడు ప్రచార కార్యక్రమాన్ని కూడా నడిపిందని నివేదికలో పేర్కొన్నారు. తమ ఆయుధాలు ధ్వంసం చేసిన రఫేల్ జెట్ శకలాలంటూ ఏఐ, వీడియో గేమ్ చిత్రాలను నకిలీ సోషల్ మీడియా ఖాతాల ద్వారా ప్రచారం చేసిందని ఫ్రెంచ్ నిఘా వర్గాలు చెప్పినట్లు నివేదిక వివరించింది. ఈ ప్రచారంతో ఇండోనేషియాను సైతం రఫేల్ కొనుగోలు ఒప్పందం నుంచి వెనక్కి తగ్గేలా చైనా చేసిందని తెలిపింది. అయితే, ఈ నివేదికలోని ఆరోపణలను చైనా తీవ్రంగా ఖండించింది. ఈ కమిషన్ విడుదల చేసిన నివేదిక పూర్తిగా అవాస్తవమని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ తెలిపారు. ఈ కమిషన్‌కు ఎప్పుడూ చైనా పట్ల సైద్ధాంతిక పక్షపాతం ఉందని, దానికి ఎలాంటి విశ్వసనీయత లేదని ఆమె అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించడంతో భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. దీనికి ప్రతీకారంగా మే 7న భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి, పీవోకేలోని ఉగ్ర స్థావరాలపై దాడులు చేసింది. మే 10న కాల్పుల విరమణతో ఈ ఘర్షణ ముగిసింది.

# ట్రంప్ శాంతి ప్రణాళికకు పుతిన్ గ్రీన్ సిగ్నల్...

## ఉక్రెయిన్‌కు హెచ్చరిక!

## ట్రంప్ శాంతి ప్రణాళికకు ఆమోదం తెలిపిన పుతిన్

రష్యా : రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 28-అంశాల శాంతి ప్రణాళికకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. 2022 నుంచి కొనసాగుతున్న ఈ భీకర యుద్ధానికి ఒక తుది పరిష్కారం కనుగొనడానికి ఈ ప్రణాళికను ప్రాతిపదికగా తీసుకోవచ్చని ఆయన శుక్రవారం వ్యాఖ్యానించారు. టెలివిజన్‌లో చేసిన ప్రసంగంలో పుతిన్ ఈ విషయం వెల్లడించారు. అమెరికా నుంచి తమకు ప్రతిపాదన అందిన విషయాన్ని ధ్రువీకరించారు. "తుది శాంతియుత పరిష్కారానికి దీనిని ఆధారంగా ఉపయోగించుకోవచ్చని నేను నమ్ముతున్నాను" అని పుతిన్ పేర్కొన్నారు. అలాస్కాలోని యాంకరేజ్‌లో జరిగిన చర్చల సందర్భంగా అమెరికా వైపు నుంచి కొన్ని సర్దుబాట్లు, సౌలభ్యం చూపాలని కోరినట్లు పుతిన్ తెలిపారు. కొన్ని క్లిష్టమైన సమస్యలు ఉన్నప్పటికీ రష్యా ఈ ప్రతిపాదనకు అంగీకరించిందని ఆయన వివరించారు. అదే సమయంలో ఈ ప్రతిపాదనను ఉక్రెయిన్ తిరస్కరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పుతిన్ హెచ్చరించారు. "ఒకవేళ కీవ్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఈ ప్రతిపాదనను తిరస్కరిస్తే గతంలో కుపియాన్స్క్‌లో జరిగిన పరిణామాలే యుద్ధరంగంలోని ఇతర కీలక ప్రాంతాల్లోనూ పునరావృతం అవుతాయి. మొత్తం మీద ఈ పరిస్థితి మాకు ఆమోదయోగ్యమే" అని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు, ఈ శాంతి ప్రణాళిక రష్యా డిమాండ్లకు అనుకూలంగా ఉందని భావిస్తున్న ఉక్రెయిన్ తీవ్ర సందిగ్ధంలో పడింది. దీనిపై జెలెన్‌స్కీ మాట్లాడుతూ "ఇప్పుడు ఉక్రెయిన్ ముందు చాలా కఠినమైన ఎంపిక ఉంది. ఆత్మగౌరవాన్ని వదులుకోవడమా? లేక ఒక ప్రధాన భాగస్వామి (అమెరికా) మద్దతును కోల్పోవడమా? అనేది తేల్చుకోవాలి" అని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, నిజమైన, గౌరవప్రదమైన శాంతిని అందించే ప్రణాళిక కోసం తాము ఎదురుచూస్తున్నామని, ట్రంప్ బృందం ప్రయత్నాలను గౌరవిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ శాంతి ప్రణాళికను అంగీకరించేందుకు ఉక్రెయిన్‌కు వచ్చే గురువారం వరకు ట్రంప్ గడువు విధించారు.

## గౌతమ్ అదానీ సంచలన నిర్ణయం..

# అదానీ విల్మర్‌లోని వాటాలన్నీ విక్రయం

ఢిల్లీ: దిగ్గజ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఫాస్ట్ మూవింగ్ కన్జ్యూమర్ గూడ్స్ (%ఖీవీజ+%) రంగంలో కార్యకలాపాలు సాగిస్తున్న 'అదానీ విల్మర్ లిమిటెడ్' నుంచి పూర్తిగా వైదొలిగింది. ఈ సంస్థలో తమకు మిగిలిన 7 శాతం వాటాను కూడా శుక్రవారం బ్లాక్ డీల్ ద్వారా విక్రయించింది. ఈ వాటాల కొనుగోలుకు దేశీయ, అంతర్జాతీయ సంస్థాగత మదుపరుల నుంచి భారీ డిమాండ్ లభించినట్లు తెలుస్తోంది. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్, ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్, టాటా మ్యూచువల్ ఫండ్ వంటి దేశీయ సంస్థలతో పాటు యూఏఈ, సింగపూర్ మార్కెట్లకు చెందిన అంతర్జాతీయ ఇన్వెస్టర్లు కూడా ఈ డీల్‌లో పాల్గొన్నట్లు సమాచారం. అదానీ విల్మర్ అనేది అదానీ గ్రూప్, సింగపూర్‌కు చెందిన విల్మర్ ఇంటర్నేషనల్ మధ్య ఏర్పాటైన జాయింట్ వెంచర్. ఇందులో అదానీ గ్రూప్‌కు తొలుత 44 శాతం వాటా ఉండేది. ఈ వారం ప్రారంభంలో 13 శాతం వాటాను విక్రయించిన అదానీ గ్రూప్, తాజాగా మిగిలిన వాటాను కూడా అమ్మేసింది. ఈ మొత్తం వాటా విక్రయం ద్వారా అదానీ గ్రూప్‌కు సుమారు రూ. 15 వేల కోట్లకు పైగా నిధులు సమకూరినట్లు అంచనా. తాజా పరిణామాలతో అదానీ విల్మర్‌లో 57 శాతం వాటాతో విల్మర్ ఇంటర్నేషనల్ ఏకైక ప్రమోటర్‌గా నిలిచింది. వంట నూనెలు, గోధుమ పిండి, బియ్యం, చక్కెర వంటి నిత్యావసరాలను ఈ సంస్థ విక్రయిస్తోంది. కాగా, ఈ పరిణామాల నేపథ్యంలో శుక్రవారం సెషన్‌లో అదానీ విల్మర్ షేరు ధర ఒక శాతానికి పైగా నష్టపోయి రూ. 273.60 వద్ద స్థిరపడింది.

## బీహార్‌లో మరో యాత్రకు సిద్ధమైన ప్రశాంత్ కిశోర్

బీహార్: బీహార్‌లో నూతనంగా ఏర్పాటైన నితీశ్ కుమార్ మంత్రివర్గంపై జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ సంచలన ఆరోపణలు చేశారు. కొత్త కేబినెట్ మొత్తం అవినీతిపరులు, నేర చరిత్ర ఉన్నవారితో నిండిపోయిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. పశ్చిమ చంపారన్‌లోని గాంధీ ఆశ్రమంలో శుక్రవారం రోజంతా మౌనవ్రతం చేపట్టిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీహార్ మంత్రివర్గంలో స్థానం పొందిన వారిని చూస్తుంటే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌లకు రాష్ట్ర అభివృద్ధిపై ఏమాత్రం ఆసక్తి లేదనే విషయం స్పష్టమవుతోందని ప్రశాంత్ కిశోర్ అన్నారు. అంతేకాకుండా, అధికార కూటమి ఎన్నికల్లో డబ్బులు వెదజల్లి ఓట్లను కొనుగోలు చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలోని సుమారు కోటి మంది మహిళల బ్యాంకు ఖాతాల్లోకి రూ.10 వేల చొప్పున బదిలీ చేసి వారి ఓట్లను దక్కించుకున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా తమ పార్టీ భవిష్యత్ కార్యాచరణను కూడా ఆయన ప్రకటించారు. జన్ సురాజ్ పార్టీ ఆధ్వర్యంలో జనవరి 15 నుంచి 'బీహార్ నవనిర్మాణ సంకల్ప యాత్ర'ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ యాత్రలో భాగంగా పార్టీ కార్యకర్తలు రాష్ట్రంలోని ప్రతి ఇంటినీ సందర్శిస్తారని ఆయన వివరించారు.

# రైతులకు అన్యాయం జరగనివ్వం..

## సీఆర్డీఏ మీటింగ్ లో మంత్రి నారాయణ

అమరావతి: ప్రభుత్వంపై విశ్వాసంతో రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వబోమని ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈమేరకు సీఆర్డీఏ సమావేశంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై సీఆర్డీఏ కార్యాలయంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ల త్రిసభ్య కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, ముఖ్య అధికారులతో పాటు రైతు జేఏసీ ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు లేవనెత్తిన పలు అంశాలపై చర్చ జరిగింది. వాటి పరిష్కారం కోసం కమిటీ సమాలోచనలు చేసింది. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వంపై నమ్మకంతో భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరగదని చెప్పారు. ఏ రైతుకూ ఇబ్బంది లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కేంద్ర మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ కారణంగా అమరావతిలో అభివృద్ధి పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయని చెప్పారు. రాజధానిలో పెండింగ్ లో ఉన్న జరీబు భూముల సమస్యకు 30 రోజుల్లో పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ కంఠాలు, లంక భూముల సమస్యలనూ పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అసైన్డ్ భూములను అమ్ముకోకుండా జగన్ ప్రభుత్వం అడ్డుకుందన్నారు. రాజధాని ప్రాంతంలోని అసైన్డ్ భూములకు మిగతా అసైన్డ్ భూములకు వ్యత్యాసం ఉందని మంత్రి గుర్తు చేశారు. ఈ సమస్యను మూడు నెలల్లో పరిష్కరిస్తామని చెప్పారు. భూములు ఇచ్చిన రైతుల్లో 90 శాతం మందికి ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని, మరో 20 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. వచ్చే జూన్ నాటికి రాజధాని గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు.

# పంచాయతీ ఎన్నికలకు లైన్ క్లియర్..

## రిజర్వేషన్లపై జీవో విడుదల

హైదరాబాద్: రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. సర్పంచ్‌లు, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్ల విధివిధానాలను ఖరారు చేస్తూ కీలకమైన జీవోను విడుదల చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఉండేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లను రొటేషన్ పద్ధతిలో అమలు చేయనున్నారు. ఈ పద్ధతి ద్వారా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని అధికారులకు సూచించింది. ఈ జీవోలో గిరిజన గ్రామాలకు సంబంధించి ఒక ప్రత్యేక నిబంధనను చేర్చింది. వంద శాతం ఎస్టీ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలు అన్నీ ఎస్టీలకే రిజర్వ్ చేయబడతాయని స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులతో పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ఘట్టం పూర్తికావడంతో త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## కూటమి పాలనలో గుడివాడలో రూ.12 కోట్లకు పైగా నిధులతో విద్యుత్ శాఖలో అభివృద్ధి పనులు

**ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే రాము**

**రూ.3.08 కోట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్ శాఖలో నూతనంగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం..**



గుడివాడ, నవంబర్ 22:( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) గుడివాడ నియోజకవర్గంలోని ప్రజలందరికీ నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా రూ.12 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. గ్రామాల్లో అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతుందని ఆయన చెప్పారు. గుడివాడ ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక కార్యాలయంలో విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా రూ.3.08కోట్ల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలను అధికారులు ఎమ్మెల్యే రాముకు తెలియజేశారు. పలు అభివృద్ధి పనుల పురోగతి నివేదికలను అధికారులు ఎమ్మెల్యే రాముకు అందజేశారు.ఆ నంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. గుడివాడ పట్టణంతో పాటుగా నియోజకవర్గంలోని అనేక ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరి ప్రమాద భరితంగా ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటినుండి ఇప్పటివరకు నియోజకవర్గంలో రూ. 12 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. 6 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ఇప్పటికే పూర్తయినట్లు తెలిపిన ఎమ్మెల్యే రాము, ఇతర అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. రూ 3.08 కోట్ల నిధులతో ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వాటిలో ప్రధానంగా నందివాడ నుండి పుట్టగుంట గ్రామం వరకు రూ.1.50 కోట్లతో 33కెవి ఇంటర్ లింకింగ్ లైన్, మరియు రూ.16 లక్షలతో నందివాడ గ్రామంలో ఫీడర్ బైఫరికేషన్ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. ఇవి కాక ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా శిథిలావస్థకు చేరిన స్తంభాలు మార్పు, ప్రజలకు అవసరమైన చోట్ల నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు, ప్రమాద భరితంగా ఉన్న చోట్ల విద్యుత్తు లైన్ల మార్పు తదితర మైనర్ పనులను, చేపడుతున్నామని ఎమ్మెల్యే వేనిగండ్ల రాము తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఇ.ఇ శ్రీనివాసరావు, ఎ. డి బాబిరాజు, రూరల్ కిరణ్ బాబు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## డ్రైన్లో మురుగు తొలగించే కార్యక్రమాన్ని చేపట్టాం

**పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్**



అవనిగడ్డ, నవంబర్ 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) డ్రైన్లలో మురుగు పేరుకు పోవడంతో దానిని తొలగించే కార్యక్రమాన్ని చేపట్టామని సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ పేర్కొన్నారు.శనివారం పులిగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలో రెండు,మూడు వార్డులో డ్రైనేజ్ నిండిపోయి అధ్వానంగా ఉన్న పరిస్థితిలో గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకుని మురుగును తొలగించే పనులుచేపట్టడం జరిగిందనారు. పంచాయతీ సిబ్బందితో డ్రైనేజ్ మురుగు బయటికి తీపించి వాటిని క్లీన్ గా చేయించడం జరిగిందన్నారు.పంచాయతీ పరిధిలోని గ్రామాలలోని డ్రైన్ లలో మురుగు తొలగించే కార్యక్రమాన్ని చెపట్టడం జరుగుతుందన్నారు. మురుగు తొలగించడం వలన దోమలను నిర్మూలించడం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో బి అనిత, వార్డు సభ్యుడు చెన్ను రమేష్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## నిర్దేశిత లక్ష్యం ప్రకారం చేప పిల్లలు విడుదల పూర్తి చేయాలి

**తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**మధిర నియోజకవర్గ పరిధిలోని నీటి వనరులలో 77 లక్షల చేప పిల్లల విడుదల**

**మధిర పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేసిన డిప్యూటీ సీఎం**





ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: నిర్దేశిత లక్ష్యం ప్రకారం నీటి వనరులలో చేప పిల్లలను విడుదల చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మధిర పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర నియోజకవర్గ పరిధిలో ఉన్న నీటి వనరులలో 77 లక్షల చేప పిల్లలు విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసి మత్స్యకారులకు లబ్ధి చేకూర్చాలని అన్నారు. మత్స్యకారుల ఆర్థిక పరిపుష్టికి ఈ కార్యక్రమం చేపపట్టామన్నారు. చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## సేవే లక్ష్యం - వట్టిపల్లి యాదమ్మ అమృత ధార ట్రస్ట్ ప్రజాసేవలు ప్రశంసనీయం : మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



మల్కాజిగిరి, నవంబర్ 22 : **(నేటి శుభోదయ):** వట్టిపల్లి యాదమ్మ అమృత ధార ట్రస్ట్ అందిస్తున్న సేవలు సమాజంలో ఆదర్శప్రాయమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అభినందించారు. స్వర్గీయ నరేష్ 37వ జయంతి సందర్భంగా శనివారం వైవిఎంఎల్ అమృత ధార ట్రస్ట్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మైనంపల్లి హనుమంతరావు రోగులకు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ వైస్ చైర్మన్ మనోహర్‌తో పాటు సభ్యులు చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమనిని, ఇలాంటి సేవలు మరింత విస్తరించాలని సూచించారు. పేదలకు సేవ చేయడమే నిజమైన సంతృప్తి, ప్రజల కోసం నిరంతరం పనిచేసే స్వచ్ఛంద సంస్థలు సమాజానికి ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కేశపాగ రామచందర్ మాదిగ, రామకృష్ణ, జ్యోతి కుమార్, కిరణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంకల్పంతో గుడివాడ అభివృద్ధికి కృషి చేస్తున్నాం

**ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**స్వచ్ఛ గుడివాడకు రూ.20 లక్షల విలువచేసే చేసే రెండు ట్రాక్టర్లు....**

**సమకూర్చిన గౌతమ్ విద్యాసంస్థ**

**ఎమ్మెల్యే రాము చేతుల మీదుగా ట్రాక్టర్ల పత్రాలను మున్సిపల్ కమిషనర్ కు అందించిన గౌతమ్స్ చైర్మన్ అవినాష్**

**ఐ లవ్ గుడివాడ కాన్సెప్ట్ కు మద్దతుగా ప్రజల మంచి కోసం ట్రాక్టర్లు అందించాం.... అవినాష్**



గుడివాడ, నవంబర్ 22 (అజయ్ నారగాని - నేటి శుభోదయ ) గుడివాడ అభివృద్ధికి సంకల్పంతో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు



తీసుకుంటున్న చర్యల్లో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని, కూటమి పాలనలో గుడివాడలో ఎన్నో మార్పులు తీసుకొచ్చినట్లు ఆయన చెప్పారు. ఐ లవ్ గుడివాడ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య మెరుగుకు గౌతమ్ విద్యాసంస్థల చైర్మన్ కొసరాజు అవినాష్ రూ.20 లక్షల విలువ చేసే రెండు ట్రాక్టర్లను శనివారం పురపాలక సంఘానికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, చేతుల మీదుగా ట్రాక్టర్ల పత్రాలను అవినాష్ ,మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్ కు అందించారు. ఎమ్మెల్యే రాము జెండా ఊపి రెండు ట్రాక్టర్లను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడారు. ఐ లవ్ గుడివాడ కాన్సెప్ట్ లో భాగంగా స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు తీసుకుంటున్న చర్యలు మెరుగైన ఫలితాలను ఇచ్చాయన్నారు. తాము చేస్తున్న కృషిలో అవినాష్ లాంటి దాతలు భాగస్వామ్యం కావడం సంతోషకరమని ఇదే స్ఫూర్తితో మరింత మంది దాతలు ముందుకు వచ్చి గుడివాడ అభివృద్ధిలో భాగస్వామ్యాలు కావాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చే నాటికి గుడివాడ పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటుగా 96 ప్రాంతాలు చెత్త డంపింగ్ కేంద్రాలుగా ఉండేవన్నారు. తాము తీసుకున్న చర్యల వల్ల ఆ ప్రాంతాలను ఇప్పుడు సుందరమయంగా మారయన్నారు.డ్రైనేజీల ఆధునీకరణ, ఎప్పటికప్పుడు సిల్ట్ తొలగింపు పనులు చేయడం, రోడ్లపై యదేచ్ఛగా పశువులు తిరగడాన్నీ నియంత్రించడం వంటి చర్యలతో దోమల సమస్యను అత్యధిక శాతం తగ్గించగలిగామన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందిస్తున్నామన్నారు.ఇన్ని మార్పులకు కృషిచేసిన మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే రాము అభినందించారు.గౌతమ్ విద్యాసంస్థల చైర్మన్ కొసరాజు అవినాష్ మాట్లాడుతూ గుడివాడ ఎమ్మెల్యే రాము ప్రజలకు మంచి చేయడంలో ఎప్పుడూ ముందే ఉంటారని అన్నారు. ఐ లవ్ గుడివాడ కాన్సెప్ట్ కు మద్దతుగా ప్రజలకు మంచి చేయడం కోసం పారిశుధ్య మెరుగుకు అవసరమయ్యే ట్రాక్టర్లను పురపాలక సంఘానికి సమకూర్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్,ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,గౌతమ్ విద్యాసంస్థల చైర్మన్ కొసరాజు అవినాష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ గడ్డ రవి, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, టిడిపి నాయకులు డాక్టర్ గోర్జీ సత్యనారాయణ,లింగం ప్రసాద్,పంద్రాజు సాంబయ్య, నిమ్మగడ్డ సత్యసాయి, సయ్యద్ జబీన్, గడ్డం దాస్, మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు, పలువురు కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులం నిర్మాణం

**- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంపు**

**కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ**

**మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట కార్యాచరణ**

**వైరాలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణానికి, 33/11 కెవి సబ్ స్టేషన్ల, రోడ్డు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం**



వైరా, నేటి శుభోదయ ::: అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులాలను నిర్మిస్తున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, టీజీ ఎన్పీడీసీఎల్ ఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లతో కలిసి వైరాలో సుమారు 20 ఎకరాల స్థలంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణ పనులకు, వైరా నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో 18 కోట్ల 46 లక్షలతో చేపట్టిన ఏడు 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు, 58 కోట్ల 50 లక్షలతో చేపట్టిన రోడ్డు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గేమ్ చేంజర్ గా యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం నిలుస్తుందని అన్నారు. ప్రపంచ స్థాయి పోటీని ధీటుగా ఎదుర్కొనేలా మన విద్యార్థులను తయారు చేసేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో





యంగ్ ఇండియా గురుకులాలు నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి యంగ్ ఇండియా స్కూల్ కు 20 ఎకరాల ప్రాంగణంలో 200 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, సకల సదుపాయాలతో ఆంగ్ల మాధ్యమంలో





విద్యా బోధన ఉండేలా, విద్యా బోధన చేసే స్టాఫ్, ఇతర సిబ్బంది క్వార్టర్స్ సైతం అక్కడే నిర్మిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, ఇతర రంగాలలో ప్రోత్సాహం అందించేలా చర్యలు చేపట్టామని అన్నారు. యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణానికి సంబంధించి 30 కోట్ల నిధులను కలెక్టర్ ఖాతాకు ఇప్పటికే విడుదల చేసామని, పనుల వేగం ఆధారంగా ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షించుకొని బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో అనేక ధరలు పెరిగిన డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జిలను పెంచలేదని, పిల్లలు పోషకాహార లోపంతో అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారని, దీనిని గమనించిన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచడం జరిగిందని అన్నారు. గురుకులాల్లో పిల్లలకు మంచి ఆహారం పెట్టాలని లక్ష్యంతో నిష్ణాతులైన వైద్యులచే కామన్ డైట్ మెనూ తయారు చేసి పకడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు. గురుకులాలను జిల్లా ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ చిన్న, చిన్న సమస్యలను పరిష్కరిస్తున్నారని అన్నారు. ప్రపంచానికి దశ, దిశ నిర్దేశించి స్థాయికి మన విద్యార్థులు ఎదిగేందుకు అవసరమైన ఏర్పాట్లను యంగ్ ఇండియా గురుకులాల్లో కల్పిస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని, మహిళలు కట్టుకునే విధంగా నాణ్యమైన చీరలు అందిస్తున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం ఇందిరా క్రాంతి పథకం క్రింద వడ్డీ లేని రుణాలు అందించామని, గత టిఆర్ఎస్ హాయంలో వడ్డీ లేని రుణాలు పథకం నిర్వీర్యం చేసిందని తెలిపారు. 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజీ రుణాలు మహిళలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకొని, ఇప్పటివరకు 27 వేల కోట్ల వడ్డి లేని రుణాలు అందించామని అన్నారు. పెట్రోల్ పంపు, సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీకి అద్దె బస్సుల ఏర్పాటు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు వంటి అనేక వ్యాపార అవకాశాలను మహిళా సంఘాలకు తమ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉంటే కుటుంబ వ్యవస్థ బాగుపడుతుందని తమ ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. 53 లక్షల నిరుపేద కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో 52 వేల 19 కుటుంబాలు ఉచిత విద్యుత్ లబ్ది పొందాయని, ప్రజల తరపున 36 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మహిళలు ఎక్కడికైనా ప్రయాణం చేసేలా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. వైరా లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. వైరా రిజర్వాయర్ కాలువల లైనింగ్ పనులు జరుగుతున్నాయని, ఏ.టి.సి. ను సైతం మంజూరు చేసామని త్వరలోనే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. గిరిజన రైతుల కోసం ఇందిరా గిరి జల వికాసం క్రింద 5 వేల బోర్లను వేయడం జరిగిందని అన్నారు. టీజీ ఎన్పీడీసీఎల్ చైర్మన్ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ శాఖ పరిధిలో గణనీయంగా విద్యుత్ డిమాండ్ పెరిగినా ఎటువంటి కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని అన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో ఏడు 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు 18 కోట్ల 46 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో కూడా ఎటువంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం భవనం, రోడ్డు అభివృద్ధి పనులు, 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణా లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఇది ఉపయోగ పడుతుందని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులం నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి రాజీ లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు నిర్మాణ పనులు పర్యవేక్షించాలని అన్నారు. గురుకులం నిర్మాణ పనులకు అనుసంధానంగా అవసరమైన త్రాగునీటి, విద్యుత్ సరఫరా, ఇతర ఇన్ ఫ్రా పనులు చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మొదటి విడత గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ప్రారంభించిందని, 18 సంవత్స రాలు నిండిన ప్రతి మహిళకు చీర అందుతుందని కలెక్టర్ తెలిపారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాల కాలంలో 500 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని అన్నారు. సీతారామ కాలువల నుంచి వైరా ప్రాజెక్టుకు నీరు తరలించేందుకు రాజీవ్ లింక్ కెనాల్ నిర్మించామని, వైరా ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల మరమ్మత్తు కోసం నిధులు మంజూరు చేశారని, 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులం నిర్మిస్తున్నామని అన్నారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసి,1456 స్వయం సహాయక సంఘ సభ్యులకు 153 కోట్ల 60 లక్షల బ్యాంకు లింకేజ్ రుణాలు చెక్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి డైరెక్టర్ బొర్రా రాజశేఖర్, డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకొబ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, డిసి హెచ్ఎస్ డా. రాజశేఖర్, డిఇఓ చైతన్య జైని, డిఐఇఓ రవిబాబు, వివిధ శాఖల అధికారులు, మహిళలు, ఏపీఎంలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నం శ్రీనివాసరావు సేవలు ఎనలేనివి

### వేలాది అనాథ శవాలకు దహన సంస్కారాలు నిర్వహించిన అన్నం ఫౌండేషన్

### వందలాది అభాగ్యులు, అనాథలను హక్కున చేర్చుకుంటున్న శ్రీనివాసరావు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎందరో అనాథలు, అభాగ్యులను చేరదీసి వారికి అనేక రకాలుగా సేవలు అందిస్తున్న సామాజిక సేవకుడు, సంఘసంస్కర్త అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అన్నం శ్రీనివాసరావు సేవలు ఎనలేనివి అని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామనారాయణ పేర్కొన్నారు. శనివారం ఖమ్మంలో జరిగిన యూనియన్ జిల్లా కమిటీ కార్యవర్గ సమావేశంలో



అన్నం శ్రీనివాసరావును ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ గజమాలతో శాలువా కప్పి, ప్రశంసా పత్రంతో కూడిన మెమొంటోను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామనారాయణ మాట్లాడుతూ ఖమ్మంలో అన్నం ఫౌండేషన్ ద్వారా అనేక




సేవలందిస్తున్న అన్నం శ్రీనివాసరావు జిల్లాలో చేస్తున్న సేవలను కొనియాడారు. మనుషులు సైతం సంఘటన స్థలానికి వెళ్లేందుకు వీలుకాని ప్రదేశాలకు వెళుతూ అక్కడ పడి ఉన్న శవాలకు దహన సంస్కారాలు నిర్వహించటం అందరి వల్ల కాదన్నారు. సొంత వారిని సైతం దూరం చేసిన కరోనా మహమ్మారికి బలై ప్రాణాలు వదిలిన ఎందరినో వారి సొంత కుటుంబ సభ్యులు పట్టించుకోకుండా వదిలేసిన అనేక సంఘటనలలో అన్నం శ్రీనివాసరావు దగ్గరుండి దహన సంస్కారాలు నిర్వహించటం ఆయన చేసిన సేవలు విలువ కట్టలేనివని అన్నారు. అన్నం శ్రీనివాసరావు చేసిన సేవలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. సన్మాన గ్రహీత అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటివరకు 30 వేల అనాథ శవాలకు దహన సంస్కారాలు చేసినట్లు వెల్లడించారు. కరోనా సమయంలో దాదాపు 2000 కరోనా బారిన పడి మృతి చెందిన వారికి దగ్గరుండి దహన సంస్కారాలు చేశానని తెలిపారు. వందలాదిమంది మతిస్థిమితం లేని అనాథలు, అభాగ్యులను చేరదీసి వారికి సరైన వైద్యం అందించి కోలు కున్న తర్వాత కుటుంబ సభ్యులకు అప్పగించడం జరుగుతుందన్నారు. తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాలలో తన అవసరం మేరకు పోలీస్ వ్యవస్థ ఇతర సామాజిక సంఘ సేవకులు అందించిన సమాచారం మేరకు అక్కడ వారికి సేవలందించానని వివరించారు. ఖమ్మంలో తన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నం ఫౌండేషన్ అనాథ ఆశ్రమంలో దాదాపు 200 మంది గుడ్డి, చెవుడు, మూగ, వయోవృద్ధులు ఉన్నారని కొంతమంది మంచానికే పరిమితమైన వారు సైతం ఉన్నారని వారందరికీ నిత్యం బాగోగులు చూసుకుంటూ వారి అవసరాలు తీరుస్తున్నామని చెప్పారు. దీంతోపాటు గత ఎన్నో ఏళ్లుగా రైలు ప్రమాదంలో చనిపోయి ఛిద్రమైన భాగాలను సైతం ఒక్కొక్కటిగా చేర్చిన అనేక సంఘటనలను గుర్తు చేశారు. మనుషులకే కాకుండా ప్రాణాలు వదిలిన మూగ జీవులకు సైతం తాను అవసరమైన మేరకు సేవలందిస్తున్నానని తెలిపారు. ఏదైనా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయిన అనేక సంఘటనలో పోలీసు డిపార్టుమెంటు, సామాజిక సేవకులు, అక్కడివారు ముందుగా తనకు సమాచారం ఇస్తారని వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి అవసరమైన సేవలందించటం తనకు అలవాటుగా మారిందన్నారు. తన ప్రాణం ఉన్నంత వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావుతో పాటు రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ ల గెజిట్ ను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన టి యు సి ఐ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 22(నేటి శుభోదయ) : మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 04 లేబర్ కోడ్ లను అమలు చేస్తూ గెజిట్ విడుదల చేయడాన్ని నిరసిస్తూ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టి యు సి ఐ)జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నాచౌక్ వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా టీయుసీఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.నరేందర్,ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ..కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరణ పేరుతో 04 లేబర్ కోడ్ లుగా హడావుడిగా గెజిట్ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా తీసుకొచ్చిన కార్మిక చట్టాల సవరణ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.దేశ కార్మిక వర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలగర్భంలో కలిసిపోయే విధంగా మోడీ ప్రభుత్వం పూనుకోవటం దుర్మార్గమన్నారు.ఇన్ని రోజులు వెనకడుగు వేస్తూ వచ్చిన మోడీ ప్రభుత్వం బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతోటే కేంద్రంలో ఉన్న కార్పొరేట్ అనుకూల విధానాల అమలును వేగవంతం చేశారని ఆరోపించారు.అందులో భాగంగానే 29 కార్మిక చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తెస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.ఈ కోడ్ లు అమల్లోకి వస్తే కార్మికులు అనేక హక్కులను కోల్పోతారన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా చేయటం కోసమే ఇలాంటి చర్యలకు పూనుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉద్యోగ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016 లో సుప్రీంకోర్టు తీర్పిస్తే,ఈనాటి వరకు అమలు చేయని మోడీ ప్రభుత్వం,దొడ్డి దారిన ఇలాంటి జీవోలు ఇవ్వడం సిగ్గుచేటన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్పొరేటు కంపెనీల అనుకూల విధానాలను విడనాడాలని హెచ్చరించారు.వెంటనే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేనిచో దేశంలోని అసంఖ్యాక సంఘటిత అసంఘటిత కార్మికలోకం మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు పి.సాయరెడ్డి, బి.మురళి, రవికిరణ్,విటల్ పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్,టియుసిఐ నాయకులు లక్ష్మీకాంత్,శాంతి కుమార్,అమూల్య,చరణ్, గంగాధర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ సుందరీకరణలో భాగస్వామ్యం కావాలి



### కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కె. బాలాజీ

### ఉద్యోగులతో కలిసి పలు ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను శుభ్రం చేసిన జిల్లా కలెక్టర్

### కలెక్టరేట్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ..

### సైకిల్ పై విధులకు హాజరైన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

మచిలీపట్నం, నవంబరు 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను శుభ్రం చేసి కలెక్టరేట్ సుందరీకరణలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం ఆయన కలెక్టరేట్ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని ఎంపిక చేసిన పలు ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలోని పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేశారు.



కార్యక్రమంలో భాగంగా ప్రతి శనివారం ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని ఎంపిక చేసుకుని మిగతా శాఖల ఉద్యోగులు సమిష్టిగా ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసే విధంగా జిల్లా కలెక్టర్ రూపకల్పన చేసిన నేపథ్యంలో, పలు శాఖల ఉద్యోగులను బ్లాక్ లుగా విభజించి తపాలా, జిల్లా పంచాయతీ, ఆర్డీవో, సీపీఓ, ఆర్టీజీఎస్, ఖజానా శాఖల పరిసరాలను శుభ్రం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లాలో ప్రతి నెలలో మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తుండగా, నెలలో ప్రతి శనివారమూ కార్యాలయాల్లో శుభ్రత చేపట్టే విధంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా దశలవారీగా శుభ్రం చేస్తూ కలెక్టరేట్ ను సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. సామాజిక బాధ్యతగా వ్యవహరించి ప్రతి శనివారం కార్యాలయ విధులకు సైకిల్ లేదా నడక ద్వారా రావాలని ఉద్యోగులకు పిలుపునిచ్చిన కలెక్టర్ శనివారం ఉదయం యధావిధిగా సైకిల్ పై వచ్చి కార్యాలయ విధులకు హాజరయ్యారు.కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖరరావు, జిల్లా పంచాయతీ అధికారిణి డాక్టర్ జే అరుణ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల అధికారులు జీ రమేష్, విద్య శాఖ అధికారులు పివిజే రామారావు తదితర శాఖల అధికారులు, సిబ్బంది, నగర మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## త్రివేణి లో ఘనంగా 77వ రైజింగ్ ఎన్ సిసి డే



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల త్రివేణి పాఠశాలలో ఎన్ సి సి 77వ రైసింగ్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా 11 (టి ) బిఎన్ ఎన్ సి సి ఆఫీసర్స్, కమాండింగ్ ఆఫీసర్ కర్నూల్ ఎస్ కే భద్ర, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నవీన్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ జాతీయ కేడెట్ కార్ప్స్ (ఎన్ సి సి ) రైజింగ్ డే ప్రతి సంవత్సరం నవంబర్ 23న జరుపుకుంటారు. ఇది ఎన్ సి సి సంస్థ స్థాపనను సూచిస్తుంది. ఈ రోజున, క్యాడెట్లు క్రమశిక్షణ, నాయకత్వం దేశభక్తి విలువలను పెంపొందించే తమ నిబద్ధతను పునరుద్ఘాటించుకుంటారు అని తెలియజేశారు.








ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ యువతలో క్రమశిక్షణ, నాయకత్వం, దేశభక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ఎన్ సి సి ఏర్పడినందున దీనిని జరుపుకుంటారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ సి సి సీనియర్ స్టూడెంట్స్ కు ర్యాంక్ వచ్చినప్పుడు సందర్భంగా ఏర్పాటు చేసి నిర్వహించడం జరిగింది. తదనంతరం విద్యార్థిని విద్యార్థులు పాటలు, డాన్సులతో అలరించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సిఆర్ఓ మురళి కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్, సందీప్, ఎన్ సి సి థర్డ్ ఆఫీసర్ ఏఎన్ఓ శ్యామ్ సింగ్ పాల్గొన్నారు.



## "గేట్" లో ర్యాంకు సాధించిన శ్రీచందన ను అభినందించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయ కుమార్:నవంబర్ 22(నేటి శుభోదయ): "గేట్" అర్హత పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన జి.శ్రీచందనను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అభినందించారు.భీమ్గల్ మండలం జాగిర్యాల్ గ్రామానికి చెందిన జి.దేవేందర్ స్రవంతి దంపతుల కుమార్తె అయిన శ్రీచందన గేట్ ప్రవేశ పరీక్షలో 81.67శాతం మార్కులతో 302 ర్యాంకు సాధించింది.ఈ సందర్భంగా శనివారం ఆమెను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అభినందించారు.ఎలాంటి కోచింగ్ లేకుండా సొంతగా ప్రిపేర్ అయి,తొలి ప్రయత్నంలోనే మంచి ర్యాంకు సాధించడం అభినందనీయమని అన్నారు.ఇదే పట్టుదలను కనబరుస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.

## ఆయుర్వేదం సామాజిక సేవలో అత్యుత్తమ ప్రతిభకు డాక్టరేట్




### చాలువ నాగేశ్వరరావు ప్రతిభకు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ యూనివర్సిటీ వారి చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్.

అన్నమయ్య జిల్లా (నేటి శుభోదయ)ప్రతినిధి నవంబర్ 22: అన్నమయ్య జిల్లా కలకడ మండలం నడిమిచెర్ల గ్రామం చెందిన చలువ నాగేశ్వరరావుకు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ యూనివర్సిటీ వారి చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్. 22-నవంబర్-2025 శనివారం హెూటల్ అన్నామలై పాండిచ్చేరి లో ఆయుర్వేదం సామాజిక సేవలో అత్యుత్తమ ప్రతిభకు గాను చలువ నాగేశ్వరరావుకు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ యూనివర్సిటీ వారి చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆయుర్వేదం సామాజిక సేవకు ఆయన చేసిన అద్భుతమైన కృషికి.గుర్తింపుగా ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ గౌరవ డాక్టరేట్ ను చలువ నాగేశ్వరరావుకి ప్రదానం చేసింది. సమాజ శ్రేయస్సు కోసం సాంప్రదాయ ఆయుర్వేద పద్ధతులను ప్రోత్సహించడంలో చలువ నాగేశ్వర రావు చురుకుగా పాల్గొన్నారు మరియు సమాజ ఆరోగ్యం మరియు సంక్షేమాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా వివిధ సామాజిక కార్యక్రమాల ద్వారా అసాధారణమైన సేవలను అందించారు.




మానవతా కారణాల పట్ల ఆయన అంకితభావం, కరుణ మరియు జీవితకాల నిబద్ధత అనేక జీవితాలపై శాశ్వత ప్రభావాన్ని చూపాయి. సంస్కృతి, ఆరోగ్యం మరియు సామాజిక అభివృద్ధికి విశేష కృషి చేసిన వ్యక్తులను జరుపుకునే ప్రత్యేక కార్యక్రమంలో గౌరవ డిగ్రీని ప్రదానం చేశారు. తన ప్రసంగంలో,చలువ నాగేశ్వరరావు ఈ గౌరవానికి ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు మరియు ఆయుర్వేదం మరియు సమాజ సంక్షేమం ద్వారా సమాజానికి సేవ చేయాలనే తన లక్ష్యానికి మద్దతు ఇచ్చిన వారందరికీ ఈ గుర్తింపును అంకితం చేశారు. ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ -యూనివర్సిటీ మానవ సంక్షేమం, ప్రపంచ సామరస్యం మరియు సాంస్కృతిక పురోగతికి దోహదపడే వ్యక్తులను గౌరవించడం మరియు ప్రోత్సహించడం తన లక్ష్యాన్ని కొనసాగిస్తోంది. జారీ చేసిన వారు ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ యూనివర్సిటీ ఆసియా అంతర్జాతీయ సంస్కృతి

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 22(నేటి శుభోదయ): వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు.ఏ ఒక్క రైతు కూడా ఇబ్బందికి గురి కాకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని హితవు పలికారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం సహకార సంఘాల ఇంచార్జిలతో కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఇప్పటికే జిల్లాలో పెద్ద ఎత్తున ధాన్యం సేకరణ జరిపామని అన్నారు.అయితే పలు చోట్ల నాట్లు వేయడంలో ఆలస్యమైనందున ధాన్యం దిగుబడులు కొంత ఆలస్యంగా వస్తున్నాయని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని అలాంటి ప్రాంతాలను మినహాయిస్తూ,మిగితా చోట్ల రెండుమూడు రోజులలో ధాన్యం సేకరణను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట మిల్లులకు తరలించాలని,రైతులకు సకాలంలో బిల్లులు చెల్లింపులు జరిగేలా చొరవ చూపాలని అన్నారు.కేంద్రాల వద్ద సరిపడా సంఖ్యలో హమాలీలను అందుబాటులో ఉంచాలని,వెంటదివెంట ధాన్యం తరలింపు కోసం లారీలను సమకూర్చాలని అధికారులను ఆదేశించారు.మిల్లుల వద్ద దొడ్డు రకం ధాన్యం సైతం సకాలంలో అన్లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకున్నామని,ఒకవేళ ఎక్కడైనా ధాన్యం దిగుమతి చేసుకోకపోతే తమ దృష్టికి తేవాలన్నారు.మిల్లుల వద్ద ధాన్యం అన్లోడ్ జరిగాక ట్రక్ షీట్లు వేగంగా తెప్పించుకుని ఓ.పీ.ఎం.ఎస్ ఎంట్రీలు చేయాలని సూచించారు.కాగా,జిల్లాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ తుది దశకు చేరుకుందని కలెక్టర్ సంఘాల ఇంచార్జిలను,కేంద్రాల నిర్వాహకులను అభినందించారు.మిగతా ధాన్యాన్ని సైతం పూర్తి స్థాయిలో సేకరించాలని అన్నారు.వచ్చే సీజన్ లో కూడా ఎలాంటి అవరోధాలు లేకుండా ఇదే స్ఫూర్తితో ధాన్యం సేకరణ ప్రక్రియను నిర్వహించేలా ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి,డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి,డీ.సీ.ఓ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.




## సీతారత్నం ట్రస్టు చేయూత అభినందనీయం

### విద్యార్థులకు చెక్కులు అందించిన కూనంనేని



ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యారంగ పురోభివృద్ధికి ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు అందిస్తున్న సేవలు అభినందనీయం, అనుసరణీయమని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. శనివారం ఖమ్మంలో కొణిజర్ల గ్రామానికి చెందిన బీ-ఫార్మసీ విద్యార్థిని పి. ఉషారాణికి రూ. 20వేల చెక్కును చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన బి-ఫార్మసీ విద్యార్థిని శ్రీరాం మానసకు రూ. 20వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ విద్య మనిషిని ఉన్నత స్థాయికి చేరుస్తుందని అన్ని సంపదల్లో కెల్లా విద్యే గొప్ప సంపద అని ఆయన తెలిపారు. ఆర్థికంగా వెనకబడి ఉన్నత చదువులు చదివేందుకు ఇబ్బందులు పడుతున్న వారికి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు అనేక ఏళ్లుగా ఆర్థిక చేయూతనిస్తూ ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు తోడుగా నిలుస్తుందన్నారు. విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పన, ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, ఆర్థికంగా వెనకబడిన వారికి దన్నుగా నిలిచేందుకు నగదు ప్రోత్సాహకం అందించడం సామాన్య విషయం కాదని ట్రస్టు బాధ్యులు విశ్రాంత ఉపాధ్యాయుడు పరిశ పుల్లయ్య అభివృద్ధి కాముకుడే కాకుండా గొప్ప మానవతావాది అని కూనంనేని తెలిపారు. పుల్లయ్యను స్ఫూర్తిగా తీసుకుని సమాజాభివృద్ధికి దోహదపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య, మానస తల్లి విజయ, ప్రభుత్వ ఉపాధ్యాయులు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ పార్టీ ఆడపడుచులను గెంటేసిన పార్టీ



### షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

### కార్యకర్తలకు స్వేచ్ఛ ఉన్న పార్టీ కాంగ్రెస్

### కార్యకర్త గుట్ట రాజును కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే

### మొగలిగిద్ద గ్రామంలో కార్యక్రమం

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 22: అది ఆడపడుచులను గెంటివేసిన పార్టీ అని.. ఆ పార్టీలో కార్యకర్తలకు విలువ ఉండదని కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదని కార్యకర్తలను అక్కున చేర్చుకుంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరుక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గుట్ట రాజు శనివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి రాజు ఆధ్వర్యంలో నాయకులు పెద్దల సమక్షంలో గుట్ట రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పుట్టినరోజుకు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలకు ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో పూర్తి స్వేచ్ఛ స్వతంత్రాలు కార్యకర్తకు ఉంటాయని కార్యకర్తలను గౌరవించుకుని ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకు నాయకులకు విలువలేదని సొంత ఆడపడుచుని పార్టీ నుండి గెంటివేసిన పార్టీ అది అని కల్వకుంట్ల కవిత గురించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, మొగిలిగిద్ద.విలేజ్ ప్రెసిడెంట్ అంబటి రాజు, దామోదర్ రెడ్డి, కృష్ణారెడ్డి, విజయ్, కుమార్, రాజు, మాజీ ఎంపీటీసీ. శ్రీశైలం, దయాసాగర్, నారం రెడ్డి, పటాన్ పాషా, శ్యాంసుందర్, మల్లేష్, సురేందర్, భరత్, లడ్డు, టింకు, శేఖర్, బాలు గౌడ్, దుంపల సాయి, శివకుమార్, ఆర్ రాములు, అరుణ్, శ్రీకాంత్, వెంకటేష్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## భక్తులకు రక్షణ కల్పించేది హనుమంతుడు..

### షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

### శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయం ప్రారంభోత్సవం

### కొందుర్గు మండలం అయోధ్య పూర్ తండాలో

### నూతన దేవాలయ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే

### దేవాలయ అభివృద్ధికి ఎమ్మెల్యే రూ. 25వేల ఆర్థిక విరాళం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధినవంబర్ 22 : హనుమంతుని పాత్ర స్వభావం అనేది అసాధారణమైన బలం, అచంచల మైన భక్తి, ధైర్యం, ఓర్పు మరియు నిస్వార్థ సేవ వంటి లక్షణాల సమాహారం అని భక్తులకు రక్షణ కల్పించే దైవం హనుమంతుడని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. నియోజకవర్గంలోని కొందుర్గు మండలం అయోధ్య పూర్ తండాలో శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి నూతన దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం స్వామి పూజారి కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి నిమిత్తం సొంతంగా 25వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ప్రతి గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయం ఉంటుందని గ్రామానికి శ్రీరామరక్ష అభయ ఆంజనేయ స్వామి అని అన్నారు. ఆంజనేయస్వామి ఒక గొప్ప యోధుడు, వినయపూర్వకమైన అనుచరుడు, విద్యావంతుడు మరియు ధర్మపరుడు, ఇవి ఆయన పాత్ర యొక్క ప్రధాన లక్షణాలనీ శ్రీరామ చంద్రుడికి నమ్మిన బంటుగా ఉంటూ విశ్వాసానికి ప్రత్యేకగా నిలిచారని గుర్తు చేశారు. స్వామిని ఆరాధించి వారి ఆశయాలను పాటించాల్సిన ఆధ్యాత్మిక చింతన భక్తులకు ఎంతో అవసరమని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ జటావత్ మంగులాల్ నాయక్, రవి నాయక్, లిబియా నాయక్, గోబ్రు నాయక్, తావు నాయక్, శశినాయక్, సునీల్ శ్రీకాంత్ సురేష్ అరుణ్ శంకర్ రెడ్యా అనిల్ సత్తి నాయక్ అయోదాపూర్ తండావాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోర్స్ అమ్మలకు జారీ చేసిన ఉత్తరాలను కేంద్రం వెనక్కి తీసుకోవాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపట్ల ఎల్లేష్.**
**కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ అమలకు జారీ చేసిన ఉత్తర్వులను విరమించుకోవాలి.**
**కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి.**




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి నవంబర్ 22: సిఐటియు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం లేబర్ అడ్డలో నాలుగు లేబర్ కోడ్ ల అమలకు జారీ చేసిన ఉత్తర్వులను దగ్ధం చేయడం జరిగింది. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపట్ల ఎల్లేష, మాట్లాడుతూ... దేశ కార్మికవర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు, ఆందోళనలు, పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తొలగించి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చిందని, ఐదేళ్లుగా ఈ లేబర్ కోడ్స్ ను అమలు చేయాలని చూస్తున్న మోడీ సర్కార్ కార్మికుల ఆగ్రహ జ్వాలలకు వెనుకడుగు వేసింది. బీహార్లో ఎన్డీఏ కూటమి విజయం తర్వాత కేంద్రంలో కార్పొరేట్ అనుకూల విధానాల అమలు వేగవంతం చేసింది దానిలో భాగంగానే ఈ లేబర్ కోడ్స్ అమలు లోకి తెస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ లేబర్ కోడ్ ల వలన కార్మిక వర్గం తీవ్ర అన్యాయానికి, శ్రమదోపిడికి గురవుతుందన్నారు. దేశంలోని ప్రతిపక్షాలు,కార్మిక సంఘాలు, కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఈ లేబర్ కోడ్ ల అమలుకు నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కార్మికుల యొక్క సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని అన్నారు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ అమలుకు జారీ చేసిన ఉత్తర్వులను విరమించుకొని ఈ లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్య దర్శి స్వప్న, జిల్లా కమిటీ సభ్యులు పి జగన్, కార్మికులు రాము, రాజు, జయమ్మ, కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## ఇంటి స్థలాలకు, ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోండి



యాడికి నవంబర్ 22 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ (నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) మండలంలో ఇంటి స్థలం లేని వారు మరియు ఇంటి స్థలం కలిగి ఉండి ఇంటి నిర్మాణం చేయదలుచుకున్న వారు అప్లై చేసుకోవాలని హౌసింగ్ అధికారులు తెలియజేశారు. శనివారం తహసిల్దార్ ఆఫీస్ లో తాసిల్దార్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో హౌసింగ్ ఏఈ లోకేష్ కుమార్ మాట్లాడుతూ స్థలం కలిగియుండి లబ్దిదారుల పేరు మీద పట్టా /రిజిస్టర్డ్ డాక్యుమెంట్ / పోసెషన్ సర్టిఫికెట్ ఉన్న వారు ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం క్రింద ఇంటి కొరకు అప్లై చేసుకున్న లబ్దిదారులు మీ సచివాలయం నందు పని చేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ తో యాప్ నందు సర్వే చేపించుకోవాలని తెలియజేశారు. ఈ నెల నవంబర్ - 30 వ తారీఖు చివరి తేదీ అని తెలియజేస్తున్నాము.అదే విధంగా లబ్దిదారులు అర్హులుగా ఉండి ఇంటి స్థలం లేని వారు , ఇంటి స్థలం కోసం మరియు ఇంటి కొరకు అప్లై చేసుకోవడానికి చివరి తేదీ ఈ నెల 30 వ తేదీ లోపు సంబంధిత సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలి. అర్హులైన లబ్దిదారులు ఇంటి స్థలాలు అప్లై చేయడానికి మూడు దశల వెరిఫికేషన్ చేపించుకోవాలి. 1. గతంలో అనగా 2004సంవత్సరం నుంచి ఈరోజు వరకు వారి పేరు మీద ప్రభుత్వం క్రింద ఇళ్లు నిర్మించి ఉండకూడదు. (హౌసింగ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ఇంజనీర్ సర్టిఫై చేయాలి) 2. స్థలం కోసం అప్లై చేసే లబ్దిదారులు అనగా భార్య మరియు భర్త పేరు మీద ఎలక్ట్రిసిటీ సర్వీస్ మీటర్, కరెంటు బిల్లు ఉండకూడదు. (ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ఇంజనీర్ సర్టిఫై చేయాలి). 3. లబ్దిదారుల పేరు మీద అనగా భార్య మరియు భర్త పేరు మీద ఇంటి పన్ను రసీదు (హౌస్ ట్యాక్స్) ఉండకూడదు.(పంచాయితీ సెక్రటరీ సర్టిఫై చేయాలి) శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ శశికళ, హౌసింగ్ ఏఈ లోకేష్ కుమార్ అర్హులైన వారు ఈ నెల 30 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో యాడికి పంచాయితీ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, పంచాయతీ సెక్రెటరీస్, వెల్ఫేర్ అసిస్టెంట్స్, టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, గొర్తి రుద్రమ నాయుడు , తదితరులు పాల్గొన్నారు..

## జనని సెషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్వో



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయ కుమార్:నవంబర్ 22(నేటి శుభోదయ): జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా ప్రతి శనివారం నిర్వహించే ఔట్రీచ్ జననీ సెషన్ల కార్యక్రమాన్ని చంద్రశేఖర్ నగర్ కాలనీ లోని అంగన్వాడీ కేంద్రంను, పట్టణ ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి వ్యాక్సిన్ల నాణ్యతను ఐస్ ప్యాక్లను పరిశీలించారు.రికార్డులను,హాజరు పట్టికను పరిశీలించారు.ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని అంకితభావంతో పనిచేయాలని అర్హులైన ప్రతి చిన్నారి టీకాలు 100 శాతం పూర్తిచేయాలని,అర్హులై ఉండి ఇంకా వ్యాధి నిరోధక టీకాలు తీసుకొని వారిని పేరుపేరునా పరిశీలించి పర్యవేక్షించి టీకాలు ఇవ్వాలని కోరారు.అదేవిధంగా పట్టణ ఆరోగ్య కేంద్రంలో రికార్డులను రిపోర్టులను హాజరు పట్టికను పరిశీలించి మాతా శిశు ఆరోగ్య సేవలను అందరికీ అందేలా చూస్తూ అంటువ్యాధులు ప్రబలకుండా అసంక్రమిక వ్యాధులను నిరంతరం పరీక్షిస్తూ చికిత్స అందించాలని పిఎస్సి ల వారిగా కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా కోరారు.ఇంకా పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ శిఖర ఏఎన్ఎం సావిత్రి ఆశా కార్యకర్తలు పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని నిజామాబాద్.



## భక్తిశ్రద్ధలతో శ్రీ హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**కొందుర్గు మండలం అయోధ్యపూర్ తండాలో**
**ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**
**తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి..**
**కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు..-జి విజయ్ కుమార్**



షాద్నగర్ నియోజకవర్గం మీకు శుభోదయ ప్రతినిధి నవంబర్ 22: కొందుర్గు మండలం అయోధ్యపూర్ తండాలో శనివారం శ్రీ హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఇందులో భాగంగానే మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి బలం ధైర్యానికి శ్రీ హనుమంతుడు ప్రతిబింబంగా నిలుస్తారని, హనుమంతుని పూజించేవారు సకల సంతోషాలతో జీవిస్తారని అభిప్రాయపడ్డారు. శ్రీరామ రక్షకుడిగా, లంక యుద్ధంలో తమ పరాక్రమాన్ని ప్రదర్శించి తన భక్తిని తన భక్తిని, బలాన్ని యావత్ విశ్వానికి తెలియజేసిన ఘనుడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ధర్మం ఉన్నంతవరకు భక్తులకు రక్షణగా శ్రీ హనుమంతుడు నిలుస్తారని మన హిందూ ధర్మం చెబుతుందని, భజరంగబలి సేవలో తరిస్తే మనకు మంచి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అయోధ్యపూర్ తండాలో నూతన దేవాలయం నిర్మాణంతోపాటు శ్రీ హనుమంతుని విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, నాయకులు రెడ్డి నర్సింలు, దర్గా రామచంద్రయ్య, పెంటనోళ్ళ యాదగిరి, గోపాల్ నాయక్, శేఖర్, రవి,సత్యం తదితరులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంలో "సంజీవని ప్రాజెక్టు" దేశానికే ఓ దిక్సూచి

**2026 ఏప్రిల్ 1 నుంచి యూనివర్సల్ హెల్త్ పాలసీ అమల్లోకి వచ్చేలా కార్యాచరణ**
**పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలతో ప్రజలకు ప్రయోజనం**
**త్వరగా అందుబాటులోకి తేవాలి**
**వైద్య కళాశాలలు పూర్తయితే గ్రామీణ ప్రాంతాలకూ ఆధునిక వైద్యం**
**వైద్యారోగ్యశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం**



అమరావతి, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి , నేటి శుభోదయ , ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్ ) ::: మెడికల్ కాలేజీలను పీపీపీ పద్దతిన చేపడుతున్నా పర్యవేక్షణ, అజమాయిషీ మాత్రం ప్రభుత్వం చేపడుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పేదలకు ఉచితంగా మెరుగైన సేవలు అందించేందుకు మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపడుతున్నట్టు వెల్లడించారు. వైద్యారోగ్య శాఖపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఈ సమీక్షలో భాగంగా మెడికల్ కాలేజీల నిర్మాణం, కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్శల్ హెల్త్ స్కీంపై అధికారులతో సమీక్షించారు. పీపీపీ కింద తొలి విడతలో చేపట్టనున్న ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల మెడికల్ కాలేజీల నిర్మాణ ప్రక్రియ ముఖ్యమంత్రి ఆరా తీశారు. ప్రస్తుతం టెండర్ ప్రక్రియలో భాగంగా నాలుగు దశలు దాటామని వచ్చే నెలాఖరు నాటికి టెండర్ ప్రక్రియను పూర్తి చేస్తామని అధికారులు వెల్లడించారు. మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి వచ్చేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పీపీపీ విధానంలో చేపడుతున్న వైద్య కళాశాలల ద్వారా నగరాలు, పట్టణ ప్రాంతాల్లో మాత్రమే అందే ఆధునిక వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రాంతాలకూ అందుతాయని సీఎం అన్నారు. ప్రజలకు, విద్యార్ధులకు అంతిమంగా మొత్తం సమాజానికి ఈ మెడికల్ కాలేజీలతో ప్రయోజనం కలుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ "ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న ఒక్కో మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం 50 ఎకరాలు కేటాయించాం. ఈ 50 ఎకరాల్లో 25 ఎకరాలు మెడికల్ కాలేజీ, ఆస్పత్రి నిర్మాణం చేపట్టాలి. మిగిలిన 25 ఎకరాల్లో నర్సింగ్, పారామెడికల్, డెంటల్ లాంటి ఆయుర్వేద, వెల్ నెస్ సెంటర్, యోగా కేంద్రాలు కూడా ఏర్పాటు చేసి ఇంటిగ్రేట్ చేయాలి. ఆస్పత్రుల్లో 70 శాతం మేర పడకలు పేదలకు ఉచితంగా కేటాయిస్తున్నాం. అలాగే వైద్య సేవలు కూడా ఉచితంగానే ఉన్నాయి. దేశవ్యాప్తంగా వివిధ మోడళ్లల్లో నిర్వహిస్తున్న ఆస్పత్రులు ఉన్నాయి. వాటిని ఆధ్యయనం చేయండి. రోగుల మెరుగైన, నాణ్యమైన సేవలు సులభంగా అందాలి. ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం ఈ వైద్య కళాశాలలు పనిచేసేలా చూడాలి. బెస్ట్ ప్రాక్టీసెస్ చేస్తున్న ఆస్పత్రులకు రేటింగ్ ఇవ్వాలి. నీతి ఆయోగ్ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగానే ప్రమాణాలు, నిబంధనలు ఉండాలి". అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### దేశానికే దిక్సూచి సంజీవని ప్రాజెక్టు

కుప్పంలో పైలట్ గా అమలు చేస్తున్న డిజినెర్వ్ సెంటర్ సంజీవని ప్రాజెక్టు రాష్ట్రానికి ఓ గేమ్ చేంజర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైద్యారోగ్య రంగంలో దేశం మొత్తానికి ఓ దిక్సూచిగా ఈ ప్రాజెక్టు నిలిచే అవకాశం ఉంటుందని అన్నారు. డిజిటల్ హెల్త్ రికార్డులను ద్వారా ప్రజారోగ్యాన్ని పర్యవేక్షిస్తామని అన్నారు. ప్రస్తుతం కుప్పంలో పైలట్ గా చేస్తున్న సంజీవని ద్వారా 3.38 లక్షల మందికి సంబంధించిన ఆరోగ్య వివరాలను సేకరించాలని సూచించారు. కుప్పంలో రిజిస్టర్ అయిన ప్రజలకు పరీక్షలు నిర్వహించి వ్యాధుల ప్రొఫైల్స్ ను సిద్ధం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా కుప్పంలో ప్రజల ఆరోగ్య పరిస్థితి డిజిట్ హెల్త్ రికార్డులు సిద్ధం చేశామని తెలిపారు. 49 వేల మంది రోగులకు సంబంధించిన డేటాను సేకరించామని అధికారులు తెలిపారు. బ్లడ్ ప్రొఫైల్, అనీమియా, కార్డియాక్ ప్రొఫైల్, కిడ్నీ ప్రొఫైల్, లివర్ ప్రొఫైల్, డయాబెటీస్ లాంటి వాటిని గుర్తించి డేటా రూపొందించామని వివరించారు. 2026 జనవరి 1 తేదీ నుంచి చిత్తూరు జిల్లా మొత్తానికి ఈ సంజీవని ప్రాజెక్టును ప్రారంభించనున్నట్టు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రానికి కూడా ఈ ప్రాజెక్టును విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. సంజీవిని ప్రాజెక్టు సమర్థంగా అమలుచేస్తే వైద్యారోగ్యంలో ప్రభుత్వం చేసే వ్యయం గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందని అన్నారు. టాటా- బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి పనిచేస్తున్న ఈ ప్రాజెక్టు దేశానికే ఆదర్శం కావాలని సీఎం ఆకాంక్షించారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రత్యేకంగా నేచరోపతి ఆస్పత్రితో పాటు యోగా కోసం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### ప్రజారోగ్యంలో ప్రివెంటివ్, క్యురేటివ్ విధానం

రాష్ట్రప్రభుత్వం అమలు చేయనున్న యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్సు విధానాన్ని 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తేవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం 12 లక్షల క్లెయిమ్ లు ఆస్పత్రుల నుంచి ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టుకు వస్తున్నాయని తద్వారా ఒక నెలకు రూ.330 కోట్ల వ్యయం చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో .. ఏ వ్యాధికి ఎంత వ్యయం చేస్తున్నామో విశ్లేషించాలని సిఎం సూచించారు. ప్రత్యేకించి ప్రజారోగ్యంలో ప్రివెంటివ్ , క్యురేటివ్ విధానం ద్వారా వైద్యారోగ్య రంగంపై ప్రభుత్వం చేస్తున్న వ్యయంతో పాటు ప్రజల వ్యక్తిగత వ్యయం కూడా తగ్గేలా చూడాలని స్పష్టం చేశారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా సేకరించిన డేటాను విశ్లేషించేందుకు ఓ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ముఖ్యమంత్రి వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.

# సత్యసాయి సేవలు చిరస్మరణీయం : రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు

- **పుట్టపర్తిలో సత్యసాయి శత జయంతి వేడుకలు**
- **ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**
- **మానవ సేవే మాధవ సేవ అని బాబా చాటారన్న ముర్ము**
- **బాబా బోధనలు ప్రపంచ శాంతికి దోహదపడతాయన్న సీఎం చంద్రబాబు**
- **మానవ సేవలో సత్యసాయి ట్రస్ట్ ఆదర్శనీయమన్న నేతలు**
- **ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ కార్యక్రమం ప్రారంభం**



పుట్టపర్తి, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: శ్రీ సత్యసాయి బాబా నిరంతరం బోధించిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ వంటి మార్గాలు అనుసరణీయమని, లోక కల్యాణం కోసమే ఆయన పాటుపడ్డారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుతో కలిసి ఆమె సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అంతకుముందు విమానాశ్రయంలో రాష్ట్రపతికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు.

### లోక కళ్యాణమే సత్యసాయి లక్ష్యం : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ఈ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ "సత్యసాయి జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా భాగ్యం. 'మానవ సేవే మాధవ సేవ' అని నమ్మిన మహానుభావుల్లో ఆయన అగ్రగణ్యులు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ జాతి నిర్మాణం కోసం విశేష కృషి చేస్తోంది. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశం కోసం పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. 1969 నుంచే మహిళా సంక్షేమానికి బాబా ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు.

### బాబా బోధనలు ప్రపంచ శాంతికి మార్గం : సీఎం చంద్రబాబు

సీఎం చంద్రబాబు మాట్లాడుతూ "'లవ్ ఆల్ సర్వ్ ఆల్' అనేదే బాబా సిద్ధాంతమని, ఆయన ప్రవచించిన పంచ సూత్రాలు పాటిస్తే ప్రపంచం శాంతితో వర్ధిల్లుతుందని అన్నారు. "సత్యసాయి బాబాతో నాకు మంచి అనుబంధం ఉంది. తాగునీటి ప్రాజెక్టుల కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టడానికైనా ఆయన సిద్ధపడ్డారు. ఆయన స్ఫూర్తితో భక్తులు పెద్ద ఎత్తున విరాళాలిచ్చి ఆ ప్రాజెక్టులను పూర్తి చేశారు" అని గుర్తుచేసుకున్నారు. సత్యసాయి ట్రస్ట్ 140 దేశాల్లో 2 వేలకు పైగా శాఖలతో, 7.50 లక్షల మంది వాలంటీర్లతో సేవలందించడం అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం'ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ , పెన్షనర్ల పెండింగ్ బిల్లులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ తక్షణమే విడుదల చేయాలని ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో 30 గంటల పాటు నిరాహార దీక్ష

**పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: పిఆర్టియు ఖమ్మం నగర శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం నగర సర్వసభ్య సమావేశం ఖమ్మంలో నిర్వహించారు . ఈ సమావేశానికి ఖమ్మం నగరంలోని వివిధ పాఠశాలల నుండి సభ్యులు హాజరు కాగా ముందుగా ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి ఏ. శాంతా రెడ్డి గత సర్వసభ్య సమావేశం నుండి ఈ సమావేశం వరకు సంఘ కార్యకలాపాలపై నివేదికను ప్రవేశపెట్టగా చర్చ అనంతరం ఆమోదించడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత సంవత్సర కాలం నుండి ఉపాధ్యాయులు వందలాదిమంది ఉద్యోగ విరమణ పొందారని , రిటైర్డ్ అయ్యి సంవత్సరం గడిచినా కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఏవి కూడా చెల్లించకపోవడం శోచనీయమని ఉపాధ్యాయులు దాచుకున్న జిపిఎఫ్ (జిపిఎఫ్ ) టీఎస్ జి ఎల్ (టిఎస్ జిఎల్ ) డబ్బులు , మెడికల్ బిల్లులు సైతం నెలలు గడిచినా కూడా విడుదల చేయకపోవడంతో ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . పిఆర్టియు ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి రాష్ట్ర నాయకత్వంలో ప్రభుత్వానికి పదే పదే ప్రాతినిధ్యం చేయగా నెలకు రూ 700 కోట్లు చొప్పున పెండింగ్ బిల్లులు విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ దిశగా ఎటువంటి ప్రయత్నాలు కూడా చేయకపోవడం దురదృష్టకరమని తక్షణమే పెండింగ్ బిల్లులు రిటైర్మెంట్ బెనిఫిట్ లు చెల్లించాలని కోరుతూ ఈ నెల 27 ఉదయం నుండి 28 సాయంత్రం వరకు 30 గంటల పాటు నిరాహారదీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు . ఈ సర్వసభ్య సమావేశంలో పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే వెంకట నరసయ్య , మాజీ జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జి విజయ అమృత కుమార్ , రాష్ట్ర



బాధ్యులు రజబ్ అలీ , డి.సత్యనారాయణ , చావా పద్మావతి , తాళ్ళూరి చంద్ర శేఖర్ , సాధు లక్ష్మణ రాయ్ , అవధానుల శ్రీలత , ముమ్వ ప్రసాద్ , క్రిష్ణ కుమారి , షఫీ , స్నేహ లత , మేరీ జీవన్ జ్యోతి , మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు పూసులూరి శ్రీనివాస్ , ఏ శాంతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## బుల్కాపూర్ నాలాను పరిరక్షించండి అని బిఆర్ ఎస్ భారీ ర్యాలీ:అందే లక్ష్మణరావు





రాజేంద్ర నగర్,నవంబర్ 22(నేటిశుభోదయ): శతాబ్దానికి పైగా చరిత్ర కలిగిన బుల్కాపూర్ నాలా రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలం జన్వాడ,గోపాలపురం,మణికొండ ప్రాంతం వరకూ 22 కిలోమీటర్ల విస్తీర్ణం కలిగి మూసీ నదికి అనుసంధానించ బడినదని స్థానిక వయోజనులు తెలుపడం జరిగిందన్నారు. 22 కిలోమీటర్ల మేర అధికారులు చేసిన సర్వే ప్రకారం ముఖ్యమైన నాలా చాలా చోట్ల కబ్జాకు గురైనదన్నారు.మణికొండ ప్రాంతంలో అధికారుల అశ్రద్ధ కారణంగా నాలా పరివాహక ప్రాంతన్నీ కబ్జా చేస్తు హైరేంజీ అపార్ట్మెంట్లు కడుతున్నను,నాలను పూడ్చి వ్యాపార సముదాయాలను ఏర్పాటు గావిస్తున్న బడా బాబులను కట్టడి చేసే నాధుడు కరువైనారని,పైపెచ్చు విషయం తెలిసినను సంబంధిత రెవెన్యూ,మునిసిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండడం విచిత్రమని ప్రజలు వాపోతున్నారు.గతంలో ప్రకృతి వైపరీత్యాల వలన కురిసిన వర్షపాతం వలన కామారెడ్డిలో జరిగిన సంఘటన రాబోయే కాలంలో మణికొండలో పునరావృతం జరిగితే అట్టి తీవ్ర పరిస్థితిలో మెట్ట ప్రాంతం నుండి వచ్చే నీటి ప్రవాహానికి డ్రైనేజ్ మురుగు నీరు తోడై ఇప్పటికే పరిసర ప్రాంతాలు ఖబ్జాలకు గురి అయిన పందెం వాగు సరిపోక లోతట్టు ప్రాంతాలు అయిన పంచవటి కాలనీ మొదలుకొని మణికొండ పాత ఊరు,సెక్రెటరీయేట్ కాలనీ,అల్కాపూర్,నెక్నంపూర్ తది తర ప్రాంతాలు నీట మునిగి పోయే ప్రమాదం పొంచి వున్నదని,ఘోరమైన పరిస్థితి రాక ముందే ప్రజల మేలుకోరి బుల్కాపూర్ నాలా పరివాహక ప్రాంతంలోన్నీ మొత్తం కబ్జాలను తొలగించి అందుకు తగ్గ ప్రణాళిక మొదలు పెట్టాలని డిమాండ్ చేస్తు బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ స్థానిక నాయకులు శనివారం ప్రజలను చైతన్య పరచాలనే సదుద్దేశంతో బుల్కాపూర్ నాలా పరిసర ప్రాంతాలలో ప్రదర్శన చేయడం జరిగినదనీ బి.ఆర్.ఎస్ పార్టీ స్థానిక పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియ పరచారు.కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,ఉపేంద్రనాథ్ రెడ్డి,అందే లక్ష్మణ్ రావు,యాలాల కిరణ్,భాను చందర్,మహమ్మద్ ఆరిఫ్,సుమనళిని,బొద్దు శ్రీధర్,బిందు,రేఖ,సముద్రాల రమేష్,షకీలా రెడ్డి,శేఖర్ తది తరులు పాల్గొన్నారు.



# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

## టీఎస్ యుటిఎఫ్ మంచాల మండల అధ్యక్షుడు డాక్టర్ ఎండి అజ్మత్ ఖాన్ .



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి నవంబర్ 22:: మంచాల మండల కేంద్రంలోని టీఎస్ యుటిఎఫ్ మంచాల మండలం అధ్యక్షుడు అజ్మత్ ఖాన్ మాట్లాడుతూ. టెట్ మినహాయింపు కుదరని పక్షంలో వేసవి సెలవు లలో ప్రత్యేక టెట్ పరీక్షలు నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఆ మేరకు సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయుల వారీగా సిలబస్ మార్చి పరీక్షలు నిర్వహించాలని అన్నారు టెట్ పరీక్ష సిలబస్ అశాస్త్రీయంగా ఉన్నదని బోధించే సబ్జెక్టుకు సంబంధంలేని విషయాలపై పరీక్ష పెట్టడం సరికాదని అన్నారు.ఉపాధ్యాయుఅర్హత పరీక్ష సిలబస్ లో మార్పులు తీసుకో రావడానికి విద్యా శాఖ కసరత్తు చేయడం సంతోష కరమని అయన చెప్పారు.టెట్ సిలబస్ పై లోతైన పరిశీలన జరపెందుకు సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ తో కూడిన ప్రత్యేక సిలబస్ రివ్యూ కమిటీ వేయడం ఎంతో బాగుందని ఆయన అన్నారు.ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి తుల్జా రామ్, ఉపాధ్యక్షులు మండల యాదయ్య, శ్యామల, కోశాధికారి ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు మరియు ఎల్.ఓ.సిల పంపిణీ

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయంలో చెక్కులను స్వీకరించిన లబ్ధిదారులు

## 10,39,000 విలువగల ఎల్ఓసి మరియు సియంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 22 : ఉమ్మడి మహబూబ్ నగర్ లో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి సిఫారసు ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ మరియు ఎల్ఓసి చెక్కుల పంపిణి. కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన అమరచింత టెండుల్కర్ రెడ్డికి 2లక్షలు మరియు కడ్తాల్ మండలం రావిచెడ్ గ్రామానికి చెందిన అంబోజి పద్మమ్మ కు 3లక్షల ఎల్ఓసిలను మరియు షాద్ నగర్ వివేకనంద కాలనీకి చెందిన మంగలి యాదమ్మ,నెహ్రూ కాలనీకి చెందిన దివ్య మరియు ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామానికి చెందిన పోలమోని రమేష్ ,గౌనికాడి స్వరూప మరియు దొడ్డి గడ్డ తండా కు చెందిన నేనావత్ హన్యా,చౌదర్ గూడ మండలం లచ్చంపేట గ్రామానికి చెందిన కావాలి నందిని,కొత్తూరు మండలానికి చెందిన కుమ్మరి యాదగిరి చారి మరియు కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన రాగాపురం సత్యనారాయణ గౌడ్,రాగాపురం అలివేలమ్మ,దత్తాయపల్లి గ్రామానికి చెందిన తట్టేపల్లి నిఖిల్ తేజ,కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎరుపుల మల్లేష్,ఎక్లాస్ఖాన్ పేట్ గ్రామానికి చెందిన బాయికాని గోపాల్ నందిగామ మండల్ మొదల్ల గుడా గ్రామానికి చెందిన దారా మల్లయ్య,మజీద్ మామిడిపల్లికి చెందిన మహమ్మద్ నిజాముద్దీన్ లకు మంజూరైన మొత్తం 10,39,000/ విలువగల ఎల్ఓసి మరియు సియంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయం షాద్ నగర్ లో లబ్ధిదారులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కాట్న రవీందర్,మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,పాపిరెడ్డి గూడా మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,కొండారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు,జిల్లేడు మాజీ సర్పంచ్ బాబురావు,తొమిది రేకుల మాజీ సర్పంచ్ బాల్ రాజ్ గౌడ్, ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు,మొదల్లగూడ మాజీ సర్పంచ్ ఉమా ప్రవీణ్ రెడ్డి,పాపిరెడ్డిగూడ మాజీ ఎంపిటిసి రాంచందర్,మాజీ సర్పంచ్ హరి నాయక్,మొగిలిగిద్ద మాజీ ఎంపిటిసి రాధ క్రిష్ణ,మాజీ కౌన్సిలర్ పిల్లి శారదా శేఖర్,దతాయి పల్లి నాయకులు యాదయ్య బీఆర్ఎస్ నాయకులు బీమారం రాఘవేందర్ గౌడ్ హనుమంతు,బాలరాజ్,బిలాల్ రమేష్ గౌడ్,అన్వారీ రాజు,లింగం,దినేష్, మధు,శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# నగరంలో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

## మోడిఫైడ్ సైలెన్సర్లను తొలగింపు, జరిమానాలు



ఖమ్మం క్రైం, నేటి శుభోదయ ::: జిల్లా కేంద్రంలో కొందరు ఆకతాయిలు ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మోడిఫై చేసి పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ రోడ్లపై ఫీట్లు చేస్తుండటంతో వారికి చెక్ పెట్టేందుకు ట్రాఫిక్ పోలీసులు శనివారం స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ బెల్లంకొండ సత్యనారాయణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, ఎస్సైలు, ఇతర సిబ్బంది ప్రధాన కుడళ్ల వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. ప్రధానంగా ద్విచక్ర వాహనాలను నిలిపి వాటికి సంబంధించిన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్స్ తనిఖీ చేశారు. కొందరు కంపెనీ ఇచ్చిన సైలెన్సర్ కు బదులు పెద్దపెద్ద శబ్దాలు వచ్చే మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చడంతో వాటిని తొలగించి వారికి జరిమానాలు విధించారు. ఈ డ్రైవ్ లో 20 మోడిఫైడ్ సైలెన్సర్లను తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ.1,000 జరిమానా విధించారమని ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. ఇప్పటికే సుమారు1000 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకు తొలగించడం జరిగిందని తెలిపారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించని వారిపై చట్టమైన చర్యలు తీసుకోవటమే కాకుండా వాహనాలను సీజ్ చేస్తామన్నారు. బైక్ సైలెన్సర్లు తో పిల్లలు, ప్రజలను పెద్ద పెద్ద శబ్దాలు, ఫీట్లు తో భయపెట్టే వారికి జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు.

# కోరుకొండ శ్రీలక్ష్మీ పద్మావతి ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ముగిసిన వార్షిక కళ్యాణ మహోత్సవాలు.

## సోము వెంకన్న బాబు దంపతుల, స్వామి శ్రీనివాసు దంపతుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా శాంతి హోమాలు



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి( ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ దేవుని కోనేరు వద్ద ఉన్న శ్రీ లక్ష్మీ పద్మావతి ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక కళ్యాణ మహోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ఇరగవరపు రఘునాథ ఆచార్యులు సారాజ్యంలో ఆలయం వద్ద శ్రీ సుదర్శన లక్ష్మి నరసింహ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి హోమం నిర్వహించారు. అలాగే స్వామివారికి ప్రత్యేక పూజలు, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిపారు. కాగా హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు సహకారంతో ఆలయం దినదిన పురోభివృద్ధి సాధిస్తుందని స్థానికులు కొనియాడారు.





వార్షిక కల్యాణోత్సవాలకు, అన్నదానానికి రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు రెండు లక్షల రూపాయల విరాళాన్ని అందించినట్లు నిర్వాహకులు పలకంశెట్టి శ్రీనివాస్ తెలియజేశారు. అదేవిధంగా ప్రతినెల స్వామివారి ఆలయంలో నిత్య దూపదీప నైవేద్యాలకు 'కంబాల' ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఆలయ అర్చకులు రఘునాథచార్యులు తెలిపారు. ఉత్సవాలు ఘనంగా ముగిసాయని, శనివారం శాంతి హోమాన్ని విజయవంతంగా నిర్వహించామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, భక్తులు సోము వెంకన్న బాబు దంపతులు, స్వామి శ్రీనివాస్ దంపతులు హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కటకం చలం, కర్రీ గణేష్, సుంకర శ్రీను, గ్రామస్తులు భక్తులు హాజరయ్యారు.

# తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదుగుతుంది

- విద్యతోనే సామాజిక మార్పు సమాజం అభివృద్ధి
- 400 కోట్ల తో అభివృద్ధి పనులకు భూమి పూజ
- దోపిడీదారులను, దళారులను దగ్గరకు రానివ్వం
- 13,500 కోట్లతో రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం
- 21 కోట్లతో ఏడు సబ్ స్టేషన్ లకు వర్చువల్ శంకుస్థాపన
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



వైరా నవంబర్ 22 నేటి శుభోదయ: వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పైసా పైసా పోగు వేసి ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందని,నిరంతరం అభివృద్ధి తమ అడుగు అని ఈ ప్రభుత్వం



ప్రజలకు అంకితం అని దోపిడీదారులను దళారులను దగ్గరకు రానివ్వమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం వైరా నియోజకవర్గంలో రూ 400 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన అనంతరం స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ. 2047 సంవత్సరం కల్లా తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడే స్థాయికి వెళ్లనుంది అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ అనేది ఒక గేమ్ చేంజర్ అని, విద్యతోనే సామాజిక మార్పు జరగడంతో పాటు




సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా వైరా నియోజకవర్గంలో 20 ఎకరాల లో 200 కోట్లతో స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఈ స్కూలులో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు కూడా అందులోని నివాసం ఉండేలా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు లిటరరి యాక్టివిటీస్ పాటు క్రీడల్లో కూడా వారిని ప్రోత్సహిస్తామన్నారు. బహుశా భారత దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి స్కూళ్ల నిర్మాణం చేపట్టలేదని ఇది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గొప్పతనం అన్నారు. వైరా నియోజకవర్గంలో చేపడుతున్న ఈ స్కూలు నిర్మాణం కోసం ఇప్పటికే కలెక్టర్ ఖాతాలో 30 కోట్ల నిధులను జమ చేశామని ప్రతి 15 రోజులకు ఒకసారి నిధులు విడుదల చేస్తామన్నారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన ఆనాటి బిఆర్ఎస్ పాలకులు రెసిడెన్షియల్ స్కూళ్లలో డైట్,కాస్మోటిక్ చార్జీలు విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని సరైన పోషకాహారం కూడా అందలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో పెరిగిన ధరల కనుగుణంగా లెక్కలు కట్టి 40 శాతం డైట్ చార్జీలను పెంచి ప్రతి విద్యార్థికి ఇచ్చామన్నారు. అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలకు సంబంధించి సబ్బు నూనె ఇతర అవసరాల కోసం ఏకంగా 200 శాతం పెంచామన్నారు. డైట్ కాస్మెటిక్ ఛార్జ్ లో పెంచడమే కాకుండా మెనూ ప్రకారం విద్యార్థులకు అందేలా నిష్ణాతులైన వారితో ఆయా పాఠశాలల్లో డిస్ప్లే పెట్టించామన్నారు . ఆయా పాఠశాలల్లో ముఖ్యమంత్రి తో పాటు తాను ఇతర మంత్రులు ఎమ్మెల్యేలు, కలెక్టర్ ఇతర అధికారులంతా విద్యార్థులు తో కలిసి భోజనం చేసేలా, వారి సమస్యలను తెలుసుకునేలా నిర్ణయం



తీసుకున్నామన్నారు . వైరా నియోజకవర్గంలోని ఇంటిగ్రేటెడ్ స్కూల్లో చదివిన విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్రం, దేశం, ప్రపంచానికి దశ దిశా నిర్దేశం చేసే స్థాయికి ఎదుగుతారని ఆశాభావం చేశారు.

### రాష్ట్రంలో కోటి మంది మహిళలకు



### నాణ్యమైన చీరలు

తెలంగాణ రాష్ట్రంలో 1 కోటి 15 లక్షల కుటుంబాలు ఉంటే అందులో కోటి మంది మహిళలకు ఆత్మగౌరవంతో ఉండేలా నాణ్యమైన చీరలను అందించడానికి ఈ శనివారం నుంచి శ్రీకారం చుట్టామన్నారు. ప్రతి ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి చీరలను పంపిణీ చేయనున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో వడ్డీ లేని రుణాలు ఇవ్వకపోవడంతో మహిళలు" ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే కోటి మంది మహిళలకు ప్రత్యేక ప్రతి ఏటా 20 వేల కోట్లను వడ్డీ లేని రుణంగా ఇవ్వడా నిర్ణయించామని ఐదేళ్లలో లక్ష కోట్లు ఇస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని రెండు మూడు రోజుల్లో మరొక దఫా వడ్డీ లేని రుణాలను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని మహిళలకు పెట్రోల్ బంక్ లతోపాటు సోలార్ పవర్లను కూడా అందజేస్తున్నామని ప్రతి మహిళకు రెండు మెగావాట్లు తగ్గకుండా సోలార్ యూనిట్ ఇచ్చి వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేస్తామన్నారు. ఒక స్త్రీ ఆర్థికంగా నిలదొక్కుకుంటే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా నిలబడుతుందని అందుకే, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇస్తు, వారికి సంక్షేమ పథకాలను పెద్ద ఎత్తున ఇస్తున్నామన్నారు. మహిళలు సామాజికంగా తలెత్తుకునే తిరిగే విధంగా ఉండటం కోసం తమ ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుందన్నారు. రాష్ట్రంలో 13,500 కోట్లతో 93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. అందులో భాగంగా వైరా నియోజకవర్గంలో గృహజ్యోతి కింద 52 వేలకు పైగా కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ఇందుకోసం ప్రతి నెల ఉచిత విద్యుత్తును పొందుతున్న వారి తరఫున ప్రభుత్వం 36 కోట్లను విద్యుత్ శాఖకు చెల్లిస్తుంది అన్నారు. దీంతోపాటు రాష్ట్రంలో మహిళలు ఏ ఊరు నుంచి ఏ ఊరికి వెళ్లడానికి అయినా తమ కుటుంబ సభ్యులను కలవడానికి వెళ్లడానికైనా, ఆసుపత్రికి వెళ్లడానికి, ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేలా పథకాన్ని అమలు చేశామని, ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళల తరపున ప్రభుత్వం ఆర్టీసీకి రియంబర్స్మెంట్ చెల్లిస్తుందన్నారు.

### వైరా నియోజకవర్గానికి ఒక్కరోజులోనే 400 కోట్ల నిధులు మంజూరు

వైరా నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్కరోజులోనే 400 కోట్ల నిధులను మంజూరు చేసి అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిందని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ అభివృద్ధి ఆరంభం మాత్రమేనని నిరంతరం కొనసాగుతుందన్నారు. ఈ నియోజకవర్గంలో ఇప్పటికే 100 పడకల ఆసుపత్రికి భూమి పూజ చేశామని ఇప్పటికే రెండు స్లాబులు కూడా పూర్తి అయ్యాయన్నారు. ఈ నియోజకవర్గంలో తనకెంతో అనుబంధం ఉందని, విడదీయరాని బంధం ఉందని ప్రతి ఊరు ప్రతి మనిషి వారి సమస్యలు అన్నీ తనకు తెలుసు అన్నారు. తన రాజకీయ జీవితం కూడా ఈ నియోజకవర్గ నుంచే ప్రారంభమైందని గుర్తు చేశారు. వైరా నియోజకవర్గం ప్రజలకు తాగు సాగునీటి కోసం తాను దీక్ష ధర్నా చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, తొలిసారి కేసు నమోదు కావడంతో పాటు కోర్టు కూడా వెళ్ళింది ఈ నియోజకవర్గ ప్రజల కోసమేనని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వైరా ప్రాజెక్టుకు



సంబంధించి లెఫ్ట్ రైట్ కెనాల్ లైనింగ్ కోసం 42 కోట్లు మంజూరు చేస్తే ఆ తర్వాత వచ్చిన 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఈ పనులను పూర్తి చేయడం కోసం మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం 42 కోట్లను వెచ్చించి పనులు చేపడుతుందన్నారు వైరా నియోజకవర్గంలోని గిరిజన రైతులకు కరెంటు లేక సాగు చేయలేకపోవడంతో 5 వేల బోర్లను వేయించడంతోపాటు కరెంటు కూడా సరఫరా చేయడం జరుగుతుందన్నారు . అదేవిధంగా గిరిజన రైతులకు సోలార్ యూనిట్లను కూడా అందజేస్తామన్నారు.

### భట్టికి ఘన స్వాగతం



వైరా నియోజకవర్గ కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన భట్టికి ఘన స్వాగతం పలికారు. వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వందలాదిమంది కోలాటాలు సాంప్రదాయ నృత్యాలు తో బైక్ ర్యాలీ నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి భారీ ర్యాలీ తో రెసిడెన్షియల్ స్కూలుకు చేరుకున్నారు. ఈ అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు రాష్ట్ర హస్తకళ సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ పమ్మి అశోక్ పొదిలి హరినాథ్ చౌదరి సీతారాములు మిట్టపల్లి నాగి చెరుకూరి కిరణ్ మట్టూరి వెంకటేశ్వరరావు మచ్చ రామారావు వివిధ గురుకుల పాఠశాలల కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధికారులు అనధికారులు తదితరులు పాల్గొన్నారు

# దళిత వాడల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

## కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ

వైరా నవంబర్ 22 నేటి శుభోదయ: వైరా రూరల్ మండలంలోని దళిత వాడల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు డిమాండ్ చేశారు వైరా రూరల్ మండల కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ మండల నాలుగవ మహాసభ ఈనెల 28 తారీఖున శుక్రవారం ప్రజా సంఘాలు కార్యాలయం బోడేపుడి భవనం వైరా కేంద్రంలో జరుగుతున్నది ఈ యొక్క కార్యక్రమం జయప్రదం కావాలని కోరుతూ మండలంలోని దళితవాడల్లో గ్రూపు మీటింగ్ల ద్వారా ప్రచారం నిర్వహిస్తూ వివిధ గ్రామాల్లో ని సిరిపురం పినపాక ఉప్పల మడక లింగన్నపాలెం దాచాపురం గరికపాడు గన్నవరం రెబ్బవరం తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఆ యొక్క గ్రామాల్లో స్థానిక సమస్యల ను ఈ సందర్భంగా గుర్తించటం ప్రధానంగా ఎస్సీ దళితవాడల్లో అర్హత కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాక రేకుల షెడ్లు గుడిసెలలో అత్యంత దయానియా పరిస్థితిలో జీవిస్తున్నారని దళిత వాడల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక నీరు బయటకు వెళ్లలేక నిలువ ఉండి దాని వలన ఈగలు దోమలతో ఇబ్బంది పడుతూ అనేకమంది మలేరియా డెంగు వంటి జ్వరా లు వస్తున్నాయని గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ నీళ్లు చాలా గ్రామాల్లో సరఫరా కాక తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని అంతేకాక దళితులు జీవించి ఉన్నంతకాలం సెంటు భూమిలేని వారిగా బ్రతకటం చనిపోయిన తర్వాత గౌరవప్రదంగా దహన సంస్కారాలు చేయుటకు బొందల గడ్డ స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారని జీవో నెంబర్ 1235 ప్రకారం ప్రతి దళిత వాడకు



రెండు ఎకరాల స్మశాన స్థలాలు కేటాయించాలని ఉన్న జీవోను అమలు చేయాలని తక్షణమే సంబంధిత అధికారులు దళితవాడలోని మౌలిక సౌకర్యాలు కల్పించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాపిట్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు లేని పక్షంలో జరగబోయే మహాసభలో ఈ యొక్క దళితుల సమస్యలను ఎజెండాగా తీసుకొని ఉండగా చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందించుకొని పెద్ద ఎత్తున దళితులను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు జరగబోయే మహాసభకు మండలంలోని దళితులు దళితరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు బాణాల శ్రీనివాసు రావు కెవిపిఎస్ మండల కార్యదర్శి మాగంటి తిరుమలరావు కెవిపిఎస్ మండల అధ్యక్షులు కారుమంచి జయరాజు తుమ్మల జాన్ పాపయ్య ముత్తమాల విజయరాజు ముత్తమాల బాబు బూర్గుల నాగభూషణం,గరిడేపల్లివెంకయ్య,బూర్గునాగయ్య పాల్గొన్నారు

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## 300 వార్డులకు రిజర్వేషన్ల ఖరారు

### లాటరీ పద్ధతిలో అఖిలపక్షం నాయకుల సమక్షంలో ఎంపిక



నేలకొండపల్లి, నేటి శుభోదయ : మండలం లోని 32 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 300 వార్డుల ను రిజర్వేషన్లను శనివారం అధికారులు ఖరారు చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో అఖిలపక్షం నాయకుల సమక్షంలో వార్డుల రిజర్వేషన్ లను లాటరీ పద్ధతిలో ఖరారు చేశారు. ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ ల పర్యవేక్షణలో మొత్తం 300 వార్డులకు గాను 36 ఎస్టీ, 64 ఎస్సీ, 54 బీసీ, 148 జనరల్ అభ్యర్థులకు ఖరారు చేశారు. వీటిలో 126 వార్డులను మహిళలకు రిజర్వ్ చేశారు. మండలం లోని 12 గ్రామ పంచాయతీలలో 7 వార్డులలో టై ద్వారా ఎంపిక చేశారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ చేపట్టారు. ఎస్సీ, ఎస్టీ లకు గతంలో 'కేటాయించిన స్థానాలు యధాతదాంగా ఉన్నాయి. రిజర్వేషన్ లను అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఏకగ్రీవంగా అమోదించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు వున్నం బ్రహ్మయ్య, కోటి సైదారెడ్డి, వంగవీటి నాగేశ్వరరావు, వెంకన్న, బొడ్డు బొందయ్య, కెవి రెడ్డి, పాగర్తి సుధాకర్, పసుమర్తి శ్రీనివాస్, కడియాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం కార్మికుల పట్ల శాపంగా మారింది

### నూతన నాలుగు లేబర్ కొడ్లను రద్దు చేయాలి

### సిఐటియు మండల కన్వీనర్ బీసా సాయి బాబా




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 22 : బిజెపి ప్రభుత్వం కార్మికుల పట్ల శాపంగా మారిందిని సిఐటియు మండల కన్వీనర్ బీసా సాయి బాబా అన్నారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొత్తూరులో ఐ ఓ సీఎల్ కార్మికులతో కలసి బిసా సాయి బాబా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ బిసా సాయిబాబు మాట్లాడుతూ..కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల పట్ల శాపంగా మారిందని కార్మికులను ఓటుబ్యాంక్ వరకే పరిమితం చేస్తుందని అసలు కార్మికులు అంటేనే చిన్నా చూపు చూస్తుందని కనిసవేతనాలు కూడా అమలు చేయని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. అందుకు నిదర్శనం 45 కార్మికచట్టాలను 4 కోడ్లుగా మార్చటం వెనుకాల కార్పొరేట్ శక్తులను మరింత ధనవంతులుగా చేయడమే అని వారు మండిపడ్డారు.ఇకనైనా నాలుగు లేబర్ కొడ్లను వెంటనే రద్దు చేయాలని లేనిపక్షంలో రాబోయే కాలంలో దశల వారీగా పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కార్మికులు ఎం శ్రీనివాస్,బి ప్రహలాద్,డి శేఖర్,సోమ్లా నాయక్, భాస్కర్ రెడ్డి,బి కుమార్,నిరంజన్,అక్బర్,బాబు రామి,నందిగామ మండల కన్వీనర్ కొంగరి నరసింహులు,తదితరులు పాల్గొన్నారు.

## పౌరుషాలకు వీర తిలకందిద్దిన కోడిపోరు..!

### రక్తికట్టిన చిట్టిమల్లు, సివంగి పోరాటం..!

### నాలుగొవ రోజు ఉత్సవాల్లో ఎంపీ లావు, జూలకంటి, కొమ్మాలపాటి



మాచర్ల ఆర్ సి ఇన్చార్జి నవంబర్ 22 :(నేటి శుభోదయ): పల్నాటి పౌరుషాలకు కోడిపోరు వీర తిలకందిద్దిన వేళా.. చిట్టిమల్లు, సివండి డేగ లు పోరు సలిపాయి. శనివారం వీరుల మహోత్సవం నాలుగొవ రోజును పురస్కరించుకుని కోడిపోరు ఘట్టంలో ముఖ్య అతిథిలుగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు, టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ లు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఉత్సవాలకు విచ్చేసిన ముఖ్య అతిథులకు స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సాదరంగా ఆహ్వానం పలికారు. టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి సారథ్యంలో కూటమి పార్టీ శ్రేణులు గజమాలతో స్వాగతం పలికి.., భారీ ద్విచక్రవాహనాలతో ర్యాలీ తీశారు. జయజయ ధ్వానాలు, డీజే మోతలు నడుమ పురవీధుల్లో సాగిన ర్యాలీ వీరుల దేవాలయం వరకు సాగింది. అనంతరం ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథులను ఆలయంలోకి తొడ్కొనిపోయి కొణతాలను చూపి.., అలనాటి యుద్ధ ఘట్టాలను వివరించారు. ఆ తరువాత ఆలయం వెలుపల భాగంలో ఏర్పాటు చేసిన కోడిపోరు ఉత్సవంలో పాల్గొన్నారు.







బరిలో మాచర్ల రాజ్యం తరుపున పల్నాటి బ్రహ్మనాయుడు వేషధారణలో పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ,ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి, కొమ్మాలపాటిలు చిట్టిమల్లు కోడితో పోరుకు సిద్ధపడగా.., గురజాల రాజ్యం తరుపున నాగమ్మ వేషధారిణిగా ఆచారవంతునితో కలిసి సినీ నిర్మాత బండ్ల గణేష్, డాక్టర్ ఉన్నం మల్లికార్జునరావు, యాగంటి మల్లికార్జునరావు లు సివంగి డేగతో పోరుకు దిగారు. వీర విద్యావస్తులు వీర గాథలు ఆలపిస్తుండగా.., సాంప్రదాయ కోడిపోరు ఆద్యంతం అలనాటి ప్రాచీన వైభవం స్పృశించింది. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అఖీల పెళ్లికి కాంగ్రెస్ నాయకుల చేయూత

### రూ.10,000 విలువైన నిత్యావసరాల అందజేత



కేశంపేట ప్రతినిధి (నేటి శు భోదయ): కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన కీ.శే. పొలమెని శేఖర్-చెన్నమ్మ దంపతుల కుమార్తె అఖీల వివాహం ఆదివారం జరుగుతుండగా, కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందన్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీసీ కరుణాకర్ రెడ్డి స్వచ్ఛంద సేవ భావంతో ముందుకు వచ్చారు.అఖీల కుటుంబానికి రూ.10,000 విలువైన నిత్యావసర సరుకులను అందించారు.ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఇలాంటి సహాయం చేయడం ఆనందదాయకమని తెలిపారు. కార్యక్రమంలో మండల ఓబీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుత్తి శేఖర్, గుత్తి చంద్రయ్య, చిట్టి రెడ్డి రాంరెడ్డి, కల్వకోలు నిరంజన్, శంభుల శేఖర్, ఆలూరు నరసింహారెడ్డి, కందన శివయ్య, లాలమోని పాండు, లక్ష్మయ్య, పొలమెని అంజయ్య, సత్తయ్య, చెన్నయ్య, భాషమెని సాయన్న, రొయ్యల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవే మాధవసేవ నరుని సేవే నారాయణ సేవ

### మనిషిని ప్రేమించు ఆ గుణమే పరమాత్మ స్వరూపం ప్రేమించు.... ప్రేమను పంచు ఇదే పుట్టపర్తి సాయి తత్వం నేడే సత్యసాయిబాబా జయంతి వేద పాఠశాల లో భజన కార్యక్రమం కేక్ కటింగ్



వైరా నవంబర్ 22 నేటి శుభోదయ: వైరా లోని వేద సమితి వేద పాఠశాలలో సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా బాబా వారి జయంతి రోజున ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీ వాసవి నటరాజ భక్త బృందం నూకల అన్నపూర్ణవారిచే భజన కార్యక్రమం అనంతరం కేక్ కటింగ్ తీర్థ ప్రసాద వినియోగం అల్పాహారం ఉంటుందని ఈ భజన కార్యక్రమంలో వేద సమితి వేద పాఠశాల సత్య సాయి బాబా భక్తులు పాల్గొనవలసిందిగా వేద సమితి వేద పాఠశాలనిర్వాహకులు తెలిపారు మానవుడు చేసే ప్రతీ పనికి ప్రతిఫలం ఆశిస్తాడు. అయితే ఫలాపేక్షతో చేసే కర్మలు బంధానికి కారణమవుతాయి. బంధవిముక్తి కలగాలంటే కర్మలు ఫలాపేక్ష రహితంగాచేయాలి.స్వార్థరహితంగా, ప్రేమపూర్వకంగా సేవ చేయాలి. ఏవిధంగా సేవచేసినా మనకు మనమే సేవచేసుకుంటున్న ఎరుక ఉండాలి అంటారు భగవాన్ సత్యసాయి బాబా.వేదభూమి భారతదేశం. ఈ నేలపై ఎంతోమంది మహానుభావులు జన్మించారు. ప్రపంచానికి వెలుగిచ్చి దారిచూపారు. వారిలో నభూతో నభవిష్యతి అనిపించే ఓ తేజోమూర్తి, దివ్యస్ఫూర్తి, భగవాన్ సత్యసాయిబాబా. ఆధ్యాత్మిక వైభవంలో భారతీయత మహోన్నతమైనదని, ఈ నేల దివ్యప్రేమకు నిలయమని నిరూపించిన మహనీయుడు సత్యసాయి. వారి జయంతి సందర్భంగా వారి పలుకులను స్మరించుకోవడం అందరి మహద్భాగ్యం. కనిపించే ప్రపంచాన్ని కేవలం ప్రపంచంగానే చూసేవారిది సామాన్యపు సాధన. ప్రపంచాన్ని పరమాత్మ దృష్టితో గుర్తించటమనేది విశేషమైన వివేక సాధన. జగత్తు అంతా పరమాత్మ స్వరూపమనే విశ్వసించాలి. భారతీయుల దృష్టిలో పరమాత్మ కానిది ఏ ఒక్కటీ లేదు. ఈ పవిత్ర సత్యాన్ని గుర్తించలేని అజ్ఞానులు భారతీయులు చెట్లను, పుట్టలను, గుట్టలను, గోవులను, పాములను, పక్షులను పూజిస్తారని అవహేళన చేస్తారు. కానీ ఇది మనం పాటిస్తున్న సాంఘిక న్యాయంగా భావించాలి.బంగారు" అనే ప్రేమతో పిలిచే పుట పర్తి సాయి పిలుపు అందరినీ ఆకర్షించేది. బాబాకు దగ్గర చేసేది. ఎదుటివా రిలో ప్రేమను నింపేది ఆ బంగారు అన్న పదమే." నీవు ఇతరులకు సాయం చేసే గుణంతో జీవించు. ఒకవేళ నీకు ఆపదలు వస్తే భగవంతుడు వేయి చేతులతోనిన్ను కాపాడుతాడు " అని సాయి బోధన సాగేది. మానవసేవే మాధవ సేవ, నరుని సేవే నారా యణుని సేవ ఇలా అనేవారంతా సత్యసాయి భక్తులే. పరమాత్మనే సాయి రూపం లో అవ తరించారని సత్యసాయి భక్తులంతా నమ్ము తారు. భగవంతుడు ప్రేమ స్వరూపుడు. సత్య సాయి ప్రేమరూపుడు. ఆయన ఏ ఉపన్యాసం ఇచ్చినా, ఏ గీతం ఆలపించినా అది ప్రేమరూ పాన్నే సంతరించుకొనేది. ప్రకృతిని, మనిషిని ప్రేమించు. ఆ ప్రేమించేగుణమే పరమాత్మ స్వరూపమని సాయి అనేవారు. "నా జీవి తమే నా సందేశం "అని సేవాధర్మాన్ని ఆయన పాటించిచూపారు. ఆధ్యాత్మిక ప్రబోధం అంటే అది సమాజ సేవ అన్న మానవతామూర్తి కరుణరస స్వరూ పుడు భగవాన్ సత్యసాయి బాబా. కరువుతో అలమటిస్తున్న రాయలసీమ గ్రామాలకు త్రాగునీరు అందించిన అపర భగీరథునిగా ఆ రాయలసీమ వాసులు సాయిబాబాను కొనియాడుతారు. సహాయం చేసే గుణమే దైవగుణంగా భాసిస్తుందని చెప్పేవారు. ఆయన స్వయంగా చేసి చూపేవారు. సత్యం, ప్రేమ, శాంతి, అహింస అనే ధర్మసూత్రాలను ప్రతిమానవుని అంతరంగలో విల్లివిరియా లని బోధించేవారు. సాక్షాత్తు శివస్వరూపమే సత్యసాయిగా అవతరించారని సాయి భక్త గణం చెప్తారు. మంగళస్వరూపుడు శివుడు.ప్రేమ స్వరూపుడు సత్యసాయి బాబా. ప్రేమతో శివరూపమే సత్యసాయిగా, భగవాన్ గా కీర్తిగాంచాడు. ప్రేమతో మాట్లాడు. ప్రేమగా ఆలోచించు. ఫలితం అను కూలంగా ఉంటుందనేవారు. ప్రేమ తత్వాన్ని పెంచుకుని అందరికోసం సహజీవన మార్గంలో ప్రయాణించడానికి తగిన విధంగా విద్యార్థులే కాకుండా ప్రతి ఒక్కరూ మానసిక చైతన్యాన్ని అలవర్చుకోవా లని సాయిబాబా ఉద్బోధించేవారు. అందరి పట్ల ప్రేమభావాన్ని కలిగి ఉండటాన్ని మించిన ఉత్తమ గుణం మరొకటి లేదనే వారు. అందరితో ప్రేమతో మసిలితే చాలు అపుడు హింసకు తావేవుండదు అని ఆయన భావించేవారు. అదే అందరినీ భావించమని చెప్పేవారు. యువత సేవాభావాన్ని, విశాల దృక్పథాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. సాయిపు ట్టపర్తిలో నివసించడం వల్ల పుటపర్తిసాయిగా పేరుగాంచారు. ప్రేమను విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు పుటపర్తిలో ఈశ్వరమ్మ పెద్ద వెంకప్పరాజు అనే దంపతులకు 1926 నవం బరు 23న సత్యనారాయణ రాజుగాజన్మిం చారు. బుక్కపట్నం, ఉరనకొండలో ప్రాథమిక విద్యను పూర్తిచేశారు. ఆ కాలంలోనే అంటే విద్యార్థి దశలోనే ఎన్నో మహిమలను తన తోటివారికి చూపించి వారిని ఆశ్చర్యానం దాలకు లోను చేసేవారు. 14 ఏళ్లప్రాయం నుంచే తాను శిరిడీ సాయి బాబా అవతార మని చెప్పేవారు. 1958లో "సనాతన సారథి" అనే అధికారిక మాస పత్రికను సాయి ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికీ 166దేశాల్లో 10,000 సాయి సేవా కేంద్రాలు న్నాయి. బాబాను అనుసరించేవారి సంఖ్య ఇంత అని చెప్పడం చాలా కష్టం. మతసామ రస్యం, సకల ప్రాణుల పట్ల ప్రేమ, అహింస అనేవి మాత్రమే వీరి





తత్వాలుగా మనకు కన బడుతాయి.ప్రశాంతినిలయంలో బాబా చేసిన ఉపదేశాలు నవతరానికి మార్గదర్శకాలు. మాతృమూ ర్తులే సమాజాన్ని తీర్చిదిద్దుతా రని స్త్రీలను గౌరవించడం అందరి కర్తవ్యమని ఆయన బోధించారు. ఇంద్రియ నిగ్రహం అందరికీ ఉండాలని దానికోసం ధ్యానం చేయమని చెప్పేవారు. ధ్యానంతో ఏ పని నైనా సులువుగా సాధించవచ్చు అని చెప్పేవారు. ఈరోజు ఏ పనినైనా ప్రేమతో మొదలు పెట్టు. ఇతరుల కోసం ప్రేమగా సమయం వెచ్చించు, రోజంతా నీలో ప్రేమను నింపుకో ప్రేమ తోనే రోజును గడుపు- ఇలా ప్రతిరోజు చేసావంటే నీవే పర మాత్మ స్వరూపుడివి అవుతావు అనేవారుబాబా. సంతృప్తిగా జీవించండి. మీలో ఉన్న దైవాన్ని గుర్తించండి. మీరే దైవ స్వరూపు లుగా ప్రేమతత్వాన్ని పెంపొందించుకోండి మీకు ప్రతివారిలో భగవంతుని స్వరూపం కనిపిస్తుందిఅన్న సాయి మాటలు ప్రతివారు నిత్యస్మరించుకోవాల్సిందే. బాబా విద్య, వైద్యాలకు సంబంధించిన సేవాసంస్థలన్నెంటినో ప్రారంభించారు. అవి నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. బాబా చూపిన బాటలో నడవడమే మనం ఆయన కిచ్చే నిజమైన నివాళి.

# బంగారు భవిష్యత్తుకు..సెల్ ఫోన్ సంకెళ్లు

### గంటల తరబడి సోషల్ మీడియాకి అంకితమవుతున్న చిన్నారుల భవిష్యత్తు.

### కాలాన్ని వృధా చేస్తున్న లక్ష్యాన్ని మర్చిపోతున్న వైనం.

### మంచి.. చెడు ఆలోచించకుండా పోస్టుల షేరింగ్ల పైన దృష్టి.

### పిల్లల్ని తల్లిదండ్రులు ఒక కంట కనిపెట్టాలి.

### ఆధునికత తెచ్చిపెట్టిన అరుదైన బలహీనత



వైరా నవంబర్ 22 నేటి శుభోదయం: నేటి ఆధునిక యుగములో సమాచార విప్లవాన్ని సృష్టించిన మాధ్యమాలే జీవితాల ను నాశనం చేసేందుకు కారణమవుతున్నాయి.ఈ తరం సామాజిక మాధ్యమాలకు బానిసలుగా మారడంపై మానసిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సామా జిక సాధనలకు బానిసవుతున్న యువత రోజంతా భోజనం లేకున్నా..భరించగలు గుతున్నారు.కానీ ఐదు నిమిషాలు ఇంటర్నెట్ అందుబాటులో లేకుంటే అసహానికి గురవుతున్నారంటే పరిస్థితి ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.నేటి తరం యు వతకు సెల్ ఫోన్ సంకెళ్లు వేస్తుంది.యువతలో ఆధునికత అరుదైన రుగ్మతను తె చ్చిపెట్టింది.యువతరంపై స్మార్ట్ ఫోన్ ప్రభావం ఎక్కువగా పడుతుంది.ఫలితంగా యువత పలు సమస్యలను ఎదుర్కొంటుంది. టీనేజ్ లో యవ్వనంలోనే వినూత్న ఆలోచనలు..సృజనాత్మకతను వెలికి తీస్తాయి.ఫేస్ బుక్..వాట్సప్..ట్విట్టర్ ఇలా పేరు ఏదేమైతేనే



ఏదో ఒక మాధ్యమంలోనే యువత మాట్లాడుకుంటుంది.దీనిని అధిగమించకుంటే కెరీర్ కే ముప్పు వాటిల్లే అవకాశాలు మొండుగా కనిపిస్తున్నా యి

#### మాటే మంత్రం లాంటిది..

మాట మంత్రం లాంటిది.అది మనిషిని కదిలిస్తుంది.అందులో యువతను మరింత ఆలోచింప చేస్తుంది.అంతటి విలువైన మాట ఇప్పుడు మనుషుల మధ్య దూరమైం ది.ఒకప్పుడు ఇద్దరు స్నేహితులు కలిస్తే..కుశల ప్రశ్నలతో మొదలై కుటుంబ విషయా ల వరకు అన్ని మనసు విప్పి మాట్లాడుకునేవారు.కానీ ఇప్పుడు ఆ సంస్కృతి లేదు. అంతా సామాజిక మాధ్యమాల మధ్య గోల చోటు చేసుకుంటున్నారు. మొబైల్ ఫోన్ తెచ్చిన బలహీనత పలు ఇబ్బందులు..అనారోగ్యాలను తెచ్చిపెడుతుంది. మొబైల్ ఫోన్ లేకుంటే ఉండలేం అనే భయాన్ని (నోమే ఫోబియా) లాంటిదని వైద్య నిపుణు లు చెబుతున్నారు.ఇందులో ముఖ్యంగా యువత ఎక్కువగా ఉండటం గమనార్హ ము.మొబైల్ ఫోన్ ప్రధాన సమాచార మాధ్యమముగా మారిన తర్వాత సహజం గానే ఈ బలహీనత కూడా పెరుగుతుంది.



#### ఇంట్లో కనపడని సందడి..

ఉమ్మడి కుటుంబం భారతీయుల ప్రత్యేకము.ఒకప్పుడు రాత్రి భోజనాల య్యాక అం తా ఓచోట కూర్చుని కబుర్లు చెప్పుకునేవారు. ఇంట్లో నలుగురు ఉన్న..ఇల్లంతా సం దడిగా కనిపించేది. ఇప్పుడు నలుగురు ఉన్నచోట కూడా మౌనం రాజ్యమేలుతుం ది.చేతిలో మొబైల్ ఫోన్ ఉంటే ఎవరి లోకంలో వారు తేలియాడుతున్నారు. యువ తకు లైకులు..కామెంట్లు..ఇన్ స్టా గ్రాములే జీవితంగా మారిపోయింది.

#### అతి వినియోగం అనార్థం..

మొబైల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు పాటించకుంటే లేనిపోని ఇబ్బందులు తప్ప వు.అవసరం లేకున్నా మితిమీరిన పోకడలకు లోనవుతున్న వారు యువత షేర్లతో వాట్సాప్ బృందాలను రూపొందించుకుంటున్నారు. కార్యాలయాలలో పనిచేసే మ హిళలు..లేక పురుషులు పెట్టే వాట్సాప్ మెసేజ్లు వారి భార్య లేక భర్త చూసినప్పుడు అనుమానాలకు బీజం పడే అవకాశాలు ఉన్నాయి.మొబైల్ ఫోన్ అదే పనిగా విని యోగించడం వల్ల యువతలో దృష్టి లోపాలు వచ్చే అవకాశం ఉంది.

#### తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి..

పిల్లలు నిత్యం లాబ్ టాప్.. సెల్ ఫోన్లు..ట్యాబులతో గడుపుతున్నారు.ఆ సమయ ములో ఇబ్బంది కలిగిస్తే కోపంతో ఊగిపోతారు.చదువును సైతం నిర్లక్ష్యం చేస్తారు.. కొంత మంది తల్లిదండ్రులను కూడా ఎదిరిస్తారు..చాలామంది విజ్ఞానం కోసం విని యోగించుకోకుండా..కొత్త స్నేహితం కోసం వెతుకుతున్నారు. ఇలాంటి వారి పట్ల త ల్లిదండ్రులు అమాంతంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువమంది రాత్రి వరకు చదువు కంటే.. చాటింగ్ కే ప్రాధాన్యతమిస్తున్నారు.తమ పిల్లలు గదిలో అర్ధరాత్రి వరకు లైట్ వెలుగుతుంటే బిడ్డ చదువుకుంటున్నారని తల్లిదండ్రులు ము రిసిపోతుంటారు. కానీ ఫలితాలు అలా ఉండవు. వస్తువులు కొని ఇవ్వడంతోనే తమ పని అయిపోయిందని భావిస్తున్న తల్లిదండ్రులు వాటిని వారు ఎందుకు ఉపయోగి స్తున్నారని పట్టించుకోవడం లేదు.మనకు తెలియకుండానే మన పిల్లలు అనారోగ్య ము పాలవుతున్నారని మానసిక వైద్యులు హెచ్చరిస్తున్నారు.

#### సెల్ ఫోన్ వల్ల కలిగే బలహీనత లక్షణాలు..

ఉదయం లేవగానే సెల్ ఫోన్ చెక్ చేసుకోవడం..ఫోను మోగ కపోయినా మోగుతు న్న భావన కలిగి ఆత్రత పడడం..చేతులో సెల్ ఫోన్ లేక పోతే బోర్ గా ఫీల్ అవ్వడ ము..ఫోన్ కనిపించకుంటే కంగారు పడిపోవడం..ఏకాగ్రత లోపం సృజనాత్మకత త గ్గిపోవడం..ఫోన్ వాడుతున్నప్పుడు ప్రశాంతంగా ఉన్నట్లు అనిపించడం..ఫోన్ లేన ప్పుడు చిరాకుగా..కోపంగా ఉండడం..ఒక్కరోజులో రెండు గంటల కంటే ఎక్కువగా ఫోన్ వాడటం..ఒంటరితనము,డిప్రెషన్..ఒత్తిడి నుంచి బయట పడేందుకు అదో మార్గంగా ఎంచుకోవడం.

#### సెల్ ఫోన్ నుంచి బయటపడేందుకు ఏం చేయాలి..

సెల్ ఫోను ఏ సందర్భంలో ఎక్కువసేపు వాడుతున్నాము అనే విషయాన్ని చెక్ చే సుకోవడం..సామాజిక మాధ్యమాల యాప్స్ ఫోన్ నుండి డి ఇన్ స్టాల్ చేయడం.. రోజులో కొంత సమయా నైనా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉంచడం..మనుషులతో ము ఖాముఖి మాట్లాడ డానికి..చాటింగ్ లో మాట్లాడడానికి గల వ్యత్యాసాన్ని గుర్తిం చడం..పండుకునేటప్పుడు..భోజనం చేసేటప్పుడు..వాష్ రూమ్ లో సెల్ ఫోన్ వా డకుండా ఉండడం..ఫ్రెండ్స్ తో కాలక్షేపం చేయడం..ఆటలు ఆడటం ఇలా చేయడం వల్ల సెల్ ఫోన్ నుంచి బయటపడవచ్చు.

## ప్రపంచవ్యాప్తంగా మీ జీవితాన్ని మెరుగుపరచాలని మా లక్ష్యం

### హైదరాబాద్ హైటెక్ సిటీలో సోల్-మిలీనియం కార్యాలయం ప్రారంభం



రాథోడ్, హైదరాబాద్ :: సోల్-మిలీనియం భారతదేశంలోని హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో తన కొత్త కార్యాలయాన్ని ప్రారంభించినట్లు గర్వంగా ప్రకటించింది, ఇది కంపెనీ ప్రపంచ వృద్ధిని మరియు ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణను ముందుకు తీసుకెళ్లడంలో దృఢమైన నిబద్ధతను ప్రతిబింబించే ఒక మైలురాయి విజయం అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ పియోటర్ మ్లొడెక్కి, చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ మైఖేల్ బెకిన్స్ మరియు చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అరవింద్ రాయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు సోల్-మిలీనియం యొక్క ఆవిష్కరణ, నాణ్యత మరియు పరివర్తనాత్మక ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను అందించడంలో అంకితభావాన్ని తెలియజేశారు. భారతదేశంలోని అత్యంత శక్తివంతమైన సాంకేతికత మరియు వ్యాపార కేంద్రాలలో ఒకటైన హైటెక్ సిటీలో మా ఉనికిని స్థాపించడం వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌లో సోల్-మిలీనియం యొక్క పాదముద్రను బలోపేతం చేస్తుందనీ మరియు ప్రపంచవ్యాప్తంగా జీవితాలను మెరుగుపరచాలనే మా లక్ష్యాన్ని బలోపేతం చేస్తుంది. కార్పొరేటర్ సురేష్ గౌడ్ విశిష్ట ఉనికి ద్వారా మేము గౌరవించబడ్డామనీ, అతని మద్దతు ఈ వేడుకకు అపారమైన ప్రాముఖ్యతను జోడించిందనీ, భారతదేశం అంతటా మా ఉద్యోగులు, భాగస్వాములు మరియు విక్రేతలకు మేము మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వారి సహకారం, నిబద్ధత మరియు కృషి ఈ మైలురాయిని నిజం చేయడంలో కీలక పాత్ర పోషించాయి. హైదరాబాద్‌లో మా కొత్త కార్యాలయం ప్రారంభం కేవలం విస్తరణ కంటే ఎక్కువ - ఇది భారతదేశ సామర్థ్యంపై సోల్-మిలీనియం యొక్క విశ్వాసాన్ని మరియు ఈ ప్రాంతంలో ఆవిష్కరణ, వృద్ధి మరియు దీర్ఘకాలిక భాగస్వామ్యాలను పెంపొందించడానికి మా నిరంతర అంకితభావాన్ని సూచిస్తుందనీ గ్లోబల్ ఐటి డైరెక్టర్ హ్యారీ పురుష్వానీ అన్నారు.

## ఎథిక్ అకాడమీ స్కూల్‌లో మట్టికళ అనుభవ కార్యక్రమం




మంచిర్యాల నవంబర్ 22 నేటి శుభోదయ బ్యూరో: మంచిర్యాల్ జిల్లా జన్మభూమి నగర్‌లో ఉన్న ఎథిక్ అకాడమీ స్కూల్ లో రెండు రోజులపాటు నిర్వహించిన పాటరీ (మట్టికళ) అనుభవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. సంప్రదాయ మట్టి కళను విద్యార్థులకు పరిచయం చేస్తూ, కళ, సంస్కృతి మరియు అనుభవాత్మక అభ్యాసాన్ని కలిపిన విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రొఫెషనల్ పాటర్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు మన్నును స్పర్శించడం, మట్టిని మలచడం, చిన్న కుండలు మరియు అలంకార వస్తువులు తయారు చేయడం వంటి ప్రక్రియలను అనుభవించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సెన్సరీ లెర్నింగ్, సృజనాత్మకత, ఏకాగ్రత, సహనం మరియు సూక్ష్మ నైపుణ్యాల అభివృద్ధికి అవకాశం లభించింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు కూడా పాల్గొని మట్టి చక్రం వద్ద పాటరీ తయారీ అనుభవాన్ని పొందారు, దీంతో కార్యక్రమం మరింత ఆసక్తికరంగా సాగింది. ఈ సందర్భంగా ఎథిక్ అకాడమీ స్కూల్ డైరెక్టర్ చరణ్ రెడ్డి మాట్లాడుతూ.. "పిల్లలు అనుభవం ద్వారా నేర్చుకునే విధానం అత్యంత ప్రభావవంతమైనది. పాటరీ వంటి కార్యక్రమాలు కళ, సంస్కృతి మరియు జ్ఞానేంద్రియాల ఆధారిత అభ్యాసాన్ని ఒకే వేదికపై అందిస్తాయి. పిల్లలు మరియు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరం." అని తెలిపారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు తయారు చేసిన మట్టి కళాఖండాలను ప్రదర్శించారు. ఇవి వారి సృజనాత్మకత మరియు నేర్చుకున్న అనుభవానికి అందమైన గుర్తులుగా నిలిచాయి.

## పెన్షనర్ల డిమాండ్ సహేతుకం, సమర్థనీయం

### ముఖ్యమంత్రి దృష్టికి సమస్య : కూనంనేని

### కూనంనేనికి పెన్షనర్ల వినతి



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఏళ్ల పాటు వివిధ హోదాలలో సేవలు అందించి ఉద్యోగ విరమణ చేసిన వారి బకాయిలను చెల్లించకపోవడం శోచనీయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. పెన్షనర్ల డిమాండ్ సహేతుకమైందని, సమర్థనీయమైందని సమస్య పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర



ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం కూనంనేనికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ 20 మాసాలుగా రిటైర్మెంట్ బెన్ఫిట్స్ చెల్లించకపోవడంతో పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అనేక మంది తన దృష్టికి తీసుకు వచ్చారని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాల్సిన - అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పరంగా కోట్లాది రూపాయలను వివిధ రంగాలకు ఖర్చు చేస్తున్నారని ఒకేసారి కాకపోయినా విడతల వారీగా రిటైర్మెంట్ బెన్ఫిట్స్లును విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం రిటైర్మెంట్ బెన్ఫిట్స్ కొరకు కొన్ని నిధులను విడుదల చేస్తున్నట్లు ప్రకటించినా అవి పెన్షనర్లకు అందకపోవడంలో లోపం ఎక్కడ ఉందో తెలుసుకోవాలని -ఆయన అధికార యంత్రాంగాన్ని కోరారు. అనేక మంది భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని వేతనం నుండి పొదుపు చేసుకున్నారని వాటిని కూడా చెల్లించకపోవడంతో వారి ప్రణాళికలన్ని తారుమారై ఆర్థికంగా, ఆరోగ్యంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెన్షనర్లు సాగించే ఆందోళనకు కమ్యూనిస్టు పార్టీ పూర్తి మద్దతు ప్రకటించడమే కాకుండా పెన్షనర్ల తరుపున సాగే ఆందోళనల్లో తాము పాలుపంచుకుంటామని ఆయన తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల -సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరిశ పుల్లయ్య, రాయల రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసుపాదం, సంఘం బాధ్యులు గుర్రాల శ్రీనివాసరావు, పెదమాళ్ల సత్యనారాయణ, మల్లికార్జునరావు, సుధాకర్, అన్నమ్మ, ఉమాదేవి, నాగలక్ష్మి, గడల భాస్కరావు, రహీముద్దీన్, లింగయ్య, మురళికృష్ణ, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంలో కీలక పరిణామం..



నేటి శుభోదయ ప్రతినిధి : మంత్రి శ్రీధర్ బాబుతో దానం నాగేందర్ భేటీ రెండు రోజుల పాటు ఢిల్లీలో ఉండి అధిష్టాన పెద్దలతో మాట్లాడి వచ్చిన దానం నాగేందర్ అధిష్టాన పెద్దలు చెప్పిన అంశాలను చర్చించిన దానం త్వరలో స్పీకర్ నోటీసులకు సమాధానం ఇవ్వనున్న దానం సుప్రీంకోర్టు సీరియస్ గా ఉండటంతో విచారణలో స్పీడ్ పెంచిన స్పీకర్ గడ్డం ప్రసాద్.

# స్థానిక ఎన్నికల్లో రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్..

నేటి శుభోదయ ప్రతినిధి : గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో కీలకమైన రిజర్వేషన్ల ప్రక్రియపై స్పష్టత వచ్చింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారీగా రిజర్వేషన్లను 50 శాతం పరిమితితో ఖరారు చేస్తూ రూపొందించిన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి డెడికేటెడ్ కమిషన్ గురువారం సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం సర్పంచ్, వార్డు మెంబర్ల రిజర్వేషన్ల లిస్టును సిద్ధం చేయనున్నది. శుక్ర, లేదా శనివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఈ నివేదికను ప్రభుత్వం పంపించనుంది. రిజర్వేషన్ల జాబితా జిల్లాలకు చేరిన వెంటనే, కలెక్టర్లు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టనున్నారు. రెండ్రోజుల్లోనే జిల్లాస్థాయి యంత్రాంగం పరిశీలన పూర్తి చేసి, అధికారికంగా రిజర్వేషన్ల గెజిట్‌ను విడుదల చేయాల్సి ఉంటుంది. అనంతరం ఏ గ్రామంలో సర్పంచ్ పదవి ఏ వర్గానికి దక్కింది, వార్డు సభ్యుల స్థానాలు ఎవరెవరికి కేటాయించారనే విషయంపై పూర్తి స్పష్టత వస్తుంది. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులకు తగ్గట్టుగా 50 శాతంలోపే రిజర్వేషన్లు ఉండేలా.. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా, పకడ్బందీగా ఈ జాబితాను కలెక్టర్లు రూపొందించనున్నారు. డెడికేటెడ్ కమిషన్ కూడా ఆ మేరకే నివేదికను అందించింది. రిజర్వేషన్లపై గెజిట్ నోటిఫికేషన్ వెలువడిన వెంటనే రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు సిద్ధంగా ఉంది. ఈ నెల 25న లేదంటే 26న పంచాయతీ ఎన్నికల నగరా మోగేలా ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి.

### రొటేషన్ పద్ధతిలో..

ఈ సారి పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల కేటాయింపులో ప్రభుత్వం పారదర్శక విధానాన్ని అవలంబిస్తున్నది. గతంలో మాదిరిగా కాకుండా.. ప్రతి ఐదేండ్లకు ఒకసారి రిజర్వేషన్లు కచ్చితంగా మారేలా 'రొటేషన్' పద్ధతిని అమలు చేస్తున్నది. దీనివల్ల ఒకే వర్గానికి చెందిన వారు లేదా ఒకే కుటుంబం ఏళ్ల తరబడి పదవుల్లో కొనసాగే అవకాశం ఉండదు. సామాజిక న్యాయాన్ని దృష్టిలో ఉంచుకొని, అన్ని వర్గాలకు రాజకీయంగా అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఈ విధానాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత ఎన్నికల్లో ఏ సామాజిక వర్గానికి ఏ స్థానం కేటాయించారో పరిశీలించి, దానికి భిన్నంగా ప్రస్తుత జనాభా




దామాషా ప్రకారం కొత్త రిజర్వేషన్లను ఖరారు చేశారు.

### రిజర్వేషన్లు ఇలా..

2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. జిల్లా లేదా మండలం యూనిట్‌గా తీసుకొని.. ఎస్సీ, ఎస్టీ జనాభా శాతం అత్యధికంగా ఉన్న గ్రామాల జాబితాను సిద్ధం చేస్తారు. ఆ జాబితాలో టాప్‌లో ఉన్న గ్రామాలను ఆయా వర్గాలకు కేటాయిస్తారు. ఉదాహరణకు ఒక మండలంలో 20 పంచాయతీలు ఉండి, అక్కడ ఎస్టీ జనాభా శాతం ప్రకారం 4 సీట్లు రావాల్సి ఉంటే.. ఆ మండలంలో గిరిజన జనాభా అత్యధికంగా ఉన్న మొదటి 4 గ్రామాలను ఎస్టీలకు రిజర్వ్ చేస్తారు. ఎస్సీల విషయంలోనూ ఇదే పద్ధతి పాటిస్తారు. ఏజెన్సీ ప్రాంతాల్లో (1/70 చట్టం అమల్లో ఉన్న చోట) సర్పంచ్ స్థానాలన్నీ నూటికి నూరు శాతం గిరిజనులకే రిజర్వ్ అవుతాయి. ఎస్సీ, ఎస్టీ జనాభా అత్యధికంగా ఉండి, రిజర్వేషన్ మారే అవకాశం లేని చోట మాత్రం పాత రిజర్వేషనే కొనసాగే చాన్స్ ఉంటుంది. మిగతా చోట్ల జనరల్ నుంచి రిజర్వ్‌డ్‌కు, రిజర్వ్‌డ్ నుంచి జనరల్‌కు సీట్లు మారుతాయి. ఇక బీసీ రిజర్వేషన్ల విషయంలో డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా ఖరారు చేయనున్నారు. బీసీల్లో ఏ, బీ, సీ, డీ అనే వర్గీకరణ పంచాయతీ ఎన్నికల్లో ఉండదు. అందరినీ బీసీలుగానే పరిగణిస్తారు. కాగా, మొత్తం రిజర్వేషన్లు (ఎస్సీ, ఎస్టీ, బీసీ) మొత్తం 50 శాతానికి మించకూడదని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రకారం సీట్లు ఇచ్చాక.. మిగిలిన కోటాలో మాత్రమే బీసీలకు సీట్లు సర్దుబాటు చేస్తారు. సాధారణంగానే బీసీలకు 23 శాతం దాకా వస్తుంది. ఇక మొత్తం సీట్లలో 50 శాతం మహిళలకు రిజర్వ్ చేయనున్నారు. జనరల్, ఎస్సీ, ఎస్టీ, బీసీ.. ఇలా ప్రతి కేటగిరీలోనూ సగం సీట్లు మహిళలకు కేటాయించి, లాటరీ ద్వారా వార్డులు, గ్రామాలను రిజర్వ్ చేయనున్నారు.

# చట్టాన్ని ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు

### ఆకస్మిక తనిఖీలను ముమ్మరం చేయాలి

### క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

### ఎన్. టి. ఆర్.జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, నవంబర్ 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసీ-పీఎన్‌డీటీ) చట్టాన్ని ఉల్లంఘించే స్కానింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తప్పవని.. సమన్వయ శాఖల అధికారుల బృందాలు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు, డెకాయ్ ఆపరేషన్లను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో గర్భస్థ పిండలింగ నిర్ధారణ నిషేధ చట్టం, ఏఆర్‌టీ-సరోగసీ చట్టాల అమలుపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. కమిటీ సభ్యులు, సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ కమ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జ్ ఎ.సత్యానంద్ హాజరైన సమావేశంలో కమిటీ ఛైర్మన్, కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఫిర్యాదులు వస్తే వాటిని త్వరితగతిన విచారించి, తగు చర్యలు తీసుకోవాలన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని.. చట్టంలోని నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమం, పోలీస్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రస్తుతమున్న స్కానింగ్ కేంద్రాలకు అదనంగా కొత్త రిజిస్ట్రేషన్లకు సంబంధించిన పన్నెండు దరఖాస్తులను, పదమూడు రెన్యువల్ దరఖాస్తులను, పందొమ్మిది మార్పుచేర్పుల (మోడిఫికేషన్) దరఖాస్తులను కమిటీ పరిశీలించి, చర్చించి, ఆమోదం తెలిపింది. అదేవిధంగా సరోగసీ కి సంబంధించిన నాలుగు దరఖాస్తులకు కమిటీ ఆమోదం తెలిపింది. కొత్తగా స్కానింగ్ కేంద్రాల ఏర్పాటుకు, రెన్యువల్‌కు, మార్పులు, చేర్పులకు వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే కమిటీకి నివేదించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

### సుఖప్రసవ సాధనంఎ యోగాసనం

సుఖ ప్రసవానికి యోగాసనాలు దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. గర్భిణులకు ఉపయోగపడే యోగాసనాల పోస్టర్ ను కమిటీ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, ఆడపిల్లలను రక్షించాలని తెలిపే పోస్టర్లను కూడా కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, వాసవ్య స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జి.రేష్మీ, ఐవీఎఫ్ స్పెషలిస్ట్ డా. పద్మజ, ఎన్‌హెచ్‌ఎం డీపీఎంవో డా. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 29న 'దీక్షా దివాస్' ఘనంగా నిర్వహించాలి

### -బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### తెలంగాణ చరిత్రలో గొప్ప ఘట్టానికి గుర్తుగా 'దీక్షా దివాస్'

### నాయకులకు దిశానిర్దేశం చేసిన కేటీఆర్




నేటి శుభోదయ ప్రతినిధి : భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారు ఈ నెల 29న 'దీక్షా దివాస్'ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. దశాబ్దంన్నర క్రితం, పార్టీ అధినేత కె.సి.ఆర్ గారు 'తెలంగాణ వచ్చుడో.. కెసిఆర్ సచ్చుడో' అనే గొప్ప త్యాగ నిరతితో దీక్షను చేపట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారు. తెలంగాణ చరిత్రలో ఘనమైన ఈ ఘట్టాన్ని పురస్కరించుకొని దీక్షా దివాస్‌ను పెద్దఎత్తున నిర్వహించాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దీనికి సంబంధించి ఆయన ఈరోజు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జిల్లా అధ్యక్షులు మరియు పార్టీ జనరల్ బాడీ సభ్యులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, దీక్షా దివాస్ నిర్వహణకు సంబంధించిన మార్గదర్శనం చేశారు. దీక్షా దివాస్ నిర్వహణకు ముందుగా, ఈ నెల 26వ తేదీన అన్ని జిల్లాల పార్టీ కేంద్రాల్లో ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశాలు నిర్వహించుకోవాలని కేటీఆర్ సూచించారు. ఈ సమావేశాలకు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు సహా ఇతర కీలక నాయకులందరినీ ఆహ్వానించాలని ఆయన ఆదేశించారు. ఈ సన్నాహక సమావేశాల ముఖ్య ఉద్దేశం, నవంబర్ 29న పార్టీ ఘనంగా నిర్వహించే దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. నవంబర్ 29న జరిగే దీక్షా దివాస్ కార్యక్రమాన్ని అన్ని జిల్లా కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లోనే నిర్వహించాలి. ఈ సందర్భంగా ఒక రోజు ముందుగా, అంటే 28వ తేదీ సాయంత్రంలోగా జిల్లా కేంద్రాలు, పట్టణాలను బ్యానర్లు, ఫ్లెక్సీలతో అలంకరణ పూర్తి చేయాలి. పార్టీ కార్యాలయం ప్రాంగణాన్ని కూడా సుందరంగా అలంకరించాలి. జిల్లాలోని ముఖ్య నాయకులందరికీ ప్రత్యేకంగా సమాచారం అందించి, కనీసం 1000 మంది కీలక పార్టీ నేతలతో ఈ సమావేశాన్ని నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకోవాలి. మొదటగా తెలంగాణ తల్లికి, అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన తర్వాత, కార్యక్రమం ప్రారంభానికి గుర్తుగా కెసిఆర్ గారి భారీ కటౌట్‌కు పాలాభిషేకం చేయాలి. దీక్షా దివాస్ సందర్భంగా జరిగిన అనేక కీలక సంఘటనలు, వార్తలు, పరిణామాల సమాహారంతో కూడిన ఫోటో ప్రదర్శనను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. ఈ ఫోటోలను పార్టీ కేంద్ర కార్యాలయం జిల్లాకు పంపిస్తుంది. వీటితో పాటు, స్థానిక జిల్లాల్లో దీక్షా దివాస్ సందర్భంగా జరిగిన సంఘటనల ఫోటోలు, వార్తా కవరేజ్ క్లిప్పింగ్‌లతో మరొక ఉప విభాగాన్ని కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. కేవలం రాజకీయ ఉపన్యాసాలు కాకుండా, ఆనాటి ఉద్యమ స్మృతులను, ముఖ్యంగా దీక్షా దివాస్ వివరాలను అందించేలా మాట్లాడే వక్తలను ఆహ్వానించాలని, వారి సమయాన్ని ఇప్పుడే నిర్ధారించుకోవాలని కేటీఆర్ సూచించారు. దీక్షా దివాస్ రోజున పండ్ల పంపిణీ, వీలుంటే అన్నదానం లాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టవచ్చు. హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో ప్రత్యేకంగా పండ్ల పంపిణీ చేయనున్నారు. అలాగే, పార్టీ యూత్ మరియు విద్యార్థి విభాగం తరపున ప్రతి యూనివర్సిటీలో దీక్షా దివాస్ కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ సందర్భంగా వారు దీక్షా దివాస్ పేరుతో, కెసిఆర్ గారి చిత్రంతో కూడిన ప్రత్యేక టీ-షర్టులను ధరించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి : తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ

బోనకల్ లో ఇందిర మహిళా డెయిరీ ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ, శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

ఖమ్మం, బోనకల్, నేటి శుభోదయ ::: మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి బోనకల్ లో కోటి 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఇందిర మహిళా డెయిరీ ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు బాగు పడతాయని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని




అన్నారు. మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రత్యేకంగా ఇందిరా మహిళా డెయిరీని ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు



పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, ప్రతి ఒక్కరికి చీర తప్పకుండా ఇంటికి అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిఆర్డిఓ సన్యాసయ్య, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్ల అమలును రద్దు చేయాలి

**సిఐటియు యాచారం మండల కన్వీనర్ చందు నాయక్.**

**మాల్ మార్కెట్ అమాలి కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో నిరసన.**

**కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ .**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి నవంబర్ 22: నాచారం మండల కేంద్రంలోనిది సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈరోజు మాల్ వ్యవసాయ మార్కెట్ అమాలి కార్మికుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నిరసనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు యాచారం మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం 1.వేతనాల కోడ్ (2019), 2.పారిశ్రామిక సంబంధాల కోడ్(2020), 3.సామాజిక భద్రత కోడ్ (2020), 4.వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్ (2020) నవంబర్ 21 2025 నుండి అమలు చేయడాన్ని సీఐటీయూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదనీ నాలుగు లేబర్ కోడ్ లు గనుక అమలైతే కార్మిక నిబంధనలను సంక్షేమాన్ని తుంగలో తొక్కి పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసమే 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లు బిజెపి ప్రభుత్వం తెచ్చిందని, ఆత్మనిర్భర్ పేరుతో బిజెపి ప్రభుత్వం భరితగించి కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడుదారులకు దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చి కార్మికుల శ్రమను వార సృష్టించిన సంపదనంతా కొల్లగొట్టేందుకు ప్రయత్నం చేయడమేనని అన్నారు కనుక కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో దేశ వ్యాప్తంగా కార్మికులను చైతన్యపర్చి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు బట్టు సత్యనారాయణ, నాయకులు కాగు నరసింహ, సుజాత, అబ్బయ్య, గునుగంటి జంగయ్య, రెడ్డి మౌని నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబొడ శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణ పనులు






రాజేంద్ర నగర్,నవంబర్ 22(నేటి శుభోదయ):ఎర్రబొడ శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణ పనులు గ్రామ పెద్దలు,వేధ పండితుల మంత్రోచ్చారణతో పనులు ప్రారంభించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.అంతే కాకుండా పోచమ్మ దేవాలయ నమూనా చిత్రంను విడుదల చేయడం జరిగిందని కమిటీ సభ్యులు సూచించారు.అనంతరం పోచమ్మ దేవాలయం నిర్మాణ పనులు అతి త్వరలో పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవడం కోసం కృషి చేయడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.కార్యక్రమంలో మల్లారెడ్డి,మునగల రవీందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ సోమవారం రవీందర్,విజయ్ కుమార్,లంబాడి వెంకటేష్,మల్లేష్ చారి,గిరిబాబు,జీవన్ దాస్, శ్యామ్,దీపక్,బాలు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడ కూతురు పెళ్లికి ఆర్థిక సాయం



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన కి శే పొలమోని శేఖర్ చెన్నమ్మ కూతురు తులసి వివాహం ఆదివారం జరగనుంది. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మినారాయణ గౌడ్ 5 వేల రూపాయలు, గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు 50 కేజీల బియ్యం, మరియు 10 వేల రూపాయల సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలోమాజీసర్పంచ్ సావిత్రి బాలరాజు గౌడ్,ఉప సర్పంచ్ రాంరెడ్డి,ఎంపీటీసీ యాదయ్య,గోసిక నర్సింలు, ఆంజనేయులు, పురుషోత్తం గౌడ్,శేఖర్ గౌడ్ లాలమోని ఆంజనేయులు, తాడూరి మల్లేష్,కుమ్మరి యాదగిరి, చాపల జంగయ్య,కటికె నరేష్,కిషోర్ పొగుల మల్లేష్, అరవిందరెడ్డి,కావలి చెంద్రయ్య,గోపాల్ నాయక్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## షాద్నగర్ నియోజకవర్గం చటన్‌పల్లి గేట్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు

**15 వాహనాలపై కేసులు నమోదు చేసిన ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్ స్పష్టం**



**(నేటి శుభోదయ):** షాద్‌నగర్ పట్టణ పరిధిలోని చటన్‌పల్లి గేట్ వద్ద ట్రాఫిక్ పోలీసులు శనివారం డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వాహనదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించగా.... 15 వాహనదారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేసినట్టు నిర్ధారించారు. సంబంధిత వారిపై డ్రంకన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ... ప్రజల ప్రాణాలను ప్రమాదంలో పెట్టే విధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. రోడ్లపై ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయని, ఇటువంటి ప్రత్యేక డ్రైవింగ్ తనిఖీలు తరచూ కొనసాగుతాయని తెలిపారు.డ్రైవింగ్ చేసే ముందు మద్యం సేవించిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని, రోడ్డు భద్రత కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఐ చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు

## పులిచెర్ల టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడుగా వెంకటరమణ



పులిచెర్ల, నవంబర్ 22,(నేటి శుభోదయ): పులిచెర్ల తెలుగుదేశం పార్టీ. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వెంకటరమణ ఉపాధ్యక్షుడిగా భాస్కర, ప్రధాన కార్యదర్శిగా లోకేష్ ను ఏకగ్రీవంగా ఎంపికైనట్లు టిడిపి మండల పరిశీలకులు. రామకృష్ణ ఆచారి,గౌస్ అహ్మద్, రమేష్. తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు లెక్కల ధనుంజయ నాయుడు,టిడిపి నాయకులు కుమార్ రెడ్డి,బండ్ల రమేష్, ముల్లంగి వెంకటరమణ,మురళి నాయుడు,వెంకటరమణ నాయుడు, ప్రభాకర తదితరులు పాల్గొన్నారు.

**ఆరోగ్యంమస్తు అంటున్న అవాబిల్ ఫౌండేషన్..**

**శివ గార్డెన్ లో రేపు ఉచిత వైద్య ఆరోగ్య సేవలు..**

**ముఖ్యఅతిథిగా హాజరుకానున్న**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**నిరుపేదలకు ఉచిత వైద్య మెగా ఆరోగ్య శిబిరం**

# అందినంత సేవిస్తూ.. ఆరోగ్యాన్ని ఇస్తూ..

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 22 : కలిసికట్టుగా ముందుకు వస్తున్నారు.. అనారోగ్య బాధితులకు సేవలు అందిస్తున్నారు.. నిరుపేదలను ఆరోగ్యమస్తు అని దీవిస్తున్నారు.. షాద్ నగర్ పట్టణంలో "అబాబిల్ ఫౌండేషన్" ద్వారా



అందిస్తున్న సేవలు ఇవి. సంస్థకు చెందిన మహమ్మద్ హాఫీస్ అన్వర్, సయ్యద్ ఇర్ఫాన్, మొహమ్మద్ సాదిక్, మహమ్మద్ నవాజ్, ఖాలేద్




ఖాన్, అజార్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫౌండేషన్ ద్వారా ఈ సేవలను అందిస్తున్నారు.ఇందులో అనస్థీషియా, ఎమర్జెన్సీ, సర్జరీ, గైనకాలజిస్ట్, పెడిట్రిక్స్, డెర్మటాలజీ, బి డి ఎస్ డెంటల్, ఫిజియోథెరపిస్ట్ సేవలు కూడా అందుబాటులో ఉన్నట్లు వారు వెల్లడించారు. పట్టణంలోని నెహ్రూ కాలనిలో గల శివ గార్డెన్ లో ఆదివారం నిర్వహించనున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. వైద్య సేవలు చేసుకోవడానికి ఆర్థిక స్థోమత లేని నిరుపేదల కోసం ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు.

### సేవలు అద్భుతం..

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రస్తుత పరిస్థితుల్లో వైద్యం అత్యంత ఖరీదైన ప్రక్రియగా మారిందని, ఇలాంటి సమయంలో లక్షల ఖర్చు అయ్యే వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్న "అబాబిల్ ఫౌండేషన్" అడుగులు ఆదర్శవంతమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం జరగనున్న కార్యక్రమానికి నిర్వాహకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ నిరుపేదలకు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వ ఆసుపత్రికి ఆదర్శవంతంగా తీర్చిదిద్దు తున్నామని వెల్లడించారు. ఇలాంటి దాతలు ముందుకు వచ్చి నిరుపేదలకు ఖరీదైన వైద్యాన్ని అందించగలిగితే అది ఎంతో ప్రయోజనకరమైనదిగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఫౌండేషన్ నిర్వాహకులను ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. అబాబిల్ ఫౌండేషన్ ద్వారా దాతలు ఇలా నిరుపేదలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల 'యుద్ధానికి' బీఆర్ఎస్ సిద్ధం

**లోకల్ 'వార్' వన్ సైడ్.**

**కాంగ్రెస్,బీజేపీ పతనం డిసైడ్**

**బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 22(నేటి శుభోదయ): స్థానిక సంస్థల ఎన్నికల 'యుద్ధానికి' బీఆర్ఎస్ సిద్ధం.లోకల్ 'వార్' వన్ సైడ్, కాంగ్రెస్,బీజేపీ పతనం డిసైడ్.ఇందూరు పంతం హింసాత్మక ఇందిరమ్మ రాజ్యం అంతం నినాదంతో పోరాడి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయాన్ని నమోదు చేస్తామని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ప్రకటించారు.ప్రభుత్వం ముందుగా నిర్వహించాలని భావిస్తున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ హీరో,కాంగ్రెస్ జీరో కావడం తథ్యమని ఆయన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలన అట్టర్ ఫ్లాప్, బీఆర్ఎస్ క్లీన్ స్వీప్.రేవంత్ సర్కార్ మోసాలపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహ జ్వాలలు పెల్లుబికుతున్నాయి.సరైన సమయంలో కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాతలు పెట్టేందుకు ప్రజలు రెడీగా ఉన్నారని జీవన్ రెడ్డి తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలు భరించలేక రేవంత్ రెడ్డి గోబ్యాక్,కేసీఆర్ కమ్ బ్యాక్ అని అన్ని గ్రామాలు నినదిస్తున్నాయన్నారు.కాంగ్రెస్ ఎన్నికల హామీలు గాల్లో కలిసి పోయాయని,420 హామీల అమలు ఊసే లేదని ఆయన ధ్వజమెత్తారు.రాష్ట్రంలో యూరియా,విత్తనాల కొరత తీర్చలేని ఈ దిక్కుమాలిన ప్రభుత్వం తమకెందుకని ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని జీవన్ రెడ్డి తెలిపారు.రుణమాఫీ సగంసగం చేసి నిలువునా ముంచారని,రైతుబంధు ఇవ్వకుండా అన్నదాతలకు ద్రోహం చేశారని రైతులు మండిపడుతున్నారని ఆయన అన్నారు.రేవంత్ పాలనలో గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయని,పల్లెల్లో పాలన పడకేసిందని, పారిశుధ్యం లోపించి గ్రామాల్లో చెత్తా చెదారం,పందులు,దోమలు విహారం చేస్తూ వ్యాధులు ప్రబలుతున్నాయని జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.చెత్త తరలించే ట్రాక్టర్లు డీజిల్ లేక తుప్పు పడుతున్నాయని,ప్రకృతి వనాలు పచ్చదనం పోయి ఎండిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ తెలంగాణ కేసీఆర్ హయాంలో ఎట్లుండే..ఇప్పుడెట్లుంది అని ప్రశ్నించారు. ఈనగాచి నక్కలపాలు చేసినట్లయిందని,పాలిచ్చే బర్రెనమ్మి తన్నే దున్నపోతును తెచ్చుకున్నట్లయిందని ఆయన వ్యాఖ్యానించారు.రేవంత్ ది దిక్కుచి లేని దిక్కుమాలిన పాలన అని మండిపడ్డారు. అవినీతి,అణచివేత,కేసులు,అరెస్టులు,భూకబ్జాలు తప్ప అణాపైసంత అభివృద్ధి ఉందా? అని ఆయన నిలదీశారు.కేసీఆర్ హయాంలో 'ప్రతీ ఇంట్లో సంక్షేమం,ప్రతీ కంట్లో సంతోషం' వెల్లివిరియగా రేవంత్ హయాంలో 'ప్రతీ ఇంట్లో సంక్షోభం,ప్రతీ కంట్లో విషాదం ఆవరించిందన్నారు.కాంగ్రెస్ సర్కార్ దుర్నీతికి కేసీఆర్ పదేళ్ల ప్రగతి వైభవం మసకబారిందన్నారు.ఆరు గ్యారెంటీలకు కాంగ్రెస్ సర్కార్ పాతరేసిందని,కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ ఫ్యామిలీ తప్ప ఎవరూ సంతోషంగా లేరని ఆయన ఎద్దేవా చేశారు.పేదలకు రూ.4000 పెన్షన్ రావడంలేదని,ఆడబిడ్డలకు రూ.2500 ఇచ్చే మహాలక్ష్మి పథకం అమలు కావడం లేదని,అన్నదాతలకు రుణమాఫీ కాలేదని,రైతన్నలకు రూ.15,000 రైతుభరోసా ఎగ్గొట్టారని, మరణించిన రైతు కుటుంబాలకు రైతుబీమా రావడం లేదని,పేదింటి ఆడబిడ్డలకు తులం బంగారం ఇవ్వడం లేదని,విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇవ్వలేదని,పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందని ద్రాక్షగా మారాయని,ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీని తుంగలో తొక్కారని,జాబ్ క్యాలెండర్ గోడలకు వేలాడుతున్నదని, రూ.4,000 నిరుద్యోగ భృతి గంగలో కలిసిందని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు.ఇందిరమ్మ రాజ్యంలో బుల్డోజర్ మాత్రం ఇంటింటికి వచ్చి ప్రజల బతుకులను కూల్చివేస్తోందని ఆయన మండిపడ్డారు.కేసీఆర్ పదేళ్ల పాలన తెలంగాణ ప్రజలకు స్వర్ణ యుగం కాగా,రేవంత్ పాలన రాతి యుగాన్ని తెచ్చిందని ఆయన చెప్పారు.హామీ ఇవ్వక పోయినా13 లక్షల మంది పేదింటి ఆడపిల్లలకు 11,000 కోట్లు ఖర్చుపెట్టి కళ్యాణ లక్ష్మి పథకం అమలు చేసిన ఘనత కేసీఆర్ ది అన్నారు.రైతుబంధు,రైతు బీమా,ఉచిత చేప పిల్లల పంపిణీ,ఉచిత గొర్రెల పంపిణీ, కేసీఆర్ కిట్టు,కేసీఆర్ న్యూట్రిషన్ కిట్టు,కంటి వెలుగు,అమ్మ ఒడి హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం ఇలా అనేక పథకాలు చెప్పకపోయినా అమలు చేశామన్నారు. రుణమాఫీ,రైతు భరోసా,కల్యాణ లక్ష్మి,కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టులు, 24గంటల కరెంట్,ఇంటింటికి మిషన్ భగీరథ మంచినీళ్లు,మెరుగైన వైద్యం,సర్కారు విద్యా సంస్థలలో సౌకర్యాలు, పభుత్వ,ప్రయివేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు,పెన్షన్లు మళ్లీ కావాలంటే మళ్ళీ బీఆర్ఎస్ రావాలని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికీ తీసుకెళ్ళుతామని,పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు విడమర్చి వివరిస్తామని ఆయన వెల్లడించారు.కాగా నిజామాబాద్ జిల్లాలో ఎక్కడ చూసినా ల్యాండ్,శాండ్,వైన్,మైన్ మాఫియాల ఆగడాలే కనిపిస్తున్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నేతల దోపిడీ పర్వం కొనసాగు తోందన్నారు.

### నిజామాబాద్ జిల్లా నుంచే కాంగ్రెస్ పతనం

నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ కంచుకోట అని,కాంగ్రెస్ పతనాన్ని ఇందూరు గడ్డ నుంచే శాసిస్తామని జీవన్ రెడ్డి హెచ్చరించారు.కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసేవరకూ నిద్రబోమన్నారు. ఒంటరిగానే పోటీ చేసి వంద సీట్లతో మళ్ళీ ప్రభుత్వం ఏర్పాటు చేసి డ్యూటీకెక్కుతామన్నారు.ఏవో పనికిమాలిన పార్టీల్లో బీఆర్ఎస్ విలీనం అంటూ చెత్త ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.విలీనం కాదు కదా ఏ పార్టీతో పొత్తు కూడా పెట్టుకోమని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మ అని,కాంగ్రెస్,బీజేపీలు ప్రేతాత్మలు అని,అవి తెలంగాణకు పట్టిన శనిగొట్టుపార్టీలని ఆయన ధ్వజమెత్తారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేని కాంగ్రెస్,బీజేపీ నేతలు ఒక పథకం ప్రకారం తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ కోసం తన ప్రాణం ఇవ్వడానికైనా సిద్ధమన్నారు.

### త్వరలో జిల్లాంతా తిరిగి స్థానిక పోరుకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తా

ఇదిలా ఉండగా తాను త్వరలో జిల్లాంతా తిరిగి గులాబీ శ్రేణులను స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం చేస్తానని జీవన్ రెడ్డి ప్రకటించారు.ఆపదకాలంలోనూ పార్టీ కోసం పోరాడుతున్న గులాబీ శ్రేణులకు పాదాభివందనం చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు.ఇందిరమ్మ రాజ్యం వద్దు కేసీఆర్ రాజ్యం ముద్దు అన్నది తెలంగాణ ప్రజల నినాదంగా ముందుకు పోతామన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ చేస్తోన్న మోసాలను ఎండగడుతామన్నారు.రేవంత్‌రెడ్డి ప్రభుత్వ అవినీతి,అప్రజాస్వామిక విధానాలను గ్రామగ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్ళుతాం తెలంగాణ సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ కారు,సారు కేసీఆర్ రావాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు

### నిజామాబాద్ జిల్లాతో బీఆర్ఎస్ ది పేగు బంధంలి

నిజామాబాద్ జిల్లాతో బీఆర్ఎస్ ది పేగు బంధమని జీవన్ రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ పార్టీకి తొలి అధికార పదవినందించిన చరిత్ర నిజామాబాద్ జిల్లాదేనని గుర్తు చేశారు.సంతోష్ రెడ్డిని జిల్లాపరిషత్ చైర్మన్ ను చేసుకొని బీఆర్ఎస్ విజయానికి శ్రీకారం చుట్టిన చరిత్ర నిజామాబాద్ జిల్లాకు దక్కిందన్నారు.కేసీఆర్ ను మూడోసారి సీఎం చేయడంలోనూ నిజామాబాద్ జిల్లాదే ప్రధాన పాత్ర అని జీవన్ రెడ్డి పునరుద్ఘాటించారు.

## శంషాబాద్ మున్సిపాలిటీకి అభివృద్ధి పనుల జాతర

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా రూ.5 కోట్ల హాస్పిటల్ భవనానికి భూమి పూజ,బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.**





రాజేంద్రనగర్,నవంబర్22(నేటి శుభోదయ):ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు లేకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేసుకున్న రోగులకు స్థానికంగా మంచి ఆసుపత్రిని నిర్మించడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.శనివారం శంషాబాద్ మున్సిపాలిటీలో ఐదు కోట్ల నిధులతో సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించడంతో ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిందని ఆయన సూచించారు.శంషాబాద్ మున్సిపాలిటీలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హెచ్ఎండిఏ నిధులు రూ.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హాస్పిటల్ భవనానికి భూమి పూజ చేసి,పనులను ప్రారంభించారు.ఐజిఆర్ఎస్ నిధులతో ఎయిర్పోర్ట్ కాలనీ నుండి కొత్తవాలగూడ వరకు వేయనున్న కీలకమైన బీటీ రోడ్డు నిర్మాణానికి కూడా ఆయన శంకుస్థాపన చేశారు.హెచ్ఎండిఏ నిధులు రూ.5 కోట్లతో నిర్మితమవుతున్న 50 పడకల నూతన హాస్పిటల్ భవనం పూర్తయితే,శంషాబాద్ చుట్టుపక్కల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రజల ఆరోగ్యం మా ప్రభుత్వానికి అత్యంత ప్రధానం.ఈ హాస్పిటల్ నిర్మాణం పూర్తయితే,చిన్న చిన్న వైద్య అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ప్రజలకు తప్పుతుందన్నారు.ఐజి ఆర్ఎస్ రూ.1.95 లక్షల నిధులతో నిర్మించనున్న ఎయిర్పోర్ట్ కాలనీ,కొత్తవాలగూడ బీటీ రోడ్డు గురించి మాట్లాడుతూ..ఈ రహదారి ప్రజల రాకపోకలను సులభతరం చేస్తుందని,ప్రాంతాల మధ్య అనుసంధానతను పెంచుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్,మాజీ వైస్ చైర్మన్,కౌన్సిలర్లు,అధికారులు,స్థానిక నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.







## ఎల్లంకివారిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు గా విద్యాసాగర్

పులిచెర్ల, నవంబర్ 22,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం ఎల్లంకివారిపల్లి తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడుగా విద్యాసాగర్, ఉపాధ్యక్షులుగా పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా రవీంద్ర నాయుడు ఏకగ్రీవంగా ఎంపికైనట్లు టిడిపి పరిశీలకులు రామకృష్ణ ఆచారి,గౌస్ అహ్మద్, రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రామనాథం నాయుడు, ఎంపీటీసీ మునికృష్ణమనాయుడు, సింగల్ విండో అధ్యక్షులు లెక్కల ధనంజయ నాయుడు, టిడిపి నాయకులు కుమార్ రెడ్డి,బండ్ల రమేష్, గోపి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## మంగళంపేట టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ప్రభాకర్

**పులిచెర్ల, నవంబర్ 22,(నేటి శుభోదయ) :పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండలం మంగళంపేట తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పోక్కళ్ళ ప్రభాకర, ఉపాధ్యక్షులుగా ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా భాష ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్, మండల టిడిపి పరిశీలకులు రామకృష్ణ ఆచారి తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు లెక్కల ధనుంజయ నాయుడు టిడిపి నాయకులు కుమార్ రెడ్డి,బండ్ల**

## ఘనంగా అయ్యప్ప ల ఇరుముడి కార్యక్రమాలు





ఏన్కూర్, నవంబర్ 22 (నేటి శుభోదయం):: మండల కేంద్రమైన ఏన్కూర్ తో పాటు తూతకలింగన్నపేట గ్రామాలలో శనివారం అయ్యప్ప మాలదారుల ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గత 41 రోజుల క్రితం అయ్యప్పలు మాల ధరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అయ్యప్పలు మాలలు ధరించి నలభై ఒక్క రోజులు ఎంతో నిష్టతో పూజలు నిర్వహించి ఇరుముడి కట్టుకొని శబరిమలై అయ్యప్ప సన్నిధికి బయలుదేరారు. కొన్ని గ్రామాల్లో పడిపూజలు, మినీ పడిపూజలు నిర్వహించి అయ్యప్పకు ఉత్సవ మూర్తికి పాలాభిషేకం, నీ అభిషేకం,కుంకుమ, పసుపు, విభూది అభిషేకం తో పాటు రకరకాల పండరసాలతో అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్పల పాటలతో 41 రోజులు గ్రామాలు మారు మ్రోగి పోయాయి.తూతక్క లింగన్నపేటలో బండారు కేశవరావు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పలు ఇరుముడులు కట్టుకొని శబరిమలై కొండకు వెళ్లారు.

## పోలవరంలబ్దిదారుల బ్యాంక్ ఖాతాలో...

### మండల ప్రజల ధన్యవాదాలు...

### తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్...



వి.ఆర్.పురం,నవంబర్22(నేటి శుభోదయ ప్రతినిధి): పోలవరం నిర్వాసితుల బ్యాంక్ ఖాతాలో ఇంటి టక్చర్ వ్యాల్యూ పడుతుండటంతో, చింతూరు ఐ.టి.డి.ఏ,ప్రాజెక్టు అధికారి కలసి మండల ప్రజల తరుపున, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈసందర్భంగా ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈఏడాది భారీ వర్షాలుకురిశాయి.విలీన మండలాల సమస్యలు తెలిసిన అధికారిగా,మాకష్టాలుచూసిన అధికారిగా! అన్నీగమనించి ఆదుకున్నారని ఆయనఅన్నారు.మాసమస్యల పరిస్కానికి మీరు చూపించిన మమకారం,మీరు అందించిన సహాకారం మరువలేమని ఆయన అన్నారు.ప్రతీ నిర్వాసితుడు మీ సహాకారాన్ని గుర్తు చేసుకుంటున్నారని వివరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.

## మామిడివారి"వివాహా"వేడుకలో!..



వి.ఆర్.పురం,నవంబర్22(నేటిశుభోదయం): శ్రీరస్తూ శుభమస్తూ, కళ్యాణమస్తూ! అంటూ సాగే వివాహాశుభ వేడుకలో స్వస్తిశ్రీ చాంద్రమావేన శ్రీ విశ్వావాసు నామ సంవత్సర మార్గశిరమాస శుద్ధ షష్టిన వేదపండితులు మంత్రాలతో జరిగే మామిడి రాజు,వెంకట లక్ష్మీ,దంపతుల చిన్న కుమారుడు భవన్ వంశీ గౌడ్,(మధు)నినేడు శనివారం వెళ్లి కొడుకుగా! ముస్తాబు చేసేకార్యక్రమాలు తమఇంటి ముందు ప్రాంగణంలో ముత్తైధవులు, బంధువులు, స్నేహితులు, పెద్దలు తరలిరాగా ఈ శుభవేడుకలో వరరామ చంద్రాపురం,ఎస్సైసంతోష్‌కుమార్,దంపతులు వివాహా వేడుకలో పాల్గొని వరుడికి అక్షింతలువేసి ఆశీర్వదించారు. నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో,కలిసి నీ శ్రీమతితో దాంపత్యజీవితం సంతోషంగా ఉండాలని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ అద్భుతమైన,అందరూ మెచ్చిన వివాహా వేడుకలో పెద్దలు మాదిరెడ్డి ప్రసాద్ బాబు,సత్తిబాబు,దంపతులు,గొందేశి త్రినాథ్ రెడ్డి,గొందేశి శంకర్ రెడ్డి,దంపతులు,రెడ్డిమల్ల శ్రీనివాసరావు, దంపతులు వేడుకలో హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

## అన్యాయంపై పోరాటమే పల్నాటి యుద్ధం..!

### అసాంఘీక శక్తులే అభివృద్ధికి అవరోధాలు..!

### ఫ్యాక్షన్ జిల్లా కాదు.. సాంస్కృతిక ఖిల్లా..!

### మీడియా సమావేశంలో ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి,కొమ్మాలపాటి



మాచర్ల ఆర్సి ఇన్చార్జి నంబర్ 22 :(నేటి శుభోదయ): 11 శతాబ్ధంలోనే ఆనాటి అన్యాయాలపై పోరాటం చేసి, యుద్దానికి దారి తీసిన ఘన కీర్తి మన పల్నాడుదని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పునర్ఘాటించారు. శనివారం కారంపూడి వీరుల మహోత్సవాలను పురష్కరించుకుని నాలుగొవ రోజు శనివారం కోడిపోరు ఉత్సవంలో పాల్గొన్న ఆయన స్థానిక ఆర్ అండ్ బీ అతిధి గృహంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. శతాబ్దాల చరిత్ర పలనాటిదని, అసాంతం సమానత్వాన్ని చాటుతుందన్నారు. నాడు వైసీపీ ప్రభుత్వంలో ఘర్షణ వాతావరణం నుంచి నేడు ఘనంగా అభివృద్ధి వైపు జిల్లా పయనిస్తోందని చెప్పారు. పర్యావరణ అనుమతులు రాగానే వరికిపూడిశెల పనులు ప్రారంభ మవుతాయని.., రేపోమాపో అన్నీ అనుమతులు వస్తాయని వెల్లడించారు. జల్ మిషన్ నిధులతో రూ. 1200 కోట్లతో నిర్మించే వాటర్ గ్రిడ్ కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా పనులకు శంకుస్థాపన జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రహదారుల అనుసంధానం, నూతన పరిశ్రమల స్థాపనతో జిల్లా శరవేగంగా ప్రగతిని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



### అసాంఘీక శక్తులే అభివృద్ధికి అవరోధాలు..!

వైసిపి అసాంఘిక శక్తులే పల్నాడు జిల్లా అభివృద్ధికి అవరోధాలుగా మారారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అలజడులు సృష్టించి.., ప్రజలను భయభ్రాంతులు గురి చేసే విధంగా జగన్ రెడ్డి పావులు కదుపుతున్నాయని వాపోయ్యారు. ప్రాచీన సంస్కృతిని తెలిపే వీరోత్సవాలు ఘనంగా జరిపించిన ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డికి ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. రాయలసీమ ఫ్యాక్షన్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు కంట్రోల్ చేస్తుంటే.., మాచర్లలో బ్రహ్మారెడ్డి ఫ్యాక్షన్ రాజకీయాలను సమిసిపోయేలా కృషి చేస్తున్నారని చెప్పారు.

### ఫ్యాక్షన్ జిల్లా కాదు..సాంస్కృతిక ఖిల్లా - ఎమ్మెల్యే జూలకంటి

పల్నాడు జిల్లా అంటే ప్యాక్షన్ జిల్లా కాదని సాంస్కృతిక జిల్లా అని ఎమ్మెల్యే జూలకంటి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో పల్నాడు ప్రాచీన వైభవం పునర్నిర్మాణానికి అడుగులు పడుతున్నాయని వివరించారు. వీర్ల దేవాలయం, మాచర్ల చెన్నకేశవ స్వామి ఆలయం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని వెల్లడించారు. నియోజకవర్గం జల్ జీవన్ మిషన్, వరికపూడిశెలకు అనుమతులు, నిధులు, సాగర్ పర్యాటక అభివృద్ధికి, అమృత స్కీం కింద నిధులు కేటాయింపులో కృషిచేసిన ఎంపీ లావుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరోగ్య ప్రాథమిక కేంద్రాలను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే

### పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి



నిజామాబాదు జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 22 (నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్రంలో రైతులను రాజు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్





రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు.డిచ్పల్లి మండలంలోని బర్దిపూర్, ధర్మారం,నడిపల్లి గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు.శనివారం రోజు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం వ్యవసాయం దండగ,సన్న వడ్లను వేయరాదని అన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వ్యవసాయాన్ని ఆధునిక పద్ధతులు అభివృద్ధి చేసి,రైతును రాజు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు.డిచ్పల్లి మండలం రాంపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని ప్రారంభించారు.రాంపూర్ గ్రామానికి ఇప్పటివరకు12 కోట్ల నిధులు కేటాయించానని,పనులు కూడా చివరి దశలో ఉన్నాయని గుర్తు చేశారు.ఆరేపల్లి గ్రామంలో అంగన్వాడి భవననికి శంకుస్థాపన చేసి,బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలు లోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు,200 యూనిట్ల ఉచిత కరెంటు,రేషన్ కార్డులు,ఉచిత సన్న బియ్యం,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరా శక్తి క్యాంటీన్లు,సోలార్ ప్లాంట్లు,బస్సులు వంటివి ఇచ్చామని అన్నారు.మహిళా సంఘాలు సిండికేట్ గా ఏర్పడి బస్సులను కొని ఆర్టీసీకి అద్దెకి ఇస్తే,నెల నెల డబ్బులు వస్తాయని ఆయన అన్నారు.రైతులకు రుణమాఫీ,రైతు భరోసా,బోనస్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ వైపే చూస్తున్నారని అన్నారు.మొన్న జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిజెపి టిఆర్ఎస్ రెండు కలిసి పని చేశాయని,కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి కుట్ర పన్నాయని అన్నారు.ప్రజలు మాత్రం కాంగ్రెస్ వైపే ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించారాని అన్నారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా,ఎంపిటిసిలుగా, జడ్పీటీసీలుగా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించిన అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులను, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.అలాగే బర్దిపూర్ ధర్మారం నడిపల్లి గ్రామాలకు ఆరోగ్య సబ్ సెంటర్లు ఉండడంవల్ల గర్భిణీలకు,వృద్ధులకు,రోగగ్రస్తులకు వెనువెంటనే చికిత్స ఉంటుందని తెలిపారు.సరైన సమయంలో వైద్యం అందుతుందని, అలాగే ఇక్కడ ఆధునిక సదుపాయాలతో పాటు ల్యాబ్ కూడా ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఫామ్ హౌస్ కి పరిమితం అయిందని, కేటీఆర్ ను త్వరలో జైలుకు పంపడం ఖాయమని అన్నారు.కెసిఆర్ వారి కుటుంబం తెలంగాణను ఒక దొంగల దోచుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలసాని శ్రీనివాస్, అమృతపూర్ గంగాధర్,కంచెటి గంగాధర్, సామ్ సన్,వాసు బాబు,ఈగ నారాయణ రెడ్డి,సతీష్ రెడ్డి, భాస్కర్,సొసైటీ చైర్మన్లు డైరెక్టర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 11వ పివి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

రాజేంద్రనగర్,నవంబర్ 22(నేటిశుభోదయ): పివిఎన్ఆర్ తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం 11వ విశ్వవిద్యాలయ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందన్నారు.పశుసంవర్ధక, పాడి అభివృద్ధి,మత్స్య, రవాణా శాఖ కార్యదర్శి డాక్టర్ కె.ఇళంబర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వేడుకలో భాగంగా, ఐసిఏఆర్-షెడ్యూల్డ్ కుల ఉప ప్రణాళిక నిధుల కింద మంజూరు చేసిన ఇ-రిసోర్సెస్ (పుస్తకాలు,జర్నల్స్) ను ఆయన ప్రారంభించారు.వీటిని పశు వైద్య,లడెయిరీ టెక్నాలజీ,ఫిషరీస్ విభాగలలోని ఎస్సీ,ఎస్టీ,బిసి



విద్యార్థులందరూ పొందవచ్చు.వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్ నందు అందుబాటులో ఉన్న సౌకర్యాలను కూడా ఆయన సందర్శించారు. పాడి రైతులకి పెంపుడు జంతువుల యజమానులకు అందించే ఉత్తమ క్లినికల్ సేవలను ప్రశంసించారు. ఆయన విశ్వవిద్యాలయం 11వ వార్షిక నివేదికను విడుదల చేసి,అలుమ్ని కనెక్ట్" ను వర్చువల్ గా ప్రారంభించారు.పశువైద్యుడిగా ఆయన ప్రజారోగ్యం పరంగా ఈ రంగం ప్రాముఖ్యతను,రాష్ట్ర జిఎస్డిపికి ఈ రంగం సహకారాన్ని



పునరుద్ఘాటించారు.పాలు, గుడ్డు,మాంసం ఉత్పత్తుల ద్వారా చౌకైన ప్రోటీన్ను అందించడం గురించి నొక్కి చెప్పారు.ఈ రంగం లోటుపాటుల స్థాయి నుండి మిగులుకు మారడాన్ని గుర్తు చేసుకున్నారు.దశాబ్ద కాలంలో విశ్వవిద్యాలయం సాధించిన పురోగతికి ఆయన అభినందించారు.గౌరవ అతిథిగా హాజరైన కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ రాజీ రెడ్డి,ఈ పదేళ్లలో పరిమితుల మధ్య పీవీ నరసింహారావు పశువైద్యశాల సాధించిన పురోగతి గురించి ప్రశంసించారు.విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ జ్ఞాన ప్రకాష్ విశ్వవిద్యాలయ పరిధిలోని మమ్నూర్ వెటర్నరీ కళాశాల,పెబ్బేర్ లో ఫిషరీస్ కళాశాల, ఎఐసిఆర్పి-పౌల్ట్రీ మమ్నూర్ లో,కోరుట్లలో ఇన్-విట్రో ఫెర్టిలైజేషన్ ల్యాబ్,డయాగ్నొస్టిక్ ల్యాబ్,ఫీడ్ టెస్టింగ్ లాబొరేటరీ, హైదరాబాద్ లో ఎన్ ఏబిఎల్ గుర్తింపు పొందిన ల్యాబ్,కొడంగల్ లో రాబోయే వెటర్నరీ కళాశాలల పురోగతి గురించి వివరించారు.విశ్వవిద్యాలయం సరైన దిశలో పురోగమించడానికి కొన్ని అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి బడ్జెట్ను మంజూరు చేయడంలో ప్రభుత్వం కార్యదర్శిపై వైస్-ఛాన్సలర్,పివిఎన్ఆర్టివియు విశ్వాసం వ్యక్తం చేశారు.పీవీ నరసింహారావు వెటర్నరీ కళాశాల రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.శరత్చంద్ర, విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి



చేయడంలో ఆయన సందేశంలో అధ్యాపకులు చేసిన కృషిని, సహకారాన్ని ప్రశంసించారు.గత పదేళ్లలో విశ్వవిద్యాలయం సాధించిన వివిధ మైలురాళ్లను గుర్తు చేసుకున్నారు. వైస్-ఛాన్సలర్, ప్రొఫెసర్.జ్ఞాన ప్రకాష్ ముఖ్య అతిథి, డాక్టర్ కె.ఇళంబర్తి, ఐఎఎస్ గౌరవ అతిథిగా,కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజారెడ్డిని సత్కరించారు.ప్రొఫెసర్ డి మాధురి,అసోసియేట్ డీన్,కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్,రాజేంద్రనగర హైదరాబాద్,బోధన, బోధనేతర అధ్యాపకులు పివీ.విగ్రహానికి పుష్ప నివాళులు అర్పించారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఇక ఉద్యమాలే




### టియూడబ్ల్యూజె (ఐజెయూ) జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ

### విద్య, హెల్త్, వెల్ఫేర్, దాడుల నివారణ కమిటీలు ఎన్నిక

ఖమ్మం, నేటి శుభోదయ ::: దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాబోయే కాలంలో ఉద్యమాలు విస్తృతం చేయనున్నట్లు టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ పేర్కొన్నారు. ఐజెయూ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఏనుగు వెం కటేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మంలోని డిపిఆర్సి భవన్‌లో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాం నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఆలోచించడం లేదన్నారు. అందుకే ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తున్నట్లు తెలిపారు. మండలాల్లోనూ, నియోజకవర్గాల్లోనూ, జిల్లా కేంద్రంలోనూ ఏక కాలంలో ఆందోళనలు జరిపి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఖమ్మం నగరంలోని జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్లస్థలాన్ని వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని మండలం, డివిజన్ కేంద్రాల్లోనూ జర్నలిస్టులకు ఇళ్లస్థలాలతో పాటు హెల్త్‌కార్డులు అందచేయాలన్నారు. పోరాట బాట పడితేనే ప్రభుత్వంలో కదలిక వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా యూనియన్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి మైసా పాపారావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఇంకా ఈ సమావేశంలో యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు నలజాల వెంకట్రావ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, స్తంభాద్రి హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎడ్యుకేషన్, హెల్త్, సెమినార్ నిర్వహణ, సంక్షేమం, దాడుల నివారణా కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, ఎల్రక్టానిక్ మీడియా విభాగం జిల్లా అధ్యక్షులు భూపాల్, కార్యదర్శి మహేందర్, నగర అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాసరావు, ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం, యూనియన్ నగర కార్యదర్శి జనర్దనాచారి, కోశాధికారి ఏలూరి వేణు, సీనియర్ జర్నలిస్టులు తాళ్లూరి మురళీకృష్ణ, మొహిద్దీన్, మాధవరావు యెగినాటి, పి.సత్యనారాయణ, శీలం శ్రీనివాస్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. దాడుల నివారణ కమిటీ కి టి.మురళీకృష్ణ కన్వీనర్‌గా, పి.నాగేశ్వరరావు, యోగి, శ్రీనివాస్, సురేష్, బాలరాజు, పప్పుల శ్రీను, శీలం శ్రీను సభ్యులుగా దాడుల నివారణ కమిటీ ఎన్నికైంది. హెల్త్ కమిటీకి మాధవరావు యెగినాటి కన్వీనర్‌గా, కె.సైదులు, సిహెచ్ శ్రీనివాస్, ఎన్.ఉపేందర్, గోపాల్, బాబూరావు, అరుణ్, నాగరాజు సభ్యులుగా హెల్త్ కమిటీ ఎన్నికైంది. సెమినార్ నిర్వహణా కమిటీకి ఎం.వేణుగోపాల్ కన్వీనర్‌గా ఎం.భూపాల్, ఏ.వెంకటేశ్వరరావు, మహేందర్, ఎస్కె మోహిద్దీన్, ఏలూరి వేణుగోపాల్, సత్యనారాయణ సభ్యులుగా సెమినార్ నిర్వహణా కమిటీ ఎన్నికైంది. వెల్ఫేర్ కమిటీకి సామినేని మురారీ కన్వీనర్‌గా ఎన్.వెంకట్రావ్, నామా పురుషోత్తం, ఎన్.జనార్ధనాచారి, ఎం.పాపారావు సభ్యులుగా వేల్ఫేర్ కమిటీ ఎన్నికైంది.




Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620